# నిజమైన సంతోషము మీది కావచ్చు

*Presented To :*

*Presented By :*

*Contact Me At :*

Copyright : © 2002, by DENSU®

First English Edition, 2000 USA.

First Telugu Edition, 2002 November.

Copies : 5,000.

**SOUTH ASIA CO-ORDINATOR**
DenSu Ministries
P.O. Box No. : 969
Perambur Barracks,
Chennai - 600 012.
E-Mail : southasia@densu.com

# నిజమైన సంతోషము మీది కావచ్చు

## అధ్యాయము ఒకటి



నిజమైన సంతోషము మనము అందరము కావాలని కోరుకొంటాము మరియు పొందాలని వెదకుతాము. మన దేశము, జాతి, వయస్సు, లింగము, సాంఘిక స్థితి, తెలివి, మతము, లేక విద్య ఏమి అయినప్పటికిని, మనము అందరము నిజమైన సంతోషమును అనుభవించాలని మరియు ఆనందించాలని కోరుకుంటాము.

సర్వసామాన్యమైన వాస్తవము ఎమిటంటే మనము అందరు ఒక కోరికను పంచుకుంటున్నాము, అది నిజమైన సంతోషము పొందుట ఎమి చెబుతుంది అంటే అది మన దైనందిన జీవితములో ఒక విడదీయలేని భాగము మరియు ప్రతి ఒక్కరము నిజమైన సంతోషమును వెదకుట అతని లేక ఆమె ఆశ నిజమైనది మరియు సబబే.

మొత్తము ప్రపంచ వ్యవస్థ మనకు దేని ద్వారా అయినా మరియు వున్నదంతా ద్వారా ఎల్లప్పుడు మనకు నిజమైన సంతోషము ఇవ్వటానికి ప్రయత్నము చేస్తునే వుంది, కాని మనము ఒక వేళ మన జీవితాల యొక్క గుణమును బట్టి నిజాయతీగా వుంటే, మనము నిజముగా సంతోషముగా లేము అని ఒప్పుకోవాలి! ఎదో ఇంకా కానక పోయింది!

ఈ పుస్తకము యొక్క గ్రంథ కర్తలు ప్రతి వ్యక్తి, అతడు లేక అమెతో నిమిత్తము లేకుండా, నిజమైన సంతోషము కలిగి వుండుటకు హక్కుగల వారని విశ్వసిస్తున్నారు, మరియు ఇందు నిమిత్తము, ఇప్పుడు మేము మీతో పంచుకుంటున్నాము.

**నిజమైన సంతోషము మీది కావచ్చు.....**

ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. సమస్తము మంచిగా వుండెను. భూమి ఒక అద్భుతమైన స్వర్గముగా వుండెను, అతడు మొదటి పురుషుడుని మరియు స్త్రీని తన స్వంత స్వరూపములో సృజించిన తరువాత ఆక్కడ వుంచెను.

వారు తమ సృష్టికర్తతో కూడా కలసి పరిపాలించుచు ఒక అద్భుతమైన ఆశీర్వదింపబడిన జీవితము జీవించుచుండెను. దేవుడు వారికి భూమి మీద, సమస్త జీవరాసుల మీద, అదికారము మరియు రాజ్యము ఇచ్చెను మరియు వాళ్ళను ఫలవంతమైన జీవితము కలిగి వుండమని, విస్తరించుమని భూమిని నింపమని మరియు లోపరచుకొనమని చెప్పెను. దేవుడు వారిని ప్రతిదాని మీద అదికారులుగా మరియు జంతువులకు పేర్లు పెట్టుట వరకు అదికారము ఇచ్చెను.

ఏదోను తోట, ఒక స్వర్గము, వారి గృహమైయుండెను. ఏదోను అను పదమునకు సౌఖ్యము మరియు సంతోషము అని అర్థములు. సృష్టికర్తతో వారు ఎడతెగని సహవాసము మరియు అన్యోన్య సంబంధము మరియు ఆయన సృష్టిలో సమతాళము కలిగి వుండెను. పాపములేదు, హింసలేదు, రోగములేదు, అనారోగ్యములేదు, దేనికి కొదువలేదు, ఏదన్నకావలని లేదు, మరియు మరణము లేదు. ఇదే దేవుని యొక్క ప్రణాళిక ప్రజలందరి కొరకు ఉండెను మరియు నేటి వరకు అయ్యివుంటున్నది!

ఆదాము, మొదటి పురుషుడు, మరియు హవ్వ, అతని భార్య. అందరికంటెను కూడా భూమి మీద మహా అద్భుతమైన జీవితము కలిగి వుండెను, ఇదే సమస్త మానవాళి కలిగి వుండాలని దేవుని యొక్క ప్రణాళిక అయివుండెను... అందరు ఎవరైతే ఆదాము మరియు హవ్వ ద్వారా జన్మించి వుండెనో, వారిని నిజముగా సంతోషపెట్టుటకు వారికి సమస్తము సమృద్ధిగా వుండెను కాని వారి సంతోషమును బద్రపరచుటకు, దేవుడు వారి మీద ఒక నిర్భందము వుంచెను.

**''ఈ తోటలో నున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చు; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరునికాజ్ఞాపించెను''.**



దేవుడు ఆదాము మరియు హవ్వకు కోరుకొను సామరధ్యము ఇచ్చెను. అతడు వారిని బొమ్మలుగాను లేక మరమనుషులగాను సృజించలేదు. అతడు వారితో ఒక సంబంధము, పరస్పర నమ్మకము మరియు గౌరవము మీద ఆదారపడినది ఆకాక్షించెను. దేవుడు వారు చనిపోవాలని అనుకోలేదు మరియు ఆ ఒక్క చెట్టులోనివి తినవద్దు అని వారికి చెప్పెను. వాళ్ళు దేవునిని నమ్మలేదు మరియు ఈ విధముగా మోసపుచ్చబడినారు.

**దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తిగలదై యుండెను. అది ఆస్త్రీతో – ఇది నిజమి? ఈ తోట చెట్లలో దేని ఫలములైనను మీరు తిన కూడదని దేవుడు చెప్పెనా? అని అడిగెను. అందుకు స్త్రీ – ఈ తోట చెట్లలో దేని ఫలములను గుర్చి దేవుడు మీరు చావకుండనట్లు వాటిని తినకూడదనియు, వాటిని ముట్టకూడదనియు చెప్పెనని సర్పముతో అనెను.**

**అందుకు సర్పము మీరు చావనే చావరు, ఏలయనగా మీరు వాటిని తినుదినమున మీ కన్నులు తెరవబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియుననియు స్త్రీతో చెప్పగా, స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదనియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసుకుని తిని తనతో పాటు తన భర్తకు ఇచ్చెను, అతడు కూడా తినెను;**

**అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను; వారు తాము దిగంబరులమని తెలిసికొని అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములను చేసికొనిరి. చల్ల పూటను ఆదామును అతని భార్యయు తోటలో సంచరించుచున్న దేవుడైన యెహోవా స్వరమును విని, దేవుడైన యెహోవా ఎదుటుకి రాకుండ తోట చెట్ల మద్యను దాగుకొనగా. దేవుడైన యెహోవా ఆదామును పిలిచి – నీవు ఎక్కడ వున్నావనెను.**

**అందుకతడు – నేను తోటలో నీ స్వరము వినినప్పుడు దిగంబరినిగా యుంటిని గనుక భయపడి దాగుకొంటినెను. అందుకాయన నీవు దిగంబరివని నీకు తెలిపినవాడెవడు? నీవు తినకూడదని నేను నీ కాజ్ఞాపించిన వృక్షములు తింటివా? అని అడిగెను. అందుకు ఆదాము – నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీయే 'ఆ వృక్షఫలములు కొన్ని నాకియ్యగా నేను తింటిననెను. అప్పుడు దేవుడైన యెహోవా స్త్రీతో – నీవు చేసినది యేమిటని అడుగగా స్త్రీ – సర్పము నన్ను మోసపుచ్చినందున తింటిననెను.**

ఆదాము మరియు హవ్వలు తమ సృష్టికర్తను నమ్మక పోవుట వలన, అతని మరియు అతని మాటను తీసుకోక పోవుట వలన పరిణామాలు చాలా నాశనకరముగా సమస్త మానవాళీ మీద అప్పుడు మరియు ఇప్పుడు ఉన్నాయి. ఆదాము మరియు హవ్వల అపనమ్మకము మరియు అవిదేయత లోకములోనికి పాపము తెచ్చినది మరియు మానవాళీ తమ సృష్టికర్త నుండి త్రిప్పివేయబడినది. అన్ని రకములైన దుష్టత్వము మరియు స్వార్ధము, అనారోగము రోగములు మరియు చావు కూడా వారి అపనమ్మకము మరియు పాపమును వెంబడించినవి.

తమ సృష్టికర్తను నమ్మడానికి బదులు, మానవాళి యొక్క తల్లితండ్రులు, ఆదాము మరియు హవ్వలు సర్పము, దయ్యము మరియు సాతానుని నమ్మడానికి ఎన్నుకున్నారు. పాపము ద్వారా సమస్త మానవాళీ దేవుని యొద్ద నుండి తిప్పివేయబడటమే కాదు కాని, ఇప్పుడు భూమి మీద సాతానుడు మానవాళీ మద్య రాజ్యము కలిగివున్నాడు. ఆదాము మరియు హవ్వకు భూమి మీద సమస్త జీవరాసులు మీద మరియు సాతాను మీద అదికారము కలిగి వుండెను. కాని దేవుడు మరియు సృష్టికర్తతో ఎలుటకు బదులు సాతానుకి విదేయత చూపుట వలన వారి అధికారము అతని మీద ఉపయోగించుటకు బదులు, వాళ్ళ పాపమునకు సాతానుకు దాసులు అయ్యారు.

వారికి మరియు సమస్త మానవాళికి భూమి మీద జీవితము దేవుడు అసలు ఉద్దేశానుసారముగా ఎంత మాత్రము లేకుండెను. జీవించుట దేవుని ఆశీర్వాదములు మరియు సమృద్దికి బదులు కేవలము ఉనికి మాతమే అయ్యింది. లోకములోనికి పాపము రావటము వలన, దేవుని యొద్ద నుండి ఎడబాటు మరియు సాతాను కార్యము, మానవాళీ ఎందుకు అయోమయ. స్థితిలో ఉన్నరో అర్థమవటానికి సహాయపడుతుంది. కలవరపాటు, మరియు కలత మరియు ఎందుకు ప్రజలు ఇంత తక్కువ జీవితగతులు అనుభవిస్తున్నారు. స్వార్థముతో, అనారోగము మరియు పేదరికము, ఆత్మహత్య, హత్య, లైంగిక పాపము మరియు సరియైన మార్గము నుండి తప్పిపోవుట, అధికారమునకు వెతిరేకముగా తిరుగుబాటు, విడాకులు, మత్తు పదార్థముల మరియు మత్తు పానియములు మరియు ఇతర సామాజిక దూరాగతలు.

జ్ఞానము లేక పోవుటవలనను, మరియు సాతానుని సొంతకల్పన వలన, చాలా వరకు ప్రజలు ఈనాడు ప్రపంచములో ఉన్న అయోమయ



పరిస్థితి మరియు తమ సొంత జీవితములో, కుటుంబములో, దేశములో ఎదుర్కొను కష్టములకు దేవుడను లేక దేవుళ్ళను దూషిస్తారు. నిజమైన కష్టము ఏమిటని అర్థము చేసుకొనక, మరియు నిజమైన పరిష్కారము ఏది పనిచేస్తుందో తెలియక, మానవాళీ జీవించటానికి మరియు ముందుకు సాగుటకు మరియు జీవితములో విజయముకూడా పొందుతారు, ఆఖరికి ఏమి తెలుసుకుంటారంటే, వారు మరణాన్ని, తీర్పును మరియు దేవుడు లేకుండా నిత్యత్వము ఎదుర్కోనాలని.

ప్రజలు ప్రతిరోజు జీవితపు గమనములు ద్వారా ప్రతిచోటికి, ఈ కాళీని పదన్నా నింపగలదేమో అని ఎదురు చూస్తు వెదకుతున్నారు, కాని విజయము పొందలేక పోవుదున్నారు. వినోదము, ప్రాపంచిక వేడుకలు, లైంగిక సంబందములు, మత్తు పదార్థములు, మత్తు పానియములు, ఆటలు, సంబంధములు, వృత్తి, మతము కూడా దేవుడు చేసిన ఈ కాళీని నింపడానికి విఫలమౌతాయి. సృష్టికర్తతో సంబందము కలిగి వుండుట ద్వారా ఆకాళీ నింపబడుతున్నది. సాతాను మరియు అతని ప్రాపంచిక క్రమము సంతోషము కొంత కాలము వరకే ఇవ్వగలరు, అది కేవలము కొంత కాలమే నిలుస్తుంది మరియు చివరిగా ఇంకా ఎక్కువ భాదను మరియు కాళీని తీసుకునివస్తాయి.

దేవుడు తన స్వరూపములో మరియు పోలికలో సృజింపబడిన మనమందరమును ఆయన వద్ద నుండి పాపము మరియు అపనమ్మకము ద్వారా వేరు చేయబడిన ప్రజలమైన మనకు ఆయన ఇంకా విలువ ఇస్తున్నాడు. ఆయన ప్రేమ మన యెడల మారనప్పటికిని, మన సృష్టికర్త పాపము వలన వచ్చు పరిణామాలను మార్చలేదు, లేకపోతె ఆయన వాక్యము నమ్మశక్యము కానిది అయివుండేది. కాబట్టి ఆయన ఈ అయోమయమును పరిష్కరించడానికి ఒక పరిహారము అమలుపరిచెను తద్వారా ఆయన మనతో కూడా సహవాసము కలిగివుండుటకు మరియు మన అసలైన శాంతి యొక్క స్థితి తిరిగి ఇవ్వటానికి, ఆశీర్వాదము మరియు సమృద్ది, అదేకాకుండా భూమి మీద దేవుడు ఇచ్చిన అధికారము ఆయన వాక్యము యొక్క సత్యత్వము మరియు సమైక్యత ఎత్తిపట్టుకు ఇచ్చెను.

దేవుని యొక్క నీతి తృప్తిపరచబడాలి. మానవాళీ యొక్క పాపము మరియు అవిదేయత శిక్షింపబడాలి. పాపము యొక్క శిక్ష మరణమైయుండెను, ఆ శిక్ష మన శరీర జీవమునకు మాత్రమే కాదు మన ఆత్మీయ మరణమునకు, దేవుని యొద్ద నుండి వేరు చేయబడుట

అయివున్నది. ఈ కారణముగానే ప్రజలు ఎవరైతే పాపములో మరణిస్తారో నరకమునకు వెళతారు మరియు దేవుని సన్నిధి నుండి నిత్యత్వమునకు వేరు చేయబడుతారు. నరకము, సాతాను మరియు అతని పడిపోయిన దూతలకు సిద్దపరచబడియున్నది, ప్రజలకు సిద్దపరచబడలేదు కాని పాపము వలన వెళతారు.

అయినను, సమస్త మానవాళిని నాశనము చేయటానికి బదులు, దేవుడు సమస్త మానవాళి పాపము నుండి రక్షింపబడుటకు మరియు వాళ్ళ సృష్టికర్తతో తిరిగి సంబంధము కలిగి వుండుటకు తద్వారా అది దేవునితో సహవాసము మరియు జీవితము దేవుడు ఏ విధముగా వుండాలని కోరుచున్నడో దాని కొరకు ఒక మార్గమును ఏర్పరచెను. పాపము యొక్క దాశ్యపు మార్కెట్టు నుండి మనలను కొనుటకు మరియు మన జీవితములను సాతాను యొక్క అధికారమునుండి విమోచించడానికి ఆయన ఒక మార్గము చేసెను, దేవుడు ఈ మార్గాన్ని తన కుమారుడు యేసుక్రీస్తు ద్వారా నెరవేర్చెను.

**దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.** దేవుని కుమారుడు, యేసు, ఇశ్రాయేలులోని బెత్లెహెము అను పట్టణములో ప్రకృతి బాహ్యమైన రీతిలో జన్మించెను. మరియు మరియ అను ఒక కన్యక దేవుని కుమారుడైన యేసు యొక్క తల్లియై యుండెను. దేవుని యొక్క పరిశుద్ధాత్మ, మరియను కమ్మినప్పుడు ఆమె దేవుని యొక్క పరిశుద్ధుడైన బిడ్డ యేసును గర్భము ధరించెను.

యేసుక్రీస్తు యొక్క జననము. ఆయన భూమి మీదకు రావటానికి గల సంకల్పము మరియు ఆయన జీవితములో చోటు చేసుకోబోయె సంఘటనలు, ఇవి అన్నియు ఆయన జన్మకు శతాబ్దములు ముందే తెలియజెయబడెను. ఆయన గురించి ప్రవచనములు అన్నియు, చిన్నవి కూడా నెరవేర్చబడెను. ఆయన మనుషుల దయయందును దేవుని దయయందును పెరిగెను, ఈ భూమి మీద ముప్పయిమూడు సంవత్సరములు జీవించి ఆయన రావటానికి గల సంకల్పము నెరవెర్చి, పరలోకములో ఉన్న తన తండ్రి యొద్దకు తిరిగి వచ్చెను.



యేసు ఏ విధమైనటువంటి మానవునికంటె భిన్నముగా ఉండెను. ఆయన భుసంబంధమైన తండ్రిని కలిగివుండలేదు. ఆయన ఆదాము యొక్క రక్త క్రమములో లేడు. ఆయన సాతాను ద్వారా శోదింపబడినను మొదటిలో ఆదాము మరియు హవ్వలాగా యేసు పాపము చేయలేదు, దేవుడు అతనికి తండ్రియై యుండెను. ఆయన సాతాను యొక్క ప్రతి పన్నాగము మరియు శోధనను జయించెను. ఆయన ఎల్లప్పుడు దేవుని యొక్క చిత్తమును చేసెను మరియు పరలోకపు తండ్రికి పూర్తి విదేయతతో జీవించెను.

కావున, యేసుక్రీస్తు మానవాళిని విమోచించుటకు మరియు దేవుని యొక్క ప్రణాళికను నెరవేర్చుటకు సమర్థుడైయుండెను. మన కష్టమునకు ఆయన దేవుని యొక్క పరిష్కారమైయుండెను. మన పాపముల కొరకు మనలను శిక్షించుటకు బదులు దేవుడు తన కుమారుడు, యేసును మన స్థానములో శిక్షించెను. యేసుక్రీస్తు, ఒక్కడే భూమి మీద నడచిన పాపములేని సంపూర్ణమైన మనిషి, నీ కొరకు, నా కోరకు సమస్త మానవాళీ కొరకు తన జీవితము బలిగా అర్పించెను. యేసుక్రీస్తు తన పరిశుద్ధమైన రక్తము మన పాపముల కొరకు, పాపము మరియు దాని ప్రభావము నుండి విమోచించుటకు మరియు మన జీవితములపై సాతాను యొక్క అదికారము నుండి రక్షించుటకు క్రయధనముగా చెల్లించెను, ఆయన 2,000 సంవత్సరములకు పూర్వము మేకుల ద్వారా సిలువ వేయబడెను.

యేసుక్రీస్తు మన ప్రత్యామ్నయెను. ఆయన మన శిక్షకు సిలువ మీద అనుభవించెను. **''ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను''.** ఆయన మనతో స్థానములలో వ్యాపారము చేసెను. ఆయన మనలాగా ఆయెను, తద్వారా మనము ఆయనలాగా వుండాలని, ఆయన మన పాపములు, అనారోగములు, రోగములు తన దేహమందు సిలువ మీద మోసెను మరియు మనకు ఆయన నీతి, ఆరోగ్యము మరియు సమృద్ధి జీవము ఆ స్థానములో ఇచ్చెను. ఆయన మన అపజయమును తీసుకుని తన విజయము మనకు ఇచ్చెను. మనము సమృద్ధి జీవము జీవించులాగున మరియు దేవుని అసలైన ఉద్దేశించిన విదముగా ఉండునట్లు మన కొరకు చనిపోయెను.

**''లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను, లేఖనముల ప్రకారము ముడవదినమున**

**లేపబడెను. ఆయన కేఫాకును, తరవాత పండ్రెంగురికిని కనబడెను. అటు పిమ్మట ఐదు వందల ఎక్కువైన సహోదరులకు ఒక్క సమయమందే కనబడెను''.** అటుపిమ్మట యేసుక్రీస్తు పరలోకమునకు ఆరోహణమాయెను, ఇప్పుడు అక్కడ ఎవరైతే ఆయన యందు నమ్మిక యుంచి మరియు ఆయనను తమ స్వంత రక్షకునిగా అంగీకరించారో వారి అందరికి స్థలము సిద్ధపర్సుతు ఉన్నాడు. ఏదో ఒక రోజు, యేసు తిరిగి వచ్చి ఆయన యందు నమ్మిక వుంచిన వారికందరికి పరలోకము ఎప్పటికి తెస్తాడు.

యేసుక్రీస్తు పాపము, అనారోగము, రోగము, చావు మరియు సాతాను యొక్క కార్యములన్నిటిని జయించినాడు. ఆయన సజీవుడై ఇప్పుడు ఎల్లప్పుడు జయకరముగా పరిపాలిస్తున్నాడు. ఇది అంతయు ఆయన నీ కొరకు నా కొరకు, సమస్త మానవాళి కొరకు మరియు ఆయన యొద్దకు వచ్చి ఆయన యందు నమ్మకము ఉంచి మరియు ఆయన చిందించిన రక్తము యందు విశ్వాసము ఉంచుతారో ఆయనను తమ స్వంత రక్షకునిగా అంగీకరిస్తారో వారికి చేసాడు. **''ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయు వాడెవడో వాడు రక్షింపబడును''.**

ఈ పుస్తకములో ఉన్నదంతయు దేవుని వాక్యము అనగా పరిశుద్ధ గ్రంథములో చెప్పబడిన సత్యము మీద ఆదారపడివున్నది. బైబిలు దేవుని యొక్క లిఖిత జ్ఞాపకార్ధము, లెక్క మరియు మానవాళికి తనకు తాను ఇచ్చిన ప్రకటన. దేవుడు తన వాక్యమును వేల సంవత్సరములు బద్రపరిచెను ఎందుకనగా నీవు మరియు నేను ఏది నమ్మలో తెలిసికొనుటకు, పాపముల నుండి ఏ విధముగా రక్షింపబడుతాము, మనము ఏ విధముగా విమోచించబడుతాము, తిరిగి చేర్చబడుట మరియు దేవుడు, మన సృష్టికర్త, మన రక్షకుడు మరియు మన స్నేహితుడుతో సమదానపడుట కొరకు.

నీవు ఇప్పుడు యేసుక్రీస్తు గురించి సువార్తను, అంటే ఆయన నీ స్థానములో 2000 సంవత్సరములకు పూర్వము చనిపోయాడని మరియు నీ పాపముల కొరకు బదులుగా నిన్ను దేవుని యొద్దకు తిరిగి తేవటానికి అని చదివినావు. ఆయన నీ శిక్ష కొరకు మరియు వేదనల కొరకు, నీవు చనిపోయిన తరువాత నరకమునకు వెళ్ళకుండా మరియు ఆ నిత్య శిక్షను అనుభవించకుండా ఉండుట కొరకు చనిపోయెను. నీ పాపము తిరిగి చెల్లించలేనంత రుణముగా చేయబడెను. ఆయన నీ రుణమును పూర్తిగా చెల్లించెను. దాని కొరకు ఆయన తన స్వంత ప్రాణమును చెల్లించెను



మరియు ఆయన తన ప్రేమను రుజువు చేయటానికి ఇది చేసెను. నీవు దేవునిచే ప్రేమించబడినావు!

ఆయన తన ఏకైక కుమారుని నీవు తనతోకూడా తిరిగి తేబడుటకు నీ స్థానములో చనిపోవటానికి సిద్ధపడిన వాస్తవాన్ని తలంచుకున్నప్పుడు నీవు ఏ విధంగా ప్రతిస్పందిస్తావు? మరియు నీవు నిత్య జీవము కలిగి వుండుటకు యేసు నీ యెడల ఆయన ప్రేమను కనపరచుట కొరకు నీ స్థానములో మరణించడానికి సిద్దపడిన దానికి నీవు ఏ విధంగా స్పందిస్తావు? మరియు నీకు యేసును బయలు పరుస్తున్న పరిశుద్ధాత్మ యెడల ఏ విధంగా స్పందిస్తావు? ఏ విధంగా స్పందిస్తావు? నీకు రెండు అవకాసములు ఉన్నవి!

నీవు సువార్త యందు విశ్వాసము ఉంచి స్పందించవచ్చు లేదా నీవు అవిశ్వాసముతో యేసుక్రీస్తు గురించి సువార్తను తిరస్కరించవచ్చు. నీవు ఆయన తన స్వంత జీవితము పెట్టినందున కలిగిన దేవుని కుమారుని యొక్క పశస్తమైన బహుమానము స్వీకరించవచ్చు లేదా ఆయనను విశ్మరించి ఆయనను మరియు ఆయన ఇచ్చె వాటిని ఏమియు పొందలేవు. నీవు దేవుని క్షమపొంది సృష్టికర్తతో కూడా తిరిగి చెర్చబడవచ్చు లేదా పాపములోనే వుండి నిత్యమరణమును పొందవచ్చు. ప్రభువు నామమును బట్టి పార్థన చేయవచ్చు మరియు రక్షింపబడవచ్చును లేదా దేవుడు లేకుండా నిరీక్షణ లేకుండా కొనసాగవచ్చు.

దేవుడు నీవు ఆయన యందు నమ్మకము వుంచాలని మరియు ఆయన కుమారుడు యేసును అంగీకరించాలని తద్వారా వచ్చే మేలులు పొందాలని కోరుకుంటున్నాడు, కాని సాతాను మోదటిలో ఆదాము మరియు హవ్వ దేవుని నమ్మకూడదని వాడి అధికారములో ఉండాలని కోరుచున్నాడు. దేవుడు నీవు ఆశీర్వదించబడాలని కోరుచున్నాడు. సాతాను నీవు శపింపబడాలని కోరుచున్నాడు. దేవుడు నీకు సహాయపడాలని కోరుచున్నాడు. సాతాను నీవు పాపపు బందకములో జీవించాలని కోరుచున్నాడు. దేవుడు జీవము యొక్క కర్త. సాతాను మరణము యొక్క కర్త. దేవుడు తనతో కూడా నీవు స్వర్గములో నిత్యము అనుభవించాలని కోరుచున్నాడు. సాతాను నీవు తనతోపాటు ఎప్పటికి నరకములో వేదింపబడాలని కోరుకుంటున్నాడు.

**''యేసుక్రీస్తు మేలుచేయుచు, అపవాది చేత పీడింపబడిన వారినందరిని స్వస్తపరచుచు సంచరించుచుండెను''.** ఆయన రోగులను స్వస్తపరిచెను,

గ్రుడ్డివారు చూచెలాగున చేసెను, చెవిటివారు వినులాగున మరియు కుంటివారు నడచులాగున చేసెను. ఆయన తన యొద్దకు విశ్వాసముతో వచ్చువారిని స్వస్తపరిచెను, ఆరోగ్యము లేక అనారోగ్యము ఎంత విపరీతముగా ఉన్నపట్టికి స్వస్థపరిచెను. ఆయన తన యందు నమ్మకము వుంచిన ప్రతివారి పాపములను క్షమించెను. **''పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెను మరియు అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను''.**

**''యేసుక్రీస్తు యుగయుగములు సజీవుడైయున్నాడు''** మరియు **''నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు''**. ఆయన 2000 సంవత్సరముల పూర్వము చేసిన కార్యములు, నేటికి ఆయన చేయుచున్నాడు. నీవు యేసును విశ్వసించవచ్చును. ఆయన ప్రేమ వాస్తవమైనది. **''దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నటుగానే యున్నవి'' ''ఆయన - నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు''** అన్నప్పుడు ఆయన కేవలము అదే ఉద్దేశించెను. దేవుని యొద్దకు తిరిగి వెళ్ళటానికి వేరే మార్గము లేదు, యేసుక్రీస్తుయందు విశ్వాసము ద్వారా మాత్రమే. **''యేసు అనెను - పునరుత్థానమును జీవమును నేనే, నా యందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును; బ్రదికి నా యందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు''.**

బైబిలు ఈ విధముగా చెబుతుంది, **''తన్ను (యేసు) ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన, నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను''.**

మరియు బైబిలు ఈ విధముగా చెబుతుంది, **''అదేమనగా - యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు''** మరియు ఈ విధముగా వ్రాయబడియున్నది, **''ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును''.**

ఇప్పుడు నీవు కోరుకొన వలసిన సమయము ఇది, మీ జీవితములో మీరు ఎన్నటికిని చేయదగిన ముఖ్యమైన నిర్ణయము. నీవు ఈ స్థలానికి మరియు గడియకు ఏదో ఆకస్మికముగా రాలేదు. నిన్ను ఇక్కడకు దేవుని



ప్రేమతీసుకుని వచ్చింది. ఆయన యొద్దకు ఆయన పరిశుద్ధాత్మ నిన్ను చేర్చుతుంది ఇందువలన నీవు రక్షింపబడుట మరియు సంపూర్ణమైన నూతన జీవితము కొరకు.... శాంతి, ఆనందము, భద్రత, సంతోషము మరియు సమృద్ధి జీవితము కొరకు పరలోకములో నిత్యజీవితము ప్రమాణము కొరకు.

ఒకవేళ నీ నిర్ణయము సాతాను యొక్క ఆదీనములోనే వుండాలన్నదైతే, నీవు తిరిగి వెళ్ళి ఈ అధ్యాయము ప్రార్థన పూర్వకముగా చదివి మరియు నీ నిర్ణయము కోరవలెను. ఒకవేళ నీవు నీ సృష్టికర్తతో తిరిగి చెర్చబడాలని మరియు ఆయన నీ కొరకు ఉద్దేశించిన జీవితము అన్ని మేళ్ళతో కావాలనుకుంటే, మీరు ఇప్పుడే ఈ ప్రార్థన చెప్పవచ్చును.

ప్రియమైన దేవా,

నన్ను మీ పోలికలో ప్రతి రూపములో సృజించినందుకు మరియు నన్ను విడువనందుకు, నన్ను ఎన్నిక పరచి మరియు నన్ను ప్రేమించి మీ ఏకైక కుమారుడు, యేసుక్రీస్తును, నా స్థలములో చనిపోవుటకు, నన్ను పాపపు బంధకముల నుండి తిరిగి కొనుటకు మరియు సాతాను యొక్క ఆదీనము నుండి వెలుపలకు తీసుకుని వచ్చినందుకు, ఇవి అన్నియు యేసుక్రీస్తు చిందించిన రక్తము ఎలనైనందుకు స్తోత్రము.

నేను, ఇప్పుడు, ఇక్కడ, యేసుక్రీస్తు యొక్క నామమును విశ్వసించడానికి కోరుచున్నాను, మరియు నా హృదయపుద్వారము తెరచి యేసుని నా జీవితములో నా రక్షకునిగా, నన్ను స్వస్థపరచువానిగా, మరియు నా దాతగా స్వీకరిస్తున్నాను. నా నోటితో, యేసుక్రీస్తు నా ప్రభువని మరియు నా హృదయములో నీవు ఆయనను మరణమునుండి లేపినావని నమ్ముచున్నాను. యేసు సజీవుడని మరియు ఆయన నిన్నా, నేడు, నిరంతరము ఏకరీతిగా ఉన్నాడని నమ్ముచున్నాను. నేను రక్షింపబడాలని ప్రభువు యొక్క నామమున ఇప్పుడే ప్రార్థన చేయుచున్నాను.

నా పాపము క్షమించి, మరచిపోయినందుకు మరియు నన్ను రక్షించినందుకు స్తోత్రము. నా జీవితములో నాయందు మీ ప్రేమ కొరకు, నా ఆలోచనలు మరియు నా భావములను మార్చుకొనుచున్నాను, నా హృదయములో మీ యెడల మరియు ఇతరులతో ప్రేమతో జీవించాలని కోరుచున్నాను. మీరే నిజమైన దేవుడని నమ్ముచున్నాను. నా జీవితములో మీరే ప్రధానమై యున్నారు. గతములో నేను మీకు విడిగా జీవించిన

ప్రకారము కాకుండా, మీ కొరకు మరియు మీ చిత్త ప్రకారము జీవించాలని కోరుచున్నాను. మీ వాక్యమునకు మరియు మీ ఏలుకకు వ్యతిరేకముగా ఏదైనా సరే మరియు సాతానుని పరిత్యజిస్తున్నాను.

నన్ను ఉన్నపాటున స్వీకరించినందుకు, నన్ను మీ బిడ్డగా చేసుకున్నందుకు మరియు నాకు ఒక పూర్తి మరియు సమృద్ధి జీవము మరియు ఆశీర్వాదములు మరియు ఎన్నడు పాపము చేయనివాడిగా చేసినందుకు స్తోత్రము మీరు నా పరలోకపు తండ్రివై యున్నందుకు మరియు నిత్య జీవము అను బహుమానము ఇచ్చినందుకు స్తోత్రము. మీ ప్రేమ, క్షమ మరియు స్వీకారము నా గ్రహణమునకు దూరముగా ఉన్నది, కాని ఇవి అన్నియు ఒక రుణపడిన మరియు మిక్కిలి హృదయముతో స్వీకరిస్తున్నను మరియు మీ సహవాసములో ఎదగాలని మరియు నేను మీ బిడ్డంటే ఏమిటో తెలుసుకోవాలని కోరుచున్నాను.

నేను ఇక ఏ మాత్రము మీ ఉనికిని లేక మీ వాక్యామును సందేహించను. మీరు ఏమై ఉన్నరో అని చెప్పినారో దాని ప్రకారము నేను నమ్ముచున్నాను మీరు ఏది చేస్తానని ప్రమాణము చేనారో ఆ చెప్పినదంతయు నమ్ముచున్నాను, మరియు మీరు నా కొరకు చేస్తాను అని చెప్పినదంతయు చేసి ఉన్నారని నమ్ముచున్నాను. మీరు నేను ఏమి ఐ ఉన్నానో అని చెప్పారో అది అయినానని మరియు నీలో ఏమి వుంది అని చెప్పారో అది వుందని మరియు నేను ఏమి చెయగలను అని చెప్పిరో అది చేయగలనని నమ్ముచున్నాను.

కాబట్టి నా నూతన మరియు సరియైన స్థానము మీ కుటుంబములో మీ బిడ్డగా తీసుకుంటున్నాను. నా క్రొత్త జీవితము మరియు నాకు ఏది శ్రేష్టమో అది జీవించడానికి ఇచ్చిన సిద్దపాటు కొర్కై మీకు స్తోత్రము. పరలోకపు తండ్రి, నన్ను మీ పరిశుద్ధాత్మతో నింపండి, మీ మార్గములను బోధించండి, మరియు నా జీవితమును పూర్తిగా నడిపించండి, నేను మిమ్ములను ప్రేమించిన విశ్వసించిన విధముగా మీ సత్యములోనికి నడిపించండి. మిమ్ములను ఏది మెప్పిస్తుందో అది తెలుసుకొనుటకు సహాయము చేయండి మరియు దానిని చేయుటకు నాకు ధైర్యము ఇవ్వండి. నేను మిమ్ములను నిజముగా మెప్పించాలని కోరుచున్నాను.

యేసు నా పాపములు, అనారోగములు మరియు భాదలు మీ దేహములో సిలువ మీద మోసినందుకు మరియు నా పాపములకు నాకు



రావలసిన శిక్షను మోసినందుకు స్తోత్రము. నా కొరకు మీరు చిందించిన రక్తము కొరకు మరియు మీ ప్రేమ కార్యముల కొరకు మీ కొరకు జీవించుటకు మరియు నా జీవితములో మిమ్ములను ఘనపరచులాగున చేస్తున్నాయి. మీరు నాలో ఇప్పుడు జీవిస్తున్నందుకు, మీరు ఇక్కడ నివసించడానికి ఉన్నందుకు, మరియు మీరు ఎప్పుడు వెళ్ళిపోరు కాబట్టి మీకు స్తోత్రము. నేను మిమ్ములను నమ్ముచున్నాను, యేసు. **ఆమేన్!**

## నా తీర్మానమును గూర్చి వ్రాత మూలకమైన ప్రకటన

పరలోకమందును, భూమి మీదను, భూమి క్రిందను ఉన్నవారికి ఇందు మూలముగా తెలియజేయడమేమనగా - నేను యేసుక్రీస్తును నా స్వంత రక్షకునిగాను, నా జీవితమునకు ప్రభువుగాను అంగీకరించియున్నాను. దేవుడు ఆయనను మరణము నుండి లేపి యున్నాడని నా హృదయమందు విశ్వసించి, ఆయనే నా ప్రభువని నా నోటితో ఒప్పుకోనుచున్నాను.

పేరు : ______________________

తేది : ______________________

సమయము : ______________________

స్థలము : ______________________

మీరు యేసును సొంతరక్షకునిగాను; ప్రభువునిగాను అంగీకరించియున్న యెడల ఆ సంగతిని మాకు దయచేసి తెలపండి. మేము కూడా మీతో సంతోషిస్తాము.

**SOUTH ASIA CO-ORDINATOR**
DenSu Ministries P.O. Box No. : 969
Perambur Barracks, Chennai - 600 012.
E-Mail : southasia@densu.com

# నిజమైన సంతోషము ఇప్పుడు మీది

## అధ్యాయము రెండు



నిజమైన సంతోషము ఇప్పుడు మీది. మీరు అధ్యాయము ఒకటిలో ఉన్న ప్రార్థనను మీరు నమ్మకముగా చెప్పివుంటే మీ సృష్టికర్తతో, ఆయన కుమారుడు యేసుక్రీస్తు ద్వారా నూతన మరియు నిజమైన సంబంధము కలిగి వున్నారు.

దేవుడు మీ కొరకు సిద్దపరచిన అద్భుతమైన జీవితమును నీవు ఊహించనాలేవు మరియు దానిలోని శ్రేష్టమైన భాగము ఏమిటంటే అది ఎన్నటికి తరగదు మరియు ప్రతిరోజు మహిమలో ఈ జీవితములో మరియు నిత్యజీవితములో పెరుగుతు ఉంటుంది.

ఈ పుస్తకములోని రెండవ అధ్యాయము యేసుక్రీస్తుతో ఏ విధముగా మీ క్రొత్త జీవితమును ప్రారంభించాలో అందుకు కావలసిన జ్ఞానము అమర్చబడినది. జీవితము పట్ల మీ ఆలోచన మరియు కారణము పూర్తిగా మారిపోతుంది. మీరు పూర్తిగా క్రొత్త వ్యక్తి అని పాతది గతించెనని మరియు క్రొత్తది వచ్చెనని మరియు అవి అంతయు దేవుని యొద్ద నుండి వచ్చెనని కనుగొంటారు.

మరియు మీరు మీ శత్రువు, సాతనుని మీద ఏ విధముగా విజయము కలిగి జీవించాలో కూడా నేర్చుకుంటారు. యేసుక్రీస్తు ఈ లోకములో



జీవించినప్పుడు సాతాను పైన జయకరమైన జీవితము జీవించారు మరియు తరువాత ఆయన తన మరణము, సమాధిచేయబడుట మరియు పునరుత్థానము ద్వారా పూర్తిగా సాతానుని ఓడించాడు. సాతాను మీద యేసు యొక్క విజయము మరియు అధికారము ఇప్పుడు మీకు చెందుతుంది.

**నిజమైన సంతోషము ఇప్పుడు మీది......**

సృష్టికర్త యొద్దకు, యేసుక్రీస్తు సిలువ మీద చేసిన బలియాగము మరియు ఆయన చిందించిన రక్తము ద్వారా ఆయన యొద్దకు రావాలన్న మీ నిర్ణయము కొరకు శుభాకాంక్షలు. ఎప్పటికి మీరు చేసిన నిర్ణయములో ఇది చాలా ప్రాముఖ్యమైనది.

రక్షింపబడాలని మరియు యేసుక్రీస్తు మీ స్వంత రక్షకునిగా ఉండాలని ప్రభువు యొక్క నామములో మీరు చేసిన ప్రార్థన, మరియు నిర్ణయము చేసిన తేది, సమయము, మరియు స్థలము వ్రాసుకోవటానికి దయచేసి మర్చిపోవద్దు. ఇది మీకు మరియు సాతాను వాడి దెయ్యములకు ఒక అర్థవంతమైనదిగా మరియు జ్ఞాపకార్థముగా ఉంటుంది.

మీరు ఎప్పుడు పాపము చేయని వారిగా దేవునితో మీ సంబంధము ఇప్పుడు తిరిగి సమకుర్చబడినది. ఆదాము మరియు హవ్వ పాపము చేయక మునుపు కలిగిన అధికారము మరియు సాతాను మీద క్రీస్తు కలిగిన అధికారము మీకు ఇప్పుడు కలిగినది, కాని దాని అర్థము సాతాను మీ ఆలోచనలు ప్రభావితము చేయకుండా వుంటాడని మరియు మీరు దేవుని యొద్దకు యేసుక్రీస్తు ద్వారా తిరిగి వచ్చిన మీ నిర్ణయము మీద సందేహములు వేయడని కాదు.

మీరు క్రీస్తుతో మీ యొక్క సంబంధములో ఎంత ఎదిగినప్పటికిని పరవాలేదు, సాతాను ఎన్నటికిని మారడు. వాడు చంపుటకు, దొంగలించుటకు, మరియు నాశనము చేయుటకు వచ్చెను మరియు వాడు ఉపయోగించే వ్యూహములు భయము, అబద్ధములు, నేరముమోపుట, మోసము, ఉపద్రవము, నింధలు, బైబిలు-లో వాడు ''అబద్ధములకు తండ్రి'' అని పిలువబడుతున్నాడు. నీ మీద వాడి శక్తి పగులగొట్టబడినది, కాని వాడు అదికాదు అని నచ్చచెప్పుటకు ప్రయత్నిస్తాడు. గుర్తుంచుకోండి వాడు ఒక అబద్ధీకుడు.

అయినప్పటికి, ఎన్నటికి మారని వాడు ఒకడు ఉన్నాడు, ఆయనే దేవుడు. ఆయనే వాక్యము మరియు ఆయనే కుమారుడైన యేసు, జీవించు వాక్యము ఆయనే. నీవు సాతానుకు బయపడవలసిన కారణము ఏమి లేదు. ఇప్పుడు నీవు దేవుని యొక్క బిడ్డవు మరియు నీలో నివసిస్తున్న యేసు, ఆయన నీ శత్రువు సాతానుని కంటే చాల గొప్పవాడు.

మొట్ట మోదటి స్థలము మిమ్ములను మోసపుచ్చటానికి మరియు మీ పైబడి సందేహించులాగున సాతునుడు చేసేది ఏమిటంటే మీరు మీ స్వంత రక్షకునిగా మరియు ప్రభువుగా యేసుని యెడల చేసిన నిర్ణయము. ఈ యుద్ధము మీ మనసులో ఉంటుంది. మీ మనసులో అన్ని రకములైన సందేహములు ఉంచి మీరు దేవునితో కలిగియున్న సంబంధము మీద సందేహము కలిగేలాగ ప్రయత్నము చేస్తాడు. వాడికి ఇప్పుడు మీరంటే భయము.

సాతానుడు ఆదాము మరియు హవ్వ దేవునితో కలిగిన సంబంధమును సందేహించులాగున చేసెను, అది దేవుని యెడల అవిదేయతగా మారింది, తద్వారా వారు దేవుని నుండి వేరుచేయబడినారు. వారు దేవుడు వారికి ఇచ్చిన అధికారము మరియు రాజ్యమును ఉపయోగించి సాతాను కలిగించిన సందేహమునకు దేవుని వాక్యముతోనే యేసుక్రీస్తు అరణ్యములో అపవాది చేతశోదింపబడినప్పుడు చేసినలాగున ఉత్తరము ఇచ్చివుండవచ్చును. యేసే మీ మాదిరి ఆదాము మరియు హవ్వ కాదు.

మనము ఇది వరకే ఆదాము మరియు హవ్వల శోధన గురించి ముచ్చటించాము, కాని ఇప్పుడు యేసుక్రీస్తు అపవాదిచే శోదింపబడిన వివరములను పరిశీలద్దాము.

**''యేసు పరిశుద్ధాత్మ పూర్ణుడై యొర్దాను నది నుండి తిరిగి వచ్చి, నలువది దినములు ఆత్మ చేత అరణ్యములో నడిపింపబడి, అపవాది చేత శోధింపబడెను.**

**ఆ దినములలో ఆయన ఏమియు తినలేదు. అవి తీరిన తరువాత ఆయన ఆకలిగొనగా. అపవాది – నీవు దేవుని కుమారుడవైతే, రొట్టె అగునట్లు ఈ రాతితో చెప్పుమని ఆయనతో చెప్పెను. అందుకు యేసు – మనుష్యుడు రొట్టెవలన మాత్రమే జీవించడని వ్రాయబడియున్నదని వానికి ప్రత్యుత్తరమిచ్చెను.**



**అప్పుడు అపవాది ఆయనను తీసుకొని పోయి, భూలోక రాజ్యములన్నిటిని ఒక నిముషములో ఆయనకు చూపించి – ఈ అధికారమంతయు, ఈ రాజ్యముల మహిమయు నీకిత్తును, అదినా కప్పగింపబడియున్నది, అదెవనికి నేను ఇయ్యగోరుదునో వానికిత్తును;**

**కాబట్టి నీవు నాకు మ్రొక్కితివా యిదంతయు నీదగునని ఆయతో చెప్పెను.**

**అందుకు యేసు – నీ దేవుడైన ప్రభువునకు మ్రొక్కి ఆయనను మాత్రమే సెవింపవలెనని వ్రాయబడియున్నదని వానికి ప్రత్యుత్తరము మిచ్చెను.**

**పిమ్మట ఆయనను యేరూషలేమునకు తీసికొనిపోయి, దేవాలయ శిఖరమున ఆయనను నిలువబెట్టి – నీవు దేవుని కుమారుడవైతే ఇక్కడ నుండి క్రిందికి దుముకుము నిన్ను కాపాడుటకు నిన్ను గూర్చి తన దుతలకు ఆజ్ఞాపించును.**

**నీ పాదమెప్పుడైన రాతికి తగులకుండ వారు నిన్ను చేతులలో ఎత్తికొందురు అని వ్రాయబడియున్నదని ఆయనతో చెప్పెను.**

**అందుకు యేసు – నీ దేవుడైన ప్రభువును శోదింపవలదు అని చెప్పబడియున్నదని వాని ప్రత్యుత్తరమిచ్చెను.**

**అపవాది ప్రతిశోధనను ముగించి, కొంత కాలము ఆయనను విడిచి పోయెను.**

**అప్పుడు యేసు, ఆత్మబలముతో గలిలయకు తిరిగి వెళ్ళెను, ఆయన గూర్చిన సమచారము ఆ ప్రదేశమందంటత వ్యాపించెను''.**

అపవాది యేసుక్రీస్తు తన తండ్రితో కలిగిన సంబంధాన్ని సందేహించులాగున చేసాడు. అపవాది అన్నాడు. ''నీవు దేవుని కుమారుడవైతే''? యేసు దేవుని వాక్యముతో ఉత్తరమిస్తు ఈ విధముగా చెప్పెను'' అని వ్రాయబడియున్నది.

సాతానుచే శోదింపబడిన ప్రతిసారి విజయవంతముగా ఓడిస్తు వచ్చిన యేసుక్రీస్తు, ఏ విధంగా మనము సాతాను నుండి శోధనలు వచ్చినప్పుడు ఎదుర్కోనాలో ఉదాహరణ: మనము కూడా వాక్యములో ఎప్పుడన్నా మనకు దేవుని వాక్యమునకు వెతిరేకముగా ఆలోచనలు లేక మాటలు, లేదా మనము అనుభవించినపుడు లేదా వస్తువులు చూచినపుడు సమాదానము ఇస్తాము.

ప్రతి దేవుని బిడ్డ యొక్క సంబంధము విశ్వాసము మీద ఆధారపడివుండాలి. దేవుని వాక్యము మీద మానవుని అవిశ్వాసము మరియు అపనమ్మకము, అవిదేయత పాపమునకు దారి తీస్తుంది. కాబట్టి, దేవుని వాక్యములో విశ్వాసము మరియు నమ్మకము మానవుడు దేవునితో సంబంధము పొందుటకు ఏకైక మార్గము.

బైబిలు చెబుతుంది - **''విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము, దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయచెయువాడని నమ్మవలెను గదా''.** దేవుని యందు విశ్వాసము అంటే ఏమిటి? దేవుడు చెప్పేది అంతయు సత్యమనియు మరియు దేవుడు చెప్పినది చేస్తాడనియు విశ్వసించుటయే.

అపవాది ఒక అబద్ధికుడు మరియు వాడు సత్యమును ద్వేషిస్తాడు. వాడు అబద్ధమాడలేని దేవుడను దూషిస్తాడు, మరియు దేవునియందు విశ్వాసమును మరియు ఆయన యందు విశ్వాసము కలిగిన వారిని ద్వేషిస్తాడు. వాడు దేవునికి మరియు సత్యమునకు మరియు దేవునియందు విశ్వాసముంచు ఎవరన్న మరియు సత్యముగా జీవించే వారికి వాడు శత్రువు.

ఆదాము మరియు హవ్వ సాతానుచే శోదింపబడినప్పుడు దేవునిని మరియు ఆయన మాటను విశ్వసించలేదు. అందుకు బదులు, వారు అపవాది మాటలు విని, విశ్వసించి మరియు వాడు కలిగించిన ఆలోచనలకు ప్రేరేపింపబడి వాడి మాటల ప్రకారము నడుచుకున్నారు.

ఈ పుస్తకములోని మొదటి అధ్యాయములో మీకు అనేకమైన దేవుని సత్యములు పరిశుద్ధ గ్రంథము దేవుని యొద్దకు ఏ విధముగా తిరిగి తేబడుట, మీ సృష్టికర్త మరియు మీ పాపముల నుండి రక్షింపబడుట మరియు దేవుని యొక్క అసలైన ప్రణాళిక మరియు మీ జీవితములో శాంతి, ఆనందము మరియు ఈ జీవితములో నిజమైన సంతోషము మరియు నిత్య జీవము మీరు ఏలగు అనుభవించవచ్చునో వాటి గురించి మీకు వివరించబడినది.

దేవుని పై విశ్వాసముతో ఏ విధముగా ఆధారపడివుండాలో చెప్పేవే ఈ సత్యములు. మీరు మీ భావములు మరియు మనో వికారము లేదా మీ ఆలోచనలపై నమ్మకముంచకూడదు. నీవు రక్షింపబడినానని మరియు



దేవునితో తిరిగి చేర్చబడినవాని గ్రహించాలి, ఎందుకంటే నీవు ఆయన మాటను నమ్మినావు మరియు తగిన సమయములో ఆయన నిన్ను చెయమనిన దానిని చేసినావు గనుక!

మీ రక్షణ మరియు దేవునితో మీ నూతన సంబంధము గురించి సాతాను మీ మనసులో సందేహములతో పెల్చి వేస్తాడని మీ మనసులో ఉంచుకోండి. మీ మనోవికారములు మరియు ఆలోచనలు మరియు ఇతర ప్రజలు మీరు సందేహించులాగున చేస్తారు.

అయినప్పటికిని, నీలో నివశిస్తున్న పరిశుద్ధాత్మ దేవుని వాక్యము గురించి, జ్ఞాపకము చేయుటలో నీకు సహాయపడుతు మరియు నీవు దేవునిని మరియు ఆయన వాగ్దానములు నమ్ముచున్న కొలది, దేవుని యొక్క ఆత్మ నీ ఆత్మలో నీవు ఇప్పుడు ఆయన బిడ్డవని సాక్ష్యమిస్తు వుంటుంది. నీ భావము మరియు ఆలోచనకంటే పైగా దేవుని వాక్యమును నమ్మటానికి కోరుకుంటే మరియు ఇతరులు నీతో చెప్పేదానికంటే పైగా వాక్యమును వుంచితే, సమాదాన కర్తయుగు దేవుడు మీతో ఉంటాడు.

దేవుడు నీకు ఇచ్చిన అధికారము ఎలాగు ఉపయోగించుకోవాలనేది చాలా ప్రాముఖ్యమైనది. నీవు క్రైస్తవుడిగా ఓడింపబడకుండా జయ జీవితము జీవించాలంటే, మీరు మీకు దేవుడు అనుగ్రహించిన ఆత్మీయ ఆయుదముమైన వాటిని ఉపయోగించాలి. కాబట్టి, ఇప్పుడు సాతానుడు మీకు దేవుని మాటల యందు కలుగజేసే సందేహములను మీరు ఓడించగలరు.

ఇప్పుడు మనము దేవుని యందు మీకు ఉన్న నూతన విశ్వాస మందు దృడముగా నిలువబడుటకు ఒక వాడుక తరగతి కలిగివుందాం. క్రింద దేవుని వాక్యము నుండి మీ ప్రతి స్పందన మరియు మీ మార్గములో వచ్చు కొన్ని ఆలోచనలు, భావములు లేక మాటలు ఇవ్వబడినవి.

1. నీవు నిజముగా రక్షింపబడలేదు. రక్షింపబడుటకు నీవు మంచి కార్యములు చేయలేదు నీవు రక్షింపబడుటకు విశ్వాసము కొరకు యేసుక్రీస్తును పిలువలేవు.

ఇలా వ్రాయబడియున్నది **''మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది**

**క్రియలవలన కలిగినవి కాదు, దేవుని వరమే''** మరియు నేను దేవుని వాక్యమును నమ్ముచున్నాను.

**''అదేమనగా - యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి లేపెనని ఆయనను నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదవు''.** నేను కూడా యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకున్నాను మరియు దేవుడు ఆయనను మృతులలో నుండి లేపినాడని నమ్ముచున్నాను కాబట్టి నేను రక్షింపబడితిని.

2. నీవు నిజముగా దేవుని బిడ్డవు కావు. నీవు ఇంకా అపవాది బిడ్డవు మరియు నీ జీవితము మీద వాడికి ఇంకా అధికారము గలదు.

ఇలా వ్రాయబడియున్నది **''ఆయన మనలను అంధకార సంబంధమైన అదికారములో నుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని యందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది''** మరియు నేను దేవుని వాక్యమును నమ్ముచున్నాను.

ఇలా వ్రాయబడియున్నది **''తన్ను ఎందరంగికరించిరో వారికందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను''.** నేను యేసును నా రక్షకునిగా మరియు ప్రభువుగా అంగికరించినను మరియు నేను ఆయన నామమును నమ్మినాను, కాబట్టి ఇప్పుడు నేను దేవుని బిడ్డను. నేను ఆయన వాక్యమును నమ్ముచున్నాను.

ఇలా వ్రాయబడియున్నది **''మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడనువున్నది''.** నేను దేవునికి ఆయన ప్రేమ కొరకు మరియు ఆయన వాక్యము కొరకు మరియు నన్ను తన బిడ్డగా చేసినందుకు వందనములు తెలియచేయుచున్నాను.

3. నీవు నిజముగా నీ పాపముల నిమిత్తము క్షమింపబడలేదు. నీవు ఎంతో పెద్ద పొరపాటు చేసావు కాబట్టి దేవుడు నిన్ను ఎన్నటికిని క్షమించడు.

ఇలా వ్రాయబడియున్నది. **''కాబట్టి క్రీస్తు యేసు నందున్న వారికి ఇప్పుడు ఏశిక్షా విదియు లేదు. క్రీస్తు యేసు నందు జీవమిచ్చు ఆత్మ యొక్క నియమము పాప మరణముల నియమము నుండి నన్ను విడిపించెను. ఏట్లనగా ధర్మశాస్త్రము దేనిని చేయజాలక పోయెనో దానిని దేవుడు**



**చేసెను''.** నేను ఇప్పుడు యేసుక్రీస్తునందు ఉన్నాను మరియు పాపము యొక్క ధర్మశాస్త్రము మరియు మరణము నుండి విముక్తుడను.

ఇలా వ్రాయబడియున్నది **''చిన్న పిల్లలారా, ఆయన నామము బట్టి మీ పాపములు క్షమింపబడినవి గనుక మీకు వ్రాయుచున్నాను''** ప్రభువా మీ యొక్క నామమును బట్టి నా పాపములు క్షమింపబడినందుకు స్తోత్రములు.

ఇలా వ్రాయబడియున్నది **''వారి పాపములను వారి అక్రమములను ఇకను ఎన్నటికిని జ్ఞాపకము చేసికొనను''**. దేవా కనీసము నా పాపములు కూడా గుర్తు చేసుకోనందుకు వందనములు.

4. నీవు రక్షింపబడినట్లు మరియు నీకు నిత్య జీవము ఉన్నట్లు నీకు నిశ్చయముగా తెలియదు.

ఇలా వ్రాయబడియున్నది **''దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వీతీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను''.** దేవా, నాకు నిత్య జీవము ఇవ్వటానికి నా స్థానములో మీ కుమారుడు యేసుని ఇచ్చినందుకు వందనములు.

ఇలా వ్రాయబడియున్నది **''నేను వాటికి నిత్య జీవము ఇచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికి నశింపవు, ఎవడును నా చేతిలో నుండి వాటిని అపహరింపడు''.** యేసయ్య నీ మాటలు నిజము గనుక మరియు నిత్య జీవము కొరకు నీకు వందనములు.

ఇలా వ్రాయబడియున్నది **''ఎలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృప వరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్య జీవము''.** నేను దేవుని వాక్యమును నమ్ముచున్నాను.

ఇలా వ్రాయబడియున్నది **''ఆ నిత్యజీవమును అబద్ధమాడనేరని దేవుని అనాధికాలమందే వాగ్దానము చేసెను''.** దేవుడు అబద్ధమడనని నేను నమ్ముచున్నాను.

ఇలా వ్రాయబడియున్నది. **''నిత్య జీవము అనుగ్రహింతుననియే ఆయన మనకు చేసిన వాగ్దానము''.** నిత్య జీవము కొరకు మీ వాగ్దానము కొరకు వందనములు.

ఇలా వ్రాయబడియున్నది **''దేవుడు మనకు నిత్యజీవమును దయచేసెను; ఈ జీవము ఆయన కుమారుని యందున్నది. దేవుని**

**కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు, దేవుని కుమారుని అంగీకరింపని వాడు జీవములేనివాడే. దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను''.** నేను దేవుని కుమారుని అంగీకరించినాను కాబట్టి నాకు నిత్య జీవము కలదు. దేవా నాకు నిత్య జీవము ఉన్నదని నిశ్చయముగా నేను తెలిసికొనునట్లు చేసినందుకు వందనములు.

5. నీ జీవితములో ఏది కూడా మార్పు చెందలేదు. నీవు ఇది వరకు ఉన్న వ్యక్తిలాగే వున్నవు మరియు ఇప్పుడు మార్పుచెందుతుందని నీవు ఊహించవద్దు.

ఇలా వ్రాయబడియున్నది **''కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను. సమస్తము దేవుని వలననైనవి, ఆయన మనలను క్రీస్తు ద్వారా మనతో సమాధానపరచుకొని''.** నేను ఇప్పుడు యేసునందు ఉన్నాను కాబట్టి నేను నూతన సృష్టి దేవా నా పాత జీవితము పోయినందుకు మరియు మీ నూతన జీవితము ఇచ్చినందుకు వందనములు. అన్నిటికంటే ఎక్కువగా, నూతన జీవితము మీ నుండి బహుమానమై యున్నందుకు మీకు వందనములు.

ఇలా వ్రాయబడియున్నది **''ఒక్క అర్పణచేత ఈయన పరిశఉద్ధ పరచబడు వారిని సదకాలమునకు సంపూర్ణునుగా చేసియున్నాడు''.** దేవా నన్ను పరిశుద్ధునిగా మార్చెటప్పుడు నన్ను సంపూర్ణునిగా చేస్తున్నందుకు మీకు వందనములు. ప్రభువా అది నేను నమ్ముచున్నాను.

ఇలా వ్రాయబడియున్నది. **''జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించిన వాని పోలిక చొప్పున నూతన పరచబడుతున్న నవీన స్వభావమును దరించుకొనియున్నారు''.** దేవా నన్ను మీ పోలిక చొప్పున నూతన పరుస్తున్నందుకు మీకు వందనములు.

దేవుని వాక్యము నుండి ఈ భాగములు మిమ్ములను బలపరచి మరియు దేవునితో మీ నూతన సంబంధము గురించి మీ హృదయపు శత్రువు, లేక ఎవరన్న సందేహించుటకు ప్రయత్నము చేసే వారిని ఒడించగలరని నమ్ముచున్నాము. ఎప్పుడన్నా మీకు సందేహములు మొదలైనప్పుడు దేవుని వాక్యము విశ్వాస7ముతో మాట్లాడండి అప్పుడు సాతాను వాడి సందేహములు మీ నుండి పారిపోతాయి.



ఇప్పుడు మీరు రక్షింపబడి దేవుని బిడ్డ అయివుంటున్నారు కాబట్టి, మీ జీవితములో దేవుని యొక్క వాక్యము ఆదీనపరిచె విషయముగా వుండాలి. ఇంకా ఎంత మాత్రము మీ జీవితమును, మీ ఆలోచనలు, మీ భావములు, మీరు విను మరియు మీరు చూచు విషయములు మిమ్ములను ఆదీనపరచకూడదు. దేవుని వాక్యము సత్యము మరియు ఆసత్యము ఇప్పుడు మీ ప్రాణము.

దేవుని వాక్యము మీరు రక్షింపబడినారు అని చెబుతుంది. కాబట్టి మీరు రక్షింపబడినారు. దేవుని వాక్యము ఇప్పుడు మీరు దేవుని బిడ్డని చెబుతుంది కాబట్టి ఇప్పుడు మీరు దేవుని బిడ్డయై యున్నారు. దేవుని వాక్యము ఇప్పుడు మీకు నిత్య జీవము ఉంది అని చెబుతుంది కాబట్టి మీకు నిత్య జీవము ఉన్నది. దేవుని వాక్యము ఇప్పుడు మీ పాపములు క్షమింపబడి ఉన్నవి అని చెబుతుంది కాబట్టి మీ పాపములు క్షమింపబడియున్నవి.

అధ్యాయము రెండులో మీరు నేర్చుకున్న సత్యము గురించి ప్రార్థన ద్వారా దేవునికి వందనములు తెలియజేయుటకై మీకు సహాయబడుటకు ఇక్కడ కొన్ని మాటలు ఇవ్వబడియున్నవి.

ప్రియమైన పరలోకపు తండ్రి,

మిమ్ములను మీరు నాకు బయలుపరచుకొన్నందులకు మరియు నన్ను మీ కుమారుని ద్వారా మీ వైపుకు నన్ను తీసుకుని వచ్చినందుకు మీకు చాలా వందనములు. మీ వాక్యము ఆదారముగా నేను మీ కుమారుడని ఇప్పుడు నేను ఎంతో నమ్మకముగా చెప్పగలిగినందుకు, మరియు నేను ఒక నూతన వ్యక్తినని మరియు ఇప్పుడు నాకు ఒక సంపూర్ణ క్రొత్త జీవితము ఉందని, మరియు నేను ఇప్పుడు పాపము యొక్క దండన మరియు శక్తి నుండి రక్షింపబడినందుకు మరియు నీవు ఎన్నటికిని నా పాపములు గుర్తు చేసుకోనందుకు మీకు వందనములు.

తండ్రి, ఇప్పుడు నాకు నిత్య జీవమున్నందులకు ఇప్పుడు మరియు ఇక్కడే నాకు సమృద్ధి మరియు ఆశీర్వాద జీవితము ఉన్నందుకు మీకు వందనములు. మీ యొక్క వాక్యము, బైబిలులో మీరు నాకు ప్రమాణము చేసిన ప్రకారము మీ మంచి కార్యములు మరియు నా విశ్వాసము మీద ఇది ఎదియు కూడా ఆదారపడకుండునట్లు మీరు నా కొరకు చేసినందుకు మీకు

వందనములు ప్రభువా. ఇది అంతయకు కూడా నాకు మీ యొద్ద నుండి ఒక ఉచిత బహుమానము, ఎందుకంటే మీరు నన్ను ప్రేమిస్తున్నారు మరియు నాతో మీకు ఒక సంబంధము కావాలి గనుక.

యేసయ్యా, నాకు మీరు చేసిన దానంతయు కొరకు వందనములు మీరు నా పట్ల చూపిన ప్రేమ నా ఆలోచనకు మరియు గ్రహణశక్తికి మించినది, కాని నా విశ్వాసమునకు మించినదికాదు. మీరు నన్ను ఎంతగానో ప్రేమించి సిలువలో నా స్థానము తీసుకున్నందుకు నేను మీకు కృతజ్ఞానుడను.

సాతానుడను, మీరు సిలువలో చనిపోయినప్పుడు చిందించిన రక్తము ద్వారా అంతే కాకుండా వాడిచే అరణ్యములో నలువది దినములు శోధింపబడినప్పుడు దేవుని యొక్క వాక్యము ద్వారా జయించినారని నేను నమ్ముచున్నాను.

యేసయ్యా నా పక్షమున సాతానుని ఒడించినందుకు మరియు ఏ విధముగా దేవుని యొక్క వాక్యమును ఉపయోగించి వాడి పన్నాగములు మరియు శోధనలు నేను ఎ విధముగా జయించవచ్చో నాకు చూపినందుకు వందనములు.

దయచేసి మీ యొక్క వాక్యములో విశ్వాసముతో జీవించుటకు మరియ ఏది విన్నను, ఆలోచించినను మరియు అనుకున్నను నాకు సహాయము చేయుము. యేసుక్రీస్తు నా ఉదాహరణ, ఆదాము మరియు హవ్వ కాదు. నన్ను ఎక్కడికి తీసుకుని వెళ్ళినను నేను మిమ్ములను వెంబడించుటకు కొరుచున్నాను. నా యొక్క నూతన జీవితము కొరకు మీ ప్రణాళికను మరియు మిమ్ములను మీరు నాకు ఎక్కువగా బయలుపరచుకొండి. నేను మిమ్ములను ప్రేమిస్తున్నాను.

యేసు నామములో ప్రార్థన చేయుచున్నాను,

ఆమేన్.

# నిజమైన సంతోషము అది మీ కొరకు దేవుని చిత్తము

## అధ్యాయము మూడు



నిజమైన సంతోషము అది మీ కొరకు దేవుని చిత్తము. దేవుడు మంచివాడు మరియు ప్రేమ గలిగిన దేవుడు మరియు మీకు మంచిదే కావాలని కొరుకునే వాడు. ఇప్పుడు నీవు దేవుని యందు నీ విశ్వాసము యొక్క ఆదారము మరియు ఆయన బిడ్డ అగుటకు గల హక్కును అర్థము చేసుకోగలుతున్నవు కాబట్టి, నీవు దేవుడు ఎలాటివాడో తెలిసికొనటానికి మోదలు పెట్టాలి. ఎందుకంటే నీవు ఆయనతో ఒక సన్నిహిత సంబంధము ఎర్పరుచుకో గలుగుటకు, దేవుడు ఎలాంటి వాడో తెలుసుకొనుట ద్వారా ఆయనను బహువ్యక్తిగత రీతిలో తెలుసుకొనుటకు నీకు సహాయపడుతుంది. క్రైస్తవుడిగా వుండటం అంటే మతం కలిగి వుండటం కాదు, కాని ఒక సంబంధము ఆయన కుమారుడు యేసుక్రీస్తు ద్వారా నీ సృష్టికర్తతో ఒక సన్నిహిత సంబంధము.

ఈ అధ్యాయము దేవుడు నిజముగా ఎమి అయివుంటున్నాడో తెలుసుకొనుటకు సహాయపడుతుంది. ఈ లోకము, అపవాది మరియు మతము ఆయన ఎమి అయి ఉన్నాడో చెప్పే విధముగా కాదు. దేవుని యొక్క ఆత్మ ఆయనను మీకు బయలుపరచుకొలది, ఆయన మీ యందు మీ ప్రేమ

మరియు విశ్వాసము బలముగా పెరుగుతుంది, మరియు నీ అనుదిన జీవితములో ఆయన సన్నిధి మరియు ఆయన ఆశీర్వాదములు నీవు అనుభవిస్తావు.

దేవునిని వ్యక్తిగతముగా ఎరుగుట వలన మిమ్ములను ఆయన మీ జీవితము పట్లగల సరియైన చిత్తము మరియు ప్రణాళిక తెలిసికొనుటకు సహాయపడుతుంది.

**నిజమైన సంతోషము అది మీకు దేవుని చిత్తమై యున్నది......**

సత్యము వలన జీవించుట ద్వారా అది మిమ్ములను పురిగొలుపుతుంది మరియు అనుదిన జీవితములో మీకు దేవుని యొద్ద నుండి అనేక ఆశీర్వాదములు మరియు నిజమైన సంతోషము తీసుకుని వస్తుంది. మీరు ఇది వరకే ఒక గొప్ప ఆశీర్వాదము పొందినారు అది ఎమిటంటే సత్యము ద్వారా మీకు దేవునితో ఆయన కుమారుడు, యేసుక్రీస్తు ద్వారా జీవించు సంబంధము. మీరు ఇంక ఎన్నటికి పాపముల నిమిత్తము శిక్షింపబడరు కాని మీరు నిత్యము వరకు స్వర్గములో యేసుతో కూడా గడుపుతారు.

యేసుక్రీస్తు ద్వారా దేవునితో మీకు గల సంబంధమును బట్టి మీరు ఇప్పుడు పూర్తిగా నూతన సృష్టి. మీరు మీ యొక్క మిగిలిన జీవితము మరియు నిత్యత్వము ఇది ఎమియై యున్నదో కనుగొనుచు గడుపుతారు. ఆయన మిమ్ములను రక్షించినపుడు, దేవుడు మీ కొరకు చేసిన దానిని వివరించుటకు సామాన్యమైన మాటలు చాలవు మరియు దానిని ఒకసారి అర్థము చేసుకొనుటకు లేక గ్రహించుటకు వీలుకాదు.

ఇప్పుడే తిరిగి జన్మించిన దానిని బట్టి, ఇప్పుడు నీవు క్రీస్తులో ఒక శిశువు, కాని అనుదినము ఆయన వాక్యమును భుజించుట ద్వారా పెరుగుతావు. ఇప్పుడు నీలో నివశిస్తున్న పరిశుద్ధాత్మ నీకు దేవుని వాక్యమును బయలుపరుస్తాడు. ఆయన నీకు బోదిస్తాడు మరియు సర్వసత్యములోనికి నడిపిస్తాడు, మరియు దేవుడు నీకు చేసినదంతయు నీవు కనుగొంటావు మరియు అన్వేషిస్తావు.

ఉదాహరణకు, ఇప్పుడు నీవు దేవుని బిడ్డవనియు, కాబట్టి నీవు దేవుని వారసుడవనియు మరియు యేసుక్రీస్తుతో సమభాగస్తుడవనియు దేవుని వాక్యము నీకు బోదిస్తుంది. దీని అర్థము విశ్వమును సృష్టించిన సృష్టికర్త నీకు పరలోకపు తండ్రి అయివుంటున్నాడు, మరియు ఆయనకు కలిగిన దంతయు నీకు చెందుతుంది.



నీవు ఎ మాత్రము ఇది వరకు ఉన్నటువంటి వ్యక్తివి కావు. పాతది గతించెను కొత్తవి వచ్చెను మరియు అది అంతయు దేవుని యొద్ద నుండి వచ్చెను. నీవు ఒకవేళ అనుకొనవచ్చును దీనికంతటికి తగనని, కాని నీవు ఇంకా నీవు పాత రీతిలో ఆలోచించకూడదు. దేవునికి నీవు ఎంతో విలువగలవాడవని నీవు గ్రహించాలి. నీ యొక్క విలువ ఆయన నిన్ను సాతాను యొక్క దాస్యపు అంగడిలో నుండి తేవటానికి చెల్లించిన విలువ మీద ఆధారపడివుంది.

నీవు దేవునికి ఎంతో విలువైన వాడవు. ఆయన నిన్ను సృష్టించినాడు మరియు సమస్త మానవాళి కొరకు కలిగిన గొప్ప ప్రేమా ప్రణళికలో నీ జీవితము కొరకు కలిగిన ప్రణాళిక కూడా ఇమడాలని ఆయన ఆకాంక్ష. నీవు ఆయన కొరకు ఎంత విలువైన వాడవో నిన్ను విమోచించుటకు ఆయన చెల్లించిన గొప్ప విలువను బట్టి రుజువు చేసినాడు. ఆయన ఏకైక కుమారుడు చిందించిన రక్తము మరియు జీవితముతో ఆయన విలువ చెల్లించినాడు. ఆయన నీ స్థానములో తన దోషరహితమైన కుమారుని శిక్షించెను. ఆయన తనను, నీ కొరకు చనిపోవుటకు మరియు నీ పాపములు, అనారొగములు బాధలను, ఆయన యొద్దకు తేబడుటకు అనుమతించెను.

ఆ ప్రేమ మన గ్రహింపునకు మించినది. విలువలేని మరియు కొంత విలువగల వానిగా నిన్ను చూచుటకు సాతానునిగాని మరియు ఎవరినిగాని నీవు అనుమతించవద్దు. నీ సృష్టికర్త నీ విలువను స్థాపించెను మరియు అది ఎల్లప్పటికి నిలుచును. ఎప్పుడన్న దేవుడు నీకు కలుగచేసిన విలువను సందేహించుటకు మొదలుపెట్టినప్పుడు, కేవలము సిలువలో యేసు నీ స్థానములో చనిపోవుట, నీ స్వస్తత కొరకు కొట్టబడుట మరియు నీ పాపముల కొరకు చిందించిన ప్రశస్తమైన రక్తమున జ్ఞాపకము చేసికొనుము. దేవుడు నిన్ను నిత్యమైన ప్రేమతో ప్రేమిస్తున్నడు మరియు ఆయనకు నీవు అంతము లేని విలువ కలిగిన వాడవు. నీవు ఇప్పుడు నిత్యము వరకు ఆయన బిడ్డవు. అదే సత్యము!

దేవుని వాక్యము, బైబిలు మనకు ఈ విధంగా ఉపదేశిస్తుంది. **''విశ్వాసమునకు కర్తము దానిని కొనసాగించు వాడునైన యేసు వైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరిగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కూడి**

**పార్శ్వమున ఆసీనుడైయున్నాడు''.** యేసు ద్వారా దేవునితో నూతన జీవితము సాద్యము. యేసు చెప్పెను. **''నేనే మార్గమును, సత్యమును జీవమునైయున్నాను, నా ద్వారానే తప్ప తండ్రి యొద్దకు యెవడును రాడు''.** దేవుని యొద్దకు యేసే ఏకైక మార్గము.

నీవు ఇప్పుడు యేసుక్రీస్తును వెంబడించువాడవు, నీ సమస్త జీవితము యేసే. నీ విశ్వాసము యేసులోనె వుండాలి. యేసుక్రీస్తు దేవుని యొక్క ప్రతిబింబము వ్యక్తపరుస్తున్నాడు. బైబిలు చెబుతుంది **''ఆ వాక్యము శరీరదారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను, తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి''.** యేసుక్రీస్తే జీవించుచున్న దేవుని వాక్యము. నీవు యేసుతోటే పొల్చుకోవాలి. **''నశించిన దానిని వెదకి రక్షించుటకే మనుష్యకుమారుడు వచ్చెను''.** అందులో సమస్త మానవాళీ, నీవు మరియు నేను చెర్చబడియున్నాము. పాపములేని యేసు ఈ లోకములో జీవించిన కచ్చితమైన జీవితము మన అందరి కొరకు సాతాను మీద ఆయన విజము మన అందరి కొరకు, ఆయన శరీరమందు ఆయన పొందిన దెబ్బలు మరియు శిక్ష మన అందరి కొరకు ఆయన సిలువలో చిందించిన రక్తము, ఆయన మరణము, ఆయన భూస్థాపన, ఆయన పాతాళమునకు దిగిపోవుట, ఆయన పునరుద్ధానము, ఆయన మహిమ పరచబడుట మరియు పరలోకమునకు ఎక్కిపోవుట మని అందరి కొరకు.

యేసుక్రీస్తునకు మన కొరకు ఈ భూలోకమునకు రావటానికి తప్ప వేరొక కారణము లేదు. ఆయన ఎవరికిని నచ్చజెప్పుటకును మరియు రుజువు చేయటానికి అవసరము లేదు. ఆయన చనిపోవుటకు ఆయన కంటు సొంత పాపములు ఎమీ లేవు. ఆయనే తన ప్రాణమును ఇచ్చెను, ఆయన యొద్ద నుండి ఎవరు తీసుకొనలేదు. ఆయన మరణము తన దైవికమైన ప్రేమకు ఒక స్వేచ్ఛ పూర్వకమైన కార్యము.

ఆయన ఎమి ఐ ఉంటున్నాడు, ఆయన మన పక్షమున ఎమిచేసినాడు మరియు ఆయనను అర్ధము చేసికొనుటకు మరియు ఆయన నుండి లబ్ది పొందుటకు మనలను మనము పూర్తిగా యేసుతోటే పొల్చుకోవాలి. ఆయన మనకు బదులుగా చేసిన కార్యమే మనము యోచించదగిన ఒక గొప్ప సత్యమై ఉన్నది.

వేరే మాటలలో, యేసుక్రీస్తు శిక్షింపబడి మరియు ఆ సిలువపై చనిపోయినప్పుడు నీవు ఆ సిలువపై శిక్షింపబడి మరణించినావు. యేసుక్రీస్తు



సమాధి చెయబడినప్పుడు నీవు కూడా సమాదిచేయబడినావు. యేసుక్రీస్తు పాతాళమునకు వెళ్ళినప్పుడు నీవు పాతాళమునకు వెళ్ళినావు. యేసుక్రీస్తు చనిపొయినవారి నుండి లేపబడినప్పుడు నీవు చనిపొయిన వారి నుండి లేపబడినావు. యేసుక్రీస్తు పరలోకమునకు ఆరోహణమైనప్పుడు నీవు కూడా పరలోకమునకు ఆరోహణమైనావు.

యేసుక్రీస్తు చేసినదంతయు నీ కొరకు చేసినాడు. **''ఆలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా తన ప్రాణము నిచ్చుటకు వచ్చెనని చెప్పెను''.** ఆయన చెప్పెను **''ఎవడును నా ప్రాణము తీసుకొనడు; నా అంతట నేనే దాని పెట్టుచున్నాను; దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసుకొనుటకు నాకు అధికారము కలదు, నా తండ్రి వలన ఈ ఆజ్ఞాపొందితిని''.** యేసుక్రీస్తు నీ స్థానములో సిలువలో చనిపొయినపుడు అది తండ్రి మరియు కుమారుని ఆలోచింప చేయు ప్రేమ కార్యమై యున్నది.

యేసుక్రీస్తు ఈ లోకమునకు పరలోకపు తండ్రిని, ఈ విశ్వము యొక్క సృష్టికర్తయైన దేవుడను చూపించటానికి వచ్చెను. దేవుడు నిజముగా ఏమైయున్నడో తెలియకుండా సాతానుడు మనవాళిని మోసము చెసినాడు. వాడి అబద్ధములు ద్వారా దేవుడిని చాలా వేరుగా చిత్రికరించాడు, ఆయన నిజముగా తన పిల్లలకు ఎల్లప్పుడు మంచి జరగాలని కోరుకునే పరలోకపు తండ్రి అయివున్నాడు.

మన శత్రువు యొక్క మోసాన్ని బట్టి మరియు దేవుడు నిజముగా ఎమైయున్నాడు మరియు మన అందరియెడల అయన ప్రేమ ఎంత గొప్పగా వుందో తెలియక, అజ్ఞానము వలన ప్రజలు శతాబ్దముల వరకు దేవునికి దూరముగా పరిగడుతున్నారు. ఆయన యేసుక్రీస్తు ద్వారా తన గుణగణాలేకాక, దేవుని యొద్దకు మనము తిరిగి రావటానికి ఆయనే మార్గమని అంతేకాక ఆయన పిల్లలమైన మనము ఏ విధముగామన అనుదిన జీవితములలో మన పరలోకపు తండ్రితో సంబంధము కలిగి వుండాలో నిదర్శనము చూపిస్తున్నాడు.

ఆయన పిల్లలముగా మనము ఎంత మత్రము దేవునికి బయపడనవసరము లేదు. ఆయన మనలను ఎప్పటికి శిక్షింపడు, ఎందుకంటె ఆయన మన స్థలములో యేసుని శిక్షించెను గనుక. **''ఎందుకనగా మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా రక్షణపొందుటకే దేవుడు**

**మనలను నియమించెను గాని ఉగ్రత పొలగుటకు నియమింపలేదు''.** దేవుని పిల్లలముగా మనము ఎప్పటికి ఆయన యెదుట నుండి పరిగెత్తకూడదు మరియు దాగుకొనకూడదు. మనము ఆయన వైపు పరుగెత్తాలి మరియు ఆయనకు దగ్గరగా చెర్చబడాలి.

మీ పరలోకపు తండ్రిగా, దేవుని యొక్క చిత్తము, మీ బౌతికమైన తండ్రి ఎలాగు మిమ్ములను ఆదరించడో దానిని బట్టి కలుగకూడదు. పరలోకపు తండ్రి యొక్క ప్రతిబింబము బైబిలు నుండి దేవుని వాక్యము నుండి మరియు జీవించుచున్న దేవుని యొక్క వాక్యము యేసు నుండి ఎర్పడాలి.

అప్పుడు నీవు ఆయనతో ఎ విధంగా సంబంధము కలిగి వుండాలో తెలుసుకొనగలవు మరియు దేవుని బిడ్డగా ఆయన యొద్ద నుండి లాభలు మరియు స్వాస్త్యము ఎలాగు పొందగలవో తెలుసుకొనగలవు.

ఇక్కడ బైబిలులోని కొన్ని ప్రశస్తమైన మాటలు వున్నాయి:

**నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము, నా అంతరంగమునున్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము.**

**నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము, ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము. ఆయన నీ దోషములనిటిని క్షమించువాడు, నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు.**

**సమాధిలో నుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు, కరుణాకటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు.**

**పక్షి రాజు యౌవనమువలె నీ యౌవనము కొత్త వగుచున్నట్లు, మేలుతో నా హృదయమును అప్తిపరచుచున్నాడు.**

**యెహోవా నీతి క్రియలను జరిగించుచు బాధింపబడు వారికందరికి న్యాయము తీర్చును.**

**యెహోవా దయదాక్షిణ్య పూర్ణుడు, దీర్ఘకంతుడు కృపా సమృద్ధిగలవాడు.**

**ఆయన ఎల్లపుడు వ్యాజ్య మాడువాడుకాడు. ఆయన నిత్యము కొపించువాడు కాడు.**

**మన పాపములను బట్టి మనకు ప్రతికారము చేయలేదు, మన దోషములను బట్టి మనకు ప్రతిఫలమియ్యలేదు.**



**భూమికంటే ఆకాశము ఎంత ఉన్నతముగా ఉన్నదో, యన యందు భయభక్తులు గలవారి యెడల ఆయన కృప అంత అధికముగా ఉన్నవి.**

**పడమటికి తూర్పు ఎంత దూరమో, ఆయన మన అతిక్రమములను మనకు అంతదూరముగా ఉంచి యున్నాడు. తండ్రి తన కుమారుని యెడల జాలిపడునట్లు యెహోవా తన యంధు భయభక్తులు గాలి వారి యెడల జాలి పడును''.**

ఇది పరలోకపు తండ్రి యొక్క సుందరమైన ప్రతిరూపము కాదా? మరియు ఇది దేవుని యొక్క ప్రేమ, మంచితనము, కృప, మరియు దయలోనికి ఒక మచ్చుతునక మాత్రమే. దేవుని యొక్క ఈ వివరణ యేసుక్రీస్తు జన్మింపక ముందు చాలా సంవత్సరముల క్రీతం నమోదుచేయబడినది, కాని ఇప్పుడు యేసె తానుమన దేవుని యొక్క ప్రతి రూపమైయున్నాడు.

బైబిలులో ఇలా వ్రాయబడియున్నది **''ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునైయున్నాడు, పాపముల వియములో తనే శుద్ధికరణము చేసి, దేవదూతలకంటె ఎంత శ్రేష్టమైన నామము పొందెనో వారికంటె అంతశ్రేష్టుడై ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండెను''.**

బైబిలులో ఇలా కూడా వ్రాయబడియున్నది **''ఎలయనగా మనకు శిశువు పుట్టెను, మనకు కుమారుడు అనుగ్రహింపబడేను, ఆయన భుజముమీద రాజ్యబారము యుండును, ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధాన కర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును''.**

యేసుతానే చెప్పెను **''నన్ను చూచిన వాడు తండ్రిని చుచియున్నాడు''.** మనము ఆయనతో ఒక సన్నిహితమైన, వక్తిగతమైన నింబంధన కలిగి యుండులాగున ఆయన కచ్చితముగా ఎమి అయివున్నడో మరియు ఆయన మనకు ఎమి చేసినాడో దేవుడు మనము తెలిసికొనాలని కోరుచున్నాడు. అప్పుడు మనము ఆయన మనము ఏలాగు వుండాలిని కోరి సృష్టించినాడో ఆలాగు వుండగలము మరియు మన జీవితములు, ఇప్పుడు ఇక్కడ మరియు నిత్యత్వములో పూర్తిగా అనుభవించగలము.

యేసు ఇది కూడా చెప్పెను **''దాసుడు తమయజమానుడు చేయుదానిని ఎరుగడు గనుక ఇక మిమ్ములను ధాసులని పిలువక స్నేహితులని**

**పిలుచుచున్నను, ఎందుకనగా నేను నా తండ్రి వలన వినిన సంగుతలన్నిటిని మీకు తెలియజేసితిని''** ఇప్పుడు నీవు యేసుక్రీస్తుకి ఒక స్నేహితుడవు మరియు ఆయన పరలోకపు తండ్రి నుండి నేర్చుకున్నదంతయు నీవు కూడా ప్రతిది తెలుసు కోవాలని కోరుచున్నాడు.

ఇప్పుడు నీలో నివశిస్తున్న పరిశుద్ధత్మ దేవుడు నీకు తండ్రిని మరియు కుమారుడను నీవు వ్యక్తిగతముగా మరి సన్నిహితముగా తెలిసికొన వలసిన రీతిలో నీకు బయలు పరుస్తాడు. ఈ విధముగా వ్రాయబడినట్లు **''దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏమి సిద్ధపరచెనో అవి కంటికి కనపడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు. మనకైతే దేవుడు వాటిని తన ఆత్మ వలన బయలుపరచియున్నాడు, ఆ ఆత్మ అన్నిటిని దేవుని మర్మములను కూడా పరిశోధించుచున్నాడు. ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనిష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? అలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకేగాని మరి ఎవనికిని తెలియవు.''** దేవుని వాక్యములోని ఈ భాగము నుండి, మన యొక్క పకృతిపరమైన లేక బౌతికపరమైన ఇంద్రియములతో వ్యక్తిగతమైన దేవుని యొక్క జ్ఞానము పొందలెము గాని, పరిశుద్ధత్మ దేవుడు బయలుపరచుట ద్వారానే అని నేర్చుకున్నాము. దేవుడు మనకు సిద్ధపరచిన మరియు ఉచితముగా ఇచ్చిన అన్ని మంచి వాటికి తెలుసుకొనవలెనని కోరుచున్నాడు. అవును, దేవుడు మనము ఆయనను తెలిసికొనవలెనని మరియు ఆయన ఆశీర్వాదములు అన్ని పొందవలెనని కోరుచున్నాడు.

ఇలా వ్రాయబడియున్నది **''తన సొంత కుమారుడుని అనుగ్రహించుటకు వెనుక తీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతోపాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు''.**

ఇది కూడా వ్రాయబడియున్నది **''యథార్ధముగా ప్రవర్తించువారికి ఆయన యే మేలును చెయక మానడు''** మరియు **''శ్రేష్టమైన ప్రతి యివియు, సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును. ఆయన యందు ఏచంచలత్వమైనను గమనాగమనము వలన కలుగు ఏచాయయైనను లేదు''.**

కాబట్టి దేవుడు మనకు ఎప్పుడు మంచిదికావలనే కోరుచున్నాడు. మన పాపము, అనారోగ్యము, వ్యాది, భద మరియు సాతాను యొక్క అన్ని



కార్యముల నుండి విడిపించుటకు యేసుక్రీస్తు మన స్థానములో కొట్టబడ్డాడు, వేదన అనుభవించాడు మరియు చనిపోయాడు. దేవుడు మన పాపము మరియు శాపము నుండి విడిపించుటకు యేసుక్రీస్తు చిందించిన ప్రశస్తమైన రక్తము ద్వారా అనుగ్రహించిన మంచి బహుమతులు మరియు ఆశీర్వాదములు అనుభవించాలని మరియు పొందలని ఇప్పుడు కోరుచున్నాడు.

నీవు ఒప్పింపబడాలి ఎందుకంటె అవి నీకు దేవుని యొక్క చిత్తమై యున్నది. ఇప్పుడు **''ప్రియుడా, నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌక్యముగా ఉండవలెనని ప్రార్ధించుచున్నాను''.** యేసుక్రీస్తు ప్రతి ఒక్కరికి ఆయన ఈ లోకములో నడిచినపుడు మరియు జీవించినపుడు చూపినదే ఇప్పుడు బైబిలు స్పష్టముగా బోదిస్తుంది. బైబిలు మనకు చెబుతుంది. **''అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను''.**

**యేసుక్రీస్తు రోగులను స్వస్థపరిచెను, గుడ్డివారు చూచులాగున చేసెను మరియు ముగవారు మాట్లాడు లాగున చేసెను. ఆయన అపవిత్రాత్మలను వెళ్ళగొట్టెను, మరణించిన వారిని లేపెను, కుష్టురోగులను స్వస్థపరిచెను మరియు క్రుంటివారు నడుచులాగున చేసెను. రోగము లేక అస్వస్థత ఎంత విషమించినను, ఆయన యొద్దకు విశ్వాసముతో వచ్చిన ప్రతి వారిని ఆయన స్వస్థపరిచెను. ఆయన యందు నమ్మిక వుంచిన ప్రతి వారి పాపములను ఆయన క్షమించెను. ''అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను''.**

యేసుక్రీస్తు సజీవుడుగా ఉన్నాడు మరియు **''యేసుక్రీస్తు, నిన్న, నేడు, ఒక్కటె రీతిగా ఉన్నాడు''.** ఆయన 2000 సంవత్సరములకు పూర్వము చేసిన అద్భుతములు, ఈ రోజు కూడా ఆయన చేస్తున్నాడు. యేసు క్రీస్తు, ఆయన కలసిన ప్రతివారి అవసరతల యందు కనికరముతోను మరియు అనుకలంగా ప్రతిస్పందించాడు. వేల మందికి ఆహారము అవసరమైనప్పుడు ఆయన ప్రకృతి బాహ్యామైన రీతిలో అనుగ్రహించెను. ఇప్పటివరకు ఎవరు కూడా లేక ఎప్పటికి కూడా చూపలేని ప్రేమ మరియు బద్రత అనుగ్రహించెను. అదే యేసు క్రీస్తు యొక్క విధానం!

దేవుని పిల్లలముగా మనము ఏది మన పరలోకపు తండ్రి నుండి ఆశిస్తున్నమో, అది తెలుసుకొనుట చాలా ముఖ్యము. మన యెడల

ఆయనకు ఉన్న చిత్తము ఎప్పుడు మంచిదే. ఇలా వ్రాయబడియున్నది **''మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమును, అనుకులమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరిక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతన మగుటకవలన రూపాంతరము పొందుడి''.** దేవుని చిత్తము ఉత్తమమును, అనుకులమును, పూర్ణమునైనదిగా వివరించబడి యున్నది.

సాతానుడుగాని మరి ఎవరన్నగాని దేవుని వాక్యములో ఉన్నదానికంటె వేరేగా ఎమి చెప్పనియ్యవద్దు. మీ మనసు ఉజ్జీవము పొందుతుంది ఎప్పుడంటె **''విశ్వాసమునకు కర్తము దానిని కొనసాగించువాడునైన యేసు వైపుచూచుచు, మన యెదుట యుంచబడిన పందెములో ఒపికతో పరిగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్షపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కూడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు''.** ఎవరు ఎప్పుడు ఆయన యందు విశ్వముంచినరో ప్రతి ఒక్కరికి మంచిదే చెసినాడు. యేసు ఎప్పుడు పరలోకములో ఉన్న తన తండ్రి చిత్తమునే జరిగించినాడు.

దేవుని చిత్తము, నీవు ఆశీర్వాదింపబడుట మరియు నిజముగా సంతోషముగా యుండుట, మంచి ఆరోగ్యముతో, అన్ని విదములుగా అభివృద్ధి చెందుట, క్షమింపబడుట మరియు అపవాది కార్యమునుండి విముక్తి అని నీవు ఇప్పుడు తెలుసుకున్నావు. నీవు తెలిసికోగలగుటకు కారణము ఎమిటంటె దేవుని వాక్యము అలాగు చెబుతుంది మరియు యేసు, దేవుని యొక్క చిత్తమును భూమి మీద చూపించెను గనుక.

ఇప్పుడు అధ్యాయము మూడులో నీవు నెర్చుకున్న దాని బట్టి దేవునికి వందనములు చెల్లించుచు ప్రార్ధన ద్వారా దాన్ని గుర్తు తెచ్చుకోవటానికి మంచి సమయము.

ప్రీయ పరలోకపు తండ్రి,

మీరు ఎవరు అయ్యివుంటున్నారో మరియు ఎమి అయ్యివుంటున్నారో మరియు ఎలాగు అయ్యివుంటున్నారో మరియు మీరు మారని మార్పులేని వారు మరియు అబద్ధమాడనివారైనందుకు మీకు వందనములు. నిజమైన సంతోషము నా కొరకు మీ చిత్తమైనందుకు, మరియు ఎల్లప్పుడు నాకు మంచె కావాలని కోరుకున్నందుకు మరియు మీరు అలాగే అయివున్నందుకు మీకు వందనములు. మీరు అద్భుతకరుడై యున్నారు!



ప్రభువా, నన్ను సర్వ సత్యములోనికి నడిపిస్తు మరియు క్రీస్తును నాకు బయలుపరుస్తు మరియు నాకు మీరు సిద్దపరచిన దంతయు చూపిస్తున్న పరిశుద్ధాత్మకు వందనములు. దేవా, నేను నీ గురించి ప్రతి దినము తెలిసికోవాలని మరియు నా యొద్ద నుండి మీరు ఎ రహస్యము ఉంచుకొనందుకు మీకు వందనములు.

మీరు నన్ను ఒక స్నేహితునిగా తలంచి మరియు నేను మిమ్ములను చాలా సన్నిహితముగా మరియు వ్యక్తిగతముగా తెలిసికొనులగున మరియు దానిని బట్టి ఒక దగ్గర సంబంధము కలిగి యుండునట్లు మీరు నాతో ప్రతి ఒక్కటి పంచుకున్నందుకు మీకు వందనములు.

నాకు తెలుసు క్రీస్తులో నేను ఒక చిన్న శీశువునని, కాని నేను యేసు మీద నా కన్నులను కేంద్రికరించి ప్రభువులో నేను పెరిగి బలంగా ఉండాలని కోరుచున్నాను. నేను ప్రతి దినము నా క్రొత్త క్రైస్తవ జీవితమును జీవించుచుండగా మీరు నా కొరకు బద్రపరచిన అన్ని ఈవులను బట్టి నేను రేపబడుచున్నాను.

మీకు నేను ఎంత గొప్ప విలువ గలిగిన వాడనో నాకు బయలుపరుస్తున్నందుకు వందనములు. ఎవరుకూడా నాకు వెతిరెకముగా చెప్పటానికి నేను అనుమతించను. నేను దేవుని బిడ్డను మరియు మీదంతయు నేను స్వాస్థ్యముగా పొంది ఉన్నాను. నా అవసరతలన్ని మీరు తీరుస్తున్నారు. నాకు సమృద్ధిగా ఇచ్చారు, నేను వృద్ధి చెందుచున్నను, ఆరోగ్యముగా ఉన్నను మరియు నా ఆత్మ కూడా వృద్ధి చెందుచున్నది. ఇది అంతయు కూడా యేసు వలన మరియు నేను ఆయనతో పొర్చుకొనుటవలన మీ ప్రేమ నేను కలగన్నదాని కంటె మించి ఉన్నది.

యేసు ప్రభువా, మీరు ఈ లోకమును వచ్చి నెరవెర్చిన ప్రతిదియు నాకు మరియు నాలాంటి వారందరి కొరకైనందుకు మీకు వందనములు. అయ్యా, మీరు సేవ చేయించుకోవటానికి రాలేదు గాని సేవ చేయుటకు మరియు మిమ్ములను మీరు అర్పించుకోవటానికి వచ్చినందుకు మీకు వందనములు. నాకు మీరు అదే విధముగా చేస్తారని నేను తెలుసుకొనులాగున చెసినందుకు వందనములు. నేను మిమ్ములను పేమిస్తున్నాను!

యేసు నామములో ప్రార్థించుచున్నాను.

ఆమేన్!

# నిజమైన సంతోషము యేసు నీలో ఉండుట

## అధ్యాయము నాలుగు



నిజమైన సంతోషము యేసు నీలో ఉండుట! ఇప్పుడు నీలో నివసిస్తున్న యేసుక్రీస్తే నీ సర్వశ్వము మరియు నీవు నిజముగా సంతోషముగా ఉండుటకు కావలసిన ప్రతి ఒకటి.

నీవు యేసుని నీ రక్షకునిగా మరియు ప్రభువుగా విశ్వసించుటకు వచ్చావు. ఇప్పుడు నీవు నీ జీవితములో అన్ని భాగములలో ఆయనను ఎలా విశ్వసించాలో నేర్చుకుంటావు.

క్రీస్తు ఆయన సంపూర్ణతలో కనుగొనుటకు ఒక జీవిత కాలము తీసుకుంటుంది, కాని ఇక్కడ ఈ నాలుగోవ అధ్యాయములో యేసుక్రీస్తు యొక్క ఎన్నో మూలాధారమైన గుణములు కనుగొంటావు మరియు తద్వారా ఆయనలోని సంపూర్ణత కనుగొంటావు.

దేవుని యొక్క సంపూర్ణత అంతయు శరిరకముగా యేసులో నివశిస్తున్నడని మరియు ఆయన ముందే, నీవు సంపూర్ణుడిగా చేయబడతవనియు కనుగొంటావు. వేరే మాటలలో నీకు ఎకొదువ లేదు, నీకు కావలసినదంతయు నీలో నివశిస్తున్న యేసుక్రీస్తులోనే కనుగొనగలవు.



దేవుని వాక్యములో నుండి ఇది ఒక గొప్ప సత్యము. నీకు ఎప్పటికి కావలసినదంతయు మరియు ప్రతిదియు నీలో నివశిస్తున్నవాడి వలనని నీవు ఉహించగలవా.

**నిజమైన సంతోషము యేసు నీలో ఉండుటయే.....**

యేసుక్రీస్తు నీలో మరియు ఆయనలో నీవు నివశిస్తున్నారు. బైబిలు చెబుతుంది **''ఏలయనగా దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది. మరియు ఆయన యందు మీరును సంపూర్ణులై యున్నారు''.** వేరే మాటలలో, నీకు ఎకొదువ లేదు. ఇప్పుడు నీవు దేవుడు రూపించిన మరియు ఉండగోరినదంతయు అయిఉన్నవు.

ఈ పరిపూర్ణత యేసులో ఉన్నది, మరియు నీవు ఆయన యందు ఆయన నీ యందు ఉన్నాడు కాబట్టి నీకు ఎ కొదువ లేదు. నీకు కావలసిన ప్రతిదియు యేసుక్రీస్తు ద్వారా ఇవ్వబడినది. నీలో ఉన్న యేసే మహిమ యొక్క నిరీక్షణ.

బైబిలులోని భాగములో నుండి కొన్ని వచనములు ఇవ్వబడినవి. వాటిని చదివి మరియు ధ్యానించుట ద్వారా మీరు ఎంతగా ఆశీర్వదింపబడినారో అర్థము చేసుకోవడానికి సహాయపడుతుంది.

**''యెహోవా నా కాపరి నీకులేమి కలుగదు.**

**పచ్చికగల చోట్లను ఆయన నన్ను పరుండిజేయుచున్నాడు, శాంతికరమైన జలముల యొద్దకు నన్ను నడిపించుచున్నాడు.**

**నా ప్రాణమునకు ఆయన సేవదీర్చుచున్నాడు, తన నామమును బట్టి నీతి మార్గములలో నన్ను నడిపించుచున్నాడు. గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఎ అపయమునకు భయపడను, నీవు నాకు తోడైయుందువు నీ దుడ్డుకఱ్ఱయు నీ దండమును నన్ను ఆదరించును.**

**నా శత్రువుల యెదుట నీవు నాకు భోజనము సిద్ధపరచుదువు, నూనెతో నా తల అంటియున్నావు, నా గిన్నె నిండి పొర్లుచున్నది.**

**నేను బ్రదుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును, చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను''.**

యేసు ఇక్కడ ఒక కాపరిగా మరియు నీవు ఆయన గొఱ్ఱెలలో ఒక గొఱ్ఱెగా బయలుపరచబడినారు. ముందు అధ్యాయములో యేసు నిన్ను దేవుని బిడ్డగా చూపినాడు మరియు నీవు అయివున్నావు. అయినప్పటికిని, ఈ అధ్యాయములో యేసుక్రీస్తుతో మీ సంబంధము వేరే విధములుగా తిర్కించుకుందము.

దేవుని వాక్యములోని ఈ భాగమును మళ్ళిమళ్ళి చదవుడి మరియు మీ జీవితములో ఇది నిజముకావాలని పరిశుద్ధాత్మను అనుమతించండి. దేవుడు మీ అంతరంగములను ఆయన వాక్యము ద్వారా తాకాలని కోరుచున్నాడు. ఆయన తనను తాను నీ కొరకు వాస్తవము కావాలని కోరుచున్నాడు తద్వారా ఆయన నీవు ఊహించెదానికంటే నిన్ను ఆయన ప్రేమించాలని మరియు ఆశీర్వాదించాలని కోరుచున్నాడు.

**''ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించు మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది. మరియు ఆయన దృష్టికి కనపడని సృష్టము ఏదియు లేదు''**. దేవుని యొక్క వాక్యము మరియు ఆయన మంచితనము మరియు అందులో బయలుపరచబడిన ప్రేమను యోచించినపుడు, దేవుని ఆత్మ నిన్ను లోతుగా, నిన్ను మార్చి మరియు నీ హృదయము మరియు ఆత్మను విశాలపరుస్తాడు, మరియు యేసుని ప్రేమను ఇంకా ఎక్కువుగా అనుభవించులగున చేస్తాడు.

యేసు నీ కాపరి. ఆయన నిన్ను నడిపిస్తాడు మరియు నీకు దయచేస్తాడు మరియు ఆదరించి నిన్ను ఆశీర్వదిస్తాడు. నీకు లేమి కలుగదు. ఆయన నిన్ను జీవము యొక్క మార్గములో నడిపించె మంచి కాపరి అయివుంటున్నాడు మరియు నిన్ను అన్ని ఆపదల నుండి కాపాడుతాడు. నీవు బయపడుటకు మరియు చింతించుటకు కారణమే లేదు. మీ కాపరి మీ అన్ని అవసరతలు తీర్చి బద్రపరచి, మరియు మిమ్ములను శాంతి మరియు ఆనందములతో ఆశీర్వాదిస్తాడు.

**''నీ బుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవా యందు నమ్మికయుంచుము. నీ ప్రవర్తన అంతటి యందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీత్రోవలన సరాళము చేయును''**. నాయందు నీవు విశ్వాసముంచవద్దు. **''ఒకని యదుట సరియైనదిగా కనపడు మార్గముకలదు అయితే తుదకు అది మరణమునకు త్రోవ తీయును''**. యేసుని వెంబడించు. **''యేసు - నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు''**. ఆయన నిన్ను ఎన్నటికిని తప్పు త్రోవలో నడిపించడు.

**''ఆయన నిన్ను విడువడు, నిన్నెడబాయడు''**. **''నా తండ్రి చేతిలో నుండి యెవడును వాటిని అపహరింపలేడు''**. **''మరణమైనను, జీవమైనను**



**దేవమాతలైనను ప్రధానులనైనను మన ప్రభువైన యేసుక్రీస్తునందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాము''**.

నీవు యేసులో బద్రముగా ఉన్నావు, దేవుని వాక్యమైన బైబిలులో నుండి ఇక్కడ ఇవ్వబడిన భాగమును చదివి ధ్యానించండి.

**''మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశకుని నీడను విశ్రమించువాడు**

**- ఆయనే నాకు ఆశ్రయము నాకోట నేను నమ్ముకొను నా దేవుడని నేను యెహోవాను గురించి చెప్పుచున్నను. వేటకాని ఉరిలో నుండి ఆయన నిన్ను విడిపించును. నాశనకారమైన తెగులురాకుండా నిన్ను రక్షించును ఆయన తన రెక్కలతో నిన్ను కప్పును ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును ఆయన సత్యము కేడెమును డాలునై యున్నది.**

**రాత్రి వేళకలుగు భయముకైనను పగటివేళ ఎగురు బాణముకైనను చీకటిలో సంచరించు తెగులుకైనను మధ్యహామందు పాడుచేయు రోగముకైనను నీవు భయపడకుందువు.**

**నీ ప్రక్కను వేయి మంది పడినను నీ కుడి ప్రక్కను పదివేల మంది కూలినను అపాయము నీ యొద్దకు రాదు.**

**నీవు కన్నులార చూచుచుండగా భక్తిహీనులకు ప్రతిఫలము కలుగును.**

**- యెహోవా, నీవే నా అశ్రయము అని నీవు మహోన్నతుడైన దేవుని నీకు నివాస స్థలముగా చేసికొనియున్నావు.**

**నీకు అపాయమేమియురాదు ఏ తెగులును నీ గుడారమును సమీపించదు.**

**నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్ను గూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును.**

**నీ పాదములకు రాయి తగులకుండ వారు నిన్ను తమ చేతల మీద ఎత్తి పట్టుకొందురు.**

**నీవు సింహములను నాగు పాములను త్రొక్కెదవు కొదమ సింహములను భుజంగములను అణగ ద్రొక్కెదవు. అతడు నిన్ను ప్రేమించుచున్నాడు గనుక నేనతని తప్పించెదను అతడు నా నామము నెరిగినవాడు గనుక నెనతని ఘనపరిచెదను.**

**అతడు నాకు మొఱ్ఱపెట్టుగా నేనతనికి ఉత్తరమిచ్చెదను శ్రమలో నేనతనికి తోడై యుండెదను అతని విడిపించి అతని గొప్ప చేసెదను.**

**దీర్ఘాయువుచేత అతనిని తృప్తిపరచెదను నీ రక్షణ అతనికి చూపించెదను''.**

ఆయన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా మి సృష్టికర్తతో మీకున్న సంబంధము యొక్క బయలుపరచబడని ప్రశస్తమైన బాగమున్నవి. దేవుడు నిన్ను ఎంతగానో లక్ష్యముంచుతున్నాడు. ఈ మాటలు పదె పదె చదివి అవి ఎమి చెబుతున్నయో ఆలోచించి మరియు అవి నీకు దేవుని యొద్ద నుండి నీకు వ్యక్తిగతముగా వ్రాయబడియున్నదని నమ్ము. ఆయనను నమ్ము ప్రతి వారికి బైబిలు దేవుడు వ్రాయు ప్రేమలెఖయై యున్నది.

ఇప్పటి వరకు యేసులగా మిమ్ములను ఎవరు ప్రేమించలేదు. **''ఈ హేతువు చేత పరలోకమందును, భూమి మీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట నేను మోకాళ్ళుని మీరు అంతరంగా పురుషుని యందు శక్తి కలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసముద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయువలననియు, మీరు దేవుని సంపూర్ణతయందు పూర్ణులగునట్లుగా, ప్రేమయందు వేరుపారి స్థిరపడి సమస్త పరిశుద్ధులలతో కూడా దాని వెడల్పు, పొడుగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుకొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తన శక్తిగలవరు కావలెననియు ప్రార్థించుచున్నాను. మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగు వాటికంటెను, ఊహించువాటికంటెను అత్యధికముగా చేయశక్తగల దేవునికి, క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక. ఆమేన్!**

నీవు ఎన్నటికి దేవుని యొక్క ప్రేమ, ఆయన ఐశ్వర్యము, ఆయన దయ, ఆయన మంచి తనము, ఆయన కృప, ఆయన క్షమాపణ, ఆయన శక్తి, ఆయన శాంతిని తఱుగ గొట్టలేవు, అది నీ గ్రహింపునకు మించి ఉన్నది. దేవునికి కలిగిన దంతయు నీవి మరియు ఆయన వనరులు అంతయు లేనిది.

దేవుడు ఏమైయున్నడో మరియు దేవుడు కలిగినదంతయు, నీలో నివసిస్తున్న మరియు నీలో నివసిస్తున్న ఆయన యందు అనగా యేసులో చుట్టబడియున్నది. **''యేసుక్రీస్తు, నిన్నా నేడు ఒక రీతిగానే ఉన్నాడు''.** ఆయన సజీవముగా ఉన్నాడు మరియు ఆయన 2000 సంవత్సరములకు పూర్వము భూమి మీద నివసిస్తున్నప్పుడు ఆయన యందు నమ్మిక వుంచిన వారి యందు జరిగించిన దానిని నీ కొరకు చేస్తాడు.



యేసుక్రీస్తు పాపులను రక్షించుటకు లోకమునకు వచ్చెను. నశించిన దానిని వెదకి రక్షించుటకు ఆయన వచ్చెను **''అపవాది చేత పీడింపబడిన వారి నందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను''.** పాపము వలన మానవాళి మీద ఉంచబడిన శాపమును తిరగగొట్టుటకు మరియు దేవునితో మనము తిరిగి చేర్చబడుటకు మరియు సమాదనపరచబడుటకు ఆయన వచ్చెను. ఆయన మనకు నిత్యజీవము ఇవ్వుటకు వచ్చెను.

నిత్య జీవము ఎప్పటికి మటుకే కాదు గాని, అది ఇక్కడ మరియు ఇప్పుడు జీవితము యొక్క గుణము. పాపము వలన వచ్చు బంధకములలో అలాగే వుండుట లేక సాతాను యొక్క పన్నగములో మనము చిక్కుబడుట దేవుడు కొరటము లేదు. ఆయన రోగులను స్వస్థపరచినప్పుడు, పాపులను క్షమించినప్పుడు, దెయ్యములను వెళ్ళగొట్టినప్పుడు, ఆకలి గొన్నవారిని తృప్తి పరచినప్పుడు మరియు ఆయన యందు నమ్మిక యుంచిన వారి అవసరములు తిర్చినప్పుడు ఇదే యేసుక్రీస్తు స్పష్టము చేసెను. అదే ఆయన నీకు మరియు నాకు నేడు చేస్తున్నవి.

ఒక సందర్భములో, **''యేసు పేతురింటిలో ప్రవేశించి, జ్వరముతో పడివున్న అతని అత్తను చూచి, అమే చెయ్యి ముట్టగా జ్వరమామెను విడిచెను; అంతట ఆమే లేచి ఆయనకు ఉపచారము చేయసాగెను. సాయంకాంమైనప్పుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయన యొద్దకు తీసుకుని వచ్చిరి. ఆయన మాటల వలన దెయ్యములను వెళ్ళగొట్టి రోగులనెల్లను స్వస్థపరిచెను. అందువలన ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను బరించెనని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడినది నేరవేరెను''.**

యేసు జన్మింపక శత్బదములకు ముందు, ఇలా వ్రాయబడియున్నది:

''నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములను వహించెను అయినను మెత్తబడినవానిగాను దేవుని వలన బాధింపబడినవానిగాను శ్రమ నొందిన వానిగాను మనమతనిని ఎంచితిమి.

మన యత్రిక్రమక్రియలను బట్టి అతడు గాయపరచబడెను మన దోషములను బట్టి నలుగగొట్టబడెను మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థతకలుగుచున్నది. మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి మనలో ప్రతి వాడును తన కిష్టమైన త్రోవకులోలిగెను యెహోవా మన యందరి దోషమును అతని మీద మోపెను''.

యేసు సిలువ మీద చనిపోయిన సంవత్సరముల తరువాత, దేవుని వాక్యములో ఇలా వ్రాయబడియున్నది. **''మనము పాపము విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయనతానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి. మీరు గొఱ్ఱెలవలె దారి తప్పిపోతిరి గాని యిప్పుడు మీ ఆత్మల కాపరియు అధ్యక్షుడునైన ఆయన వైపునకు మళ్లియున్నాము''.**

ఆయన నీ పాపముల కొరకు బాధపడి చనిపోయాడని మరియు నీ అనారోగముల, నీ రోగములు మరియు నీ బాధలను బట్టి నీవు క్షమింపబడి స్వస్థపడులాగున యేసుక్రీస్తు నీ స్థానములో చనిపోయాడని నీవు అర్థము చేసుకొనుట చాల ముఖ్యము.

ఇలా కూడా వ్రాయబడియున్నది **''ప్రియుడా నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలో వర్ధిల్లుచు సౌఖ్యముగా ఉండవలెనని ప్రార్థించుచున్నాను''.**

దేవుడు నీ పాపములు క్షమించెను మరియు యేసు నొప్పి పొందుట, మరణము, సమాధిచేయబడుట మరియు ఆయన యొక్క పునర్థున్నము ద్వారా నీ శరీరమునకు ఆయన స్వస్థత అనుగ్రహించెను. నీవు ఆరోగ్యముతో జీవించుట, సాతాను మరియు పాపము యొక్క భాద నుండి విడుదల మరియు పాపము నుండి క్షమించబడుట మీరు యేసుక్రీస్తు ద్వారా పక్కు ఇవ్వబడి యున్నది మరియు అది మీకు ఇవ్వబడిన ఆధిఖ్యత.

సాతానుడు మీ యొద్ద నుండి దొంగలించుటకు, నిన్ను చంపుటకు మరియు నాశనము చేయుటకు వచ్చాడు, మరియు నీవు పాపములో, చెడ్డ తనములో, దురాలవాటులలో, అనారోగములో, భాదలో, రోగములో, పేదరికములో, లేమిలో, దూషనలో, అబద్ధములో, మరియు మానశిక, బౌతిక మరియు భాదవంతమైన ఆవేదనలో ఉండాలని మరియు నీ జీవితములో దేవుని యొక్క చిత్తమును దొంగలించాలని కోరుచున్నాడు.

నీ హృదయములో మరియు మనసులో దేవుడు నీ జీవితములో ఎమి కావలని కోరుచున్నడో అదే కావలని మరియు ఆయన చిత్తమును ఎల్లప్పుడు నీకు మించిదని నీవు నిశ్చయించుకోవాలి. దేవుడు నీ కొరకు ఎమి కోరుచున్నడో అదే నీవు కోరాలి మరియు అదే కారణాన్ని దేవుడు నీ కొరకు ఆశీస్తున్నాడు కాబట్టి అదే ఆశించండి మరియు పరిశుద్ధాత్మలో ఎకిబవించండి తద్వారా దేవుడు నీ జీవితములో తెవాలనుకున్నది జరుగును గాక.



దేవుని వాక్యమును ఉపయోగించి నీ జీవితములో సాతనుడిని ఎదిరించుట మరియు వాడి వాంచలు, పన్నగములను ఒడించి మరియు నీ జీవితములో వాడి చిత్తమునకు మరియు దేవుని చిత్తమునకు తేడా ఎరిగి నీ హృదయములో నిశ్చయించుకోవాలి.

ఇలా వ్రాయబడియున్నది **''కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదురించుడి, అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును. దేవుని యొద్దకు రండి, అప్పుడాయన మీ యొద్దకు వచ్చును''.**

దేవుడు నీ జీవితములోని అన్ని రంగములలో ఏమి కావాలని కోరుచున్నాడో అదే కావాలని కోరుకో. ఆయన బిడ్డగా దేవుడు నీ జీవితములో ఎమి చెస్తానని చెప్పాడో అది చేస్తాడాని నీవు నమ్మలి. నీ శరీరము మరియు ఆత్మ ఒక వెలతో కొనబడియున్నవి. కాబట్టి, నీ శరీరములో మరియు ఆత్మలో దేవుని ఆరోగ్యమును నీవు ఆపేక్షించి మరియు దీనికి తక్కువగా ఎమి నిశ్చయించుకోకూడదు.

ఇలా వ్రాయబడియున్నది **''మీ దేహము దేవుని వలన అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహములో దేవుని మహిమపరచుడి''.**

దేవుని యొక్క క్షమాపణ మరియు స్వస్థత శక్తి మీ శరీరములో మరియు ఆత్మలో కనపరచబడినప్పుడు, దేవుడు మహిమపరచబడుతాడు. యేసు పాపిని క్షమించినప్పుడు మరియు రోగులను స్వస్థపరచినప్పుడు దేవుడు మహిమ పరచబడుతాడు. సాతానుడు దేవుని యొక్క మహిమను మరియు ప్రజలను పాపము, వ్యాది, మరియు రోగము యొక్క బందకములో ఉంచి దొంగలించాలని కోరుచున్నాడు కాని సాతానుడు ఒడింపబడినాడు మరియు దేవుని యొక్క స్వస్థత శక్తి మరియు క్షమాపణ ఆయన వాక్యమందు దేవుడిని నమ్ము ప్రతి వారికి ఇంకా అందుబాటులో ఉంది.

స్వస్థత పొందుటకు, దేవుడు నీవు స్వస్థత పొందలని కోరుచున్నడని నీవు ఎరగాలి, అదే విధముగా నీవు ఎరిగియున్న విదముగానే దేవుడు నీవు క్షమింపబడాలని మరియు రక్షింపబడాలని కోరుచున్నాడు. ఆయన సృష్టించిన సమస్త జనులను ఆయన లక్షముంచుతాడు. ఆయన మీ ప్రతి అవసరతలను తీర్చాలని కోరుచున్నాడు. ఆయన యందు నమ్మిక యుంచిన వారిని మరియు ఆయనను స్వస్థపరచమని అడిగిన వారిని ఆయన ఎన్నడు

తృణీకరించలేదు మరియు ఎల్లప్పుడు చేయడు. క్షమాపణ మరియు స్వస్థత కొరకు ఆయన యందు నమ్మిక యుంచిన ప్రతి వారిని ఆయన క్షమించి స్వస్థపరిచెను మరియు నేటికి ఆయన చేస్తున్నాడు.

2000, సంవత్సరములకు పూర్వము యేసుక్రీస్తు ఈ లోకములో నడచి జరిగించిన తన పరిచర్య యొక్క కొన్ని ఘటనలు బైబిలులో నమోదుచేయబడిన ప్రకారము కొన్ని చదువుదాము.

**''ఆయన ఆ కొండ దిగి వచ్చినప్పుడు బహు జన సమూహములు ఆయనను వెంబడించెను. ఇదిగో కుష్ఠరోగి వచ్చి ఆయనకు మ్రొక్కి-ప్రభువా, నీ కిష్టమైతే నన్ను శుద్ధినిగా చేయగలవనెను. అందుకాయన చెయ్యి చాపి వాని ముట్టి - నా కిష్టమే, నీవు శుద్ధుడవుకమ్మని చెప్పగా తక్షణమే వాని కుష్ఠరోగము శద్ధుఆయెను''.**

ఈ మనుష్యుడు తనను యేసు స్వస్థపరచుట దేవుని చిత్తము అయి వున్నదో లేదో అని ప్రశ్నించెను. యేసు స్పష్టముగా సమాధానమిచ్చెను ''నా కిష్టమే''! ఇదే సమాధానము యేసు నేడు ఇస్తున్నాడు. ఎల్లప్పుడు స్వస్థపరచుట దేవుని చిత్తమై యున్నది.

**''వెంటనే ఆయన నాయీనను ఒక ఊరికి వెళ్ళుచుండగా, ఆయన శిష్యులును బహుజన సమూహమును ఆయనతో కూడా వెళ్ళిరి. ఆయన ఆ ఊరి గవిని యొద్దకు వచ్చినప్పుడు, చనిపోయిన ఒకడు వెలుపలికి మోసికొని పోబడుచుండెను; అతని తల్లికి అతడొక్కడే కుమారుడు, ఆమె విధవరాలు. ఆ ఊరి జనులు అనేకులు ఆమెతో కూడా ఉండిరి. ప్రభువు అమెను చూచి ఆమెయందు కనికరపడి - ఎడువద్దని ఆమెతో చెప్పి, దగ్గరకు వచ్చి పాడెను ముట్టగా మోయుచున్నవారు నిలిచిరి. ఆయన -చిన్నవాడా, లెమ్మని నీతో చెపుచున్నా ననగా, ఆ చనిపోయిన వాడు లేచి కూర్చుండి మాటలాడసాగెను, ఆయన అతనిని అతని తల్లికి అప్పగించెను''.**

యేసు ఎంత ప్రేమ మరియు కనికరము గలవాడంటే ఆయన చనిపోయిన వారిని కూడా మృతులలో నుండి లేపుతాడు.

**''ఆ దినమే సాయంకాలమైనప్పుడు ఆయన - అద్దరికి పోవుదమని వారితో చెప్పగా, వారు జనులను పంపివేసి, ఆయనను ఉన్న పాటున చిన్న దోనెలో తీసికొనిపోయిరి, ఆయన వెంబడి మరి కొన్ని దోనెలు వచ్చెను. అప్పుడు పెద్ద తూపాను రేగి ఆయన వున్న దోనెమిద అలలు కొట్టినందున దోనె నిండిపోయెను. ఆయన దోనె అమరమున ఆలగడమీద (తలవాల్చుకొని) నిద్రించుచుండెను వారామనను లెపి - బోదకుడా, మేము**



**నశించి పోవుచున్నాము, నీకు చింతలేదా? అని ఆయనతో అనిరి. అందుకాయన లేచి గాలిని గద్దించి - నిశ్శబ్దమై ఉరకుండుమని సముద్రముతో చెప్పగా, గాలి అణగి మిక్కిల నిమ్మళమాయెను''.**

అవును, గాలి మరియు నీళ్లు కూడా యేసునికి విధేయత చూపుతాయి.

**''వారు యెరికో పట్టణమునకు వచ్చిరి, ఆయన తన శిష్యులతో బహుజన సమూహములోను యెరికోనుండి బయలుదేరి వచ్చుచుండగా, తీమయి కుమారుడగు బర్తిమయి అను గ్రుడ్డి బిక్షగాడు త్రోవ ప్రక్కను కూర్చుండెను. ఈయన నిజరేయుడైన యేసు అనివాడు విని - దావీదు కుమారుడా యేసు, నన్ను కరుణింపమని మరియు ఎక్కువగా కేకలు వేసెను. అప్పుడు యేసు నిలిచి వానిని పిలువుడని చెప్పగా వారా గ్రుడ్డి వానిని పిలిచి - ధైర్యము తెచ్చుకొనుము, ఆయన నిన్ను పిలుచుచున్నాడు, లెమ్మని వానితో చెప్పిరి. అంతట వాడు బట్టను పారవేసి, దిగ్గున లేచి యేసు నొద్దకు వచ్చెను. యేసు - నేను నీ కేమి చేయగోరుచున్నవని, వానిని అడుగగా, ఆ గ్రుడ్డివాడు బోధకుడా, నాకు దృష్టి కలుగజెయమని ఆయనతో అనెను. అందుకు యేసు - నీవు వెళ్ళుము, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరిచెనని చెప్పెను. వెంటనే వాడు త్రోవను ఆయన వెంట చూపుపొంది వెళ్ళెను''.**

యేసు ఈ వ్యక్తి యొక్క విశ్వాసమును మెచ్చుకొనెను. అతడు నమ్మిక యుంచెను మరియు స్వస్థత పొందెను. ఇందు వలననే మేము దేవుని వాక్యమందు విశ్వాసము యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతున్నాము. **''విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అశాద్యము''** గుర్తుంచుకోండి. దేవుడు మనకు ఇది వరికే ప్రమాణము చేసిన దానిని మనము విశ్వసించుటయే, విశ్వాసమంటే. అది కేవలము ఆయన వాక్యము లోనికి ఆయనను తీసుకుని వెళ్ళటమే. ఇది దేవునిని ప్రీతిపరుస్తుంది.

అనేక మంది జనులు ఆయనను వెంబడించెను మరియు ఆయన చుట్టు గుంపుగూడి యుండెను.

**''ఆ సమయమున, ఇదిగో పంద్రెండు సంవత్సరముల నుండి రక్తస్రావ రోగముగల యొక్క స్త్రీ - నేను ఆయన పై వస్త్రము మాత్రము ముట్టితే బాగుపడుదునని తనలోతాను అనుకొని, ఆయన వెనుకకు వచ్చి ఆయన వస్త్రపు చెంగు ముట్టెను. యేసు వెనుకకు తిరిగి ఆమెను చూచి కుమారీ, ధైర్యముగా ఉండుము, నీ విశ్వాసము నిన్ను బాగుపరిచెనని చెప్పగా ఆ గడియనుండి ఆ స్త్రీ బాగుపడెను''.**

మరల డాక్టరులు చేయలేనిది ఆమె విశ్వాసమునకు బదులుగా యేసు చేసెను. నీవు కూడా విశ్వాసముంచవచ్చు మరియు స్వస్థత పొందవచ్చు.

దేవుని యొక్క వాక్యములో యేసు జరిగించిన అద్భుతములలో కొన్ని నమోదు చేయబడినవి.

**''యేసు చేసిన కార్యములు ఇంకను అనేకములు కలవు. వాటిలో ప్రతి దానిని వివరించి వ్రాసిన యెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైనను చాలదని నాకు తోచుచున్నది''.**

రక్షణ, దేవుని యొక్క ప్రణాళికలో, సమస్త మానవళి పాపము యొక్క ప్రభావమునుండి విడుదల మరియు వాటి నుండి రక్షింపబడుట ప్రజల అందరి కొరకు దేవుని యొక్క అశలైన ప్రణాళికలోనికి చేర్చబడుటె అయ్యివుంటున్నది.

దేవునిని హద్దులతో అడ్డుకోవద్దు. లిఖింపబడిన దేవుని యొక్క వాక్యము బైబిలును మరియు దేవుని యొక్క సజీవమైన వాక్యమునైన యేసు క్రీస్తుని నమ్ము. దేవునిని తెలిసికొనుట ద్వారా వచ్చెలాభలుఅన్నటిని స్వీకరించు, మరియు ఆయన నీ కొరకు చేసిన దానిని బట్టి ఆయనకు మహిమ చెల్లించు.

ఈ పుస్తకములోని తరువాతి అధ్యాయములో యేసుక్రీస్తు ద్వారా దేవుడు తిరిగి ఇచ్చెలాబాలు ఎ విధంగా పొందుకోవాలో మీకు నెర్పుతుంది. మీరు దేవుని యొక్క వాగ్దానము ఎ విధంగా పొందలి మరియు ఆయనను వ్యక్తిగతముగా తెలిసికొనుట ద్వారా వచ్చెలాబాలను అనుభపూర్వకంగా తెలుసుకుంటారు. అధ్యాయము నాలుగు ముగించుటకు ఇదే సరియైన స్థలము. మనము ఇప్పటి వరకు నేర్చుకున్న వాటి కొరకు దేవునికి కృతజ్ఞతాస్తుతులతో ప్రార్థన చేద్దము.

ప్రియమైన పరలోకపు తండ్రి,

యేసుక్రీస్తులో మీ సంపూర్ణత అంతయు నివసిస్తున్నందుకు మీకు వందనములు. ఆయనలో నేను సంపూర్ణుడుడై యున్నను. నాకు యేసు ఉన్నాడు కాబట్టి నేను ఇప్పుడు నిజమైన సంతోషము కలిగి వున్నను. నేను యేసులో ఉన్నను నాలో యేసు ఉన్నారు. నాకు యేసు ఉన్నాడు, యేసుకి నేను ఉన్నాను. మేము ఇప్పుడు మీతో కూడా ఒకటై యున్నాము.

ప్రభువా మీరు నాకాపరివైయున్నందుకు మీకు స్తోత్రము మరియు నాకు లేమి కలుగదు. మీరు నాలో ఎల్లప్పుడు ఉన్నందుకు మరియు మీరు నన్ను ఎన్నటికిని ఎడబాయరు కాబట్టి మీకు వందనములు. నన్ను



నడిపిస్తున్నందుకు మరియు నాన్ను కాపాడుతున్నందుకు మరియు నా ప్రతి అవసరత తీర్చుతున్నందుకు మీకు వందనములు. నన్ను నీతి మార్గములోనికి నడిపించినందుకు మరియు నేను ఇంకా ఎన్నటికిని బయపడనవసరము లేదు కాబట్టి లేక చాలించుటకు మరియు సందేహించుటకు అవసరము లేదు కాబట్టి మీకు వందనములు.

ప్రభువా, ఈ సృష్టిలో ఏదికూడా నన్ను మిమ్ముల నుండి వేరుచేయలేదు కాబట్టి మీకు వందనములు. నేను ఇప్పుడు మీ నీడలో నివసిస్తునందుకు ఏహానియు నా దగ్గరకు రాలేదు గనుక మరియు నిత్య జీవములో మీరు నన్ను తృప్తిపరస్తారు కాబట్టి మీకు వందనములు.

ప్రభువా, నా మీద రోగములకు మరియు వ్యాదులకు ఇంక ఎంత మాత్రము శక్తి లేదు గనుక మీకు వందనము సాతానుడను ఎదిరించినట్లు నేను ఇప్పుడు వారిని ఎదిరించగలను మరియు క్షమాపణ కొరకు నేను మీ యొద్దకు చేరినట్లు స్వస్థత కొరకు నేను ఎల్లప్పుడు మీ సమీపమునకు చేరుతాను ఎందుకంటె మీ వాక్య ప్రాకారము మీరు నా దగ్గరకు వస్తారు మరియు నన్ను కాపాడుతారు కాబట్టి. నా జీవితములో మీ వాక్యము సజీవముగా మరియు ఉత్సుకతతో ఉన్నందుకు వందనములు.

యేసు క్రీస్తు ఈ భూమిపై ఉన్నప్పుడు ఆయన ద్వారా ఆయనను నమ్ముకున్న వారికి నీవు చేసిన ప్రకారము నాకు కూడా యేసు ద్వారా ఈ ప్రార్థన చేసినప్పుడు మీరు చేస్తారనియు మరియు నేను యేసుక్రీస్తుని చూస్తున్నప్పుడు మిమ్ములను చూస్తున్ననని నాకు తెలియపరచినందుకు మీకు వందనములు.

ప్రియమైన ప్రభువా, నా జీవితములో నేను మిమ్ములను ఆటంకపరచను. మీరు ఎమై యున్నరో అది నేను తెలిసికొనగోరుచున్నాను. నేను ఎమి చూచినను లేక వినినను లేక ఆలోచించినను లేక అనుభవిస్తున్నను నేను మీ యొక్క వాక్యము పై నిలుస్తానని మరియు మీ మాటలను నేను నమ్ముచున్నాను. మీరు ఎన్నడు అబద్దమాడరనియు లేక నన్ను ఎ విధముగా మోసము చేయరనియు మరియు మీ వాక్యము సత్యమై యున్నాదని నేను ఎరుగురును. నేను ఇది వరకు ప్రేమించబడిన దానికంటె మీరు నన్ను ఇంకా ఎక్కువగా ప్రేమిస్తున్నారని నేను ఎరుగుదును మరియు నేను కూడా మిమ్ములను ప్రేమిస్తున్నాను.

యేసు నామములో ప్రార్తన చేయుచున్నాను. ఆమేన్!

# నిజమైన సంతోషము
# విజయముతో ప్రార్థన చేయుట

## అధ్యాయము అయిదు



నిజమైన సంతోషము విజయముతో ప్రార్థన చేయుట! ప్రపంచమంతటిలో లక్షలాది మంది ప్రజలు ప్రతి రోజు ప్రార్థన చేస్తారు, కాని చాలా తక్కువ శాతం మందికే జవాబు ఇవ్వబడుతుంది. ''దేవుళ్ళ'' యొక్క ఉన్నతి శక్తిని శాంతింప చేయటానికో లేక మతపరమైన ఆచారాలో లేక కట్టుబాటో లేక ఆనావాయితో కాదు నిజమైన ప్రార్థన అంటే. నిజమైన ప్రార్థన అంటే సృష్టికర్తతో, ఆయన కుమారుడైన, యేసు క్రీస్తు ద్వారా నేరుగా సంభాషించుటయే.

క్రైస్తవునిగా విజయము కొరకు దేవుని యొక్క వాక్య ప్రాకారము ప్రార్థించుట చాలా అవసరము. ఇదే దేవుని యొక్క పిల్లలముగా మనకు ఉన్న ఒక భాగ్యము.



ఎప్పుడన్న, ఎక్కడన్న, ఎ పరిస్థితిలోనైన, మనము ప్రార్థన చేయగలము మరియు పరలోకపు తండ్రి వినాలని మనము ఆశించవచ్చు, మరియు మన ప్రార్థనకు ఆయన తన వాక్యములో ఏమి వాగ్దానము చేసాడోదాని ప్రకారము జవాబు ఇవ్వాలని కోరవచ్చు.

ఈ అధ్యాయము మీరు మీ పరలోకపు తండ్రితో ఎ విధంగా సంభాషించాలి మరియు మీకు కావలసినదంతయు ఎ విధంగా పొందాలో నెర్పుతుంది.

**నిజమైన సంతోషము విజయముతో ప్రార్థించుట....**

నిజమైన ప్రార్థన మనసృష్టికర్తతో, ఆయన కుమారుడు, యేసు క్రీస్తు ద్వారా నేరుగా సంభాషించుటయే. అధ్యాయము ఒకటి చివరిలో ఉన్న ప్రార్థన మీరు ప్రార్థించినప్పుడు దేవునితో వ్యక్తిగత సంబంధము తిరిగి వచ్చింది. నీవు ఆయన బిడ్డ అయ్యావు మరియు ఆయన నీ పరలోకపు తండ్రి అయ్యాడు. నీవు ప్రార్థించిన ప్రార్థనలలో ఇదే చాలా ముఖ్యమైన ప్రార్థన.

దేవుని బిడ్డగా విజయము కొరకు ప్రార్థన చాలా ముఖ్య పాత్ర పోషిస్తుంది. మీ పరలోకపు తండ్రిని ఇంకా ఎక్కువ అన్యోనముగా తెలుసుకొనుటకు ప్రార్థనలో సమయము గడపాలి. ఆయనతో మీ వ్యక్తిగత సంబంధన్ని వృద్ధిపరచుకొనుటకు సంభాషణ చాలా ముఖ్యము.

దేవుడు ఆయనతో సంభాషించే బిడ్డలను ప్రేమిస్తాడు. మన భూసంబంధమైన తండ్రుల లాగకాక, ఆయన వినటానికి ఎమి పనిగలిగిలేడు, ఆయన వినటానికి సిద్ధముగా ఉన్నాడు. ప్రార్థన ఒక చిన్న బిడ్డ తన తండ్రితో మాట్లాడేలాగా వుండవచ్చు మరియు ఎ విషయమైన అయ్యివుండవచ్చు మరియు స్తుతి, కృతజ్ఞత మరియు మీ కొరకు మరియు ఇతరుల కొరకు విన్నపములు అయ్యివుండవచ్చు.

ప్రతి అధ్యాయము తరువాత ఉన్న ప్రార్థనలు చాలా వరకు స్తుతి మరియు కృతజ్ఞత కలిగి వున్నాయి. దేవుడు ఎవరు మరియు ఎమై ఉన్నాడో మరియు ఆయన నీ కొరకు మరియు నీ కొరకు మరియు సమస్త మానావళి కొరకు చేసిన దానికి నీ కృతజ్ఞతలు తెలిపావు. స్తుతి. దేవుడు ఆయన గురించి

నీకు బయలుపరచిన దానిని, మరియు ఆయన ఎమైయున్నడో దాని కొరకు వందనములు తిరిగి చెప్పుటయే.

స్తుతి, మరియు వందనములు చెల్లించుట, మీ ఆలోచనలు మరియు మీ అభినందనలు దేవునికి మాటల ద్వారా చెప్పుటయె. నీవు దేవునికి, స్తుతి మరియు వందనములు పాడవచ్చు. స్తుతి మరియు కృతజ్ఞత మీ పూర్తి శరీరము, మీ ఆత్మ మీ మనసు, మీ భావాలు ఇమిడింపచేస్తాయి. దేవునికి స్తుతులు కేకలు ద్వారా తెలియజేయవచ్చు. నీ ప్రభువు యందు నాట్యమాడవచ్చు. నీవు వాయిద్యములతో స్తుతి చెల్లించవచ్చు, నీవు చేతులు ఎత్తి ఆయనను స్తుతించవచ్చు లేక నిశ్చబ్దముగా ఆయనను స్తుతించవచ్చు మరియు వందనములు ఆయనకు తెలియజెయవచ్చు.

స్తుతి మరియు కృతజ్ఞత ఆయనకు మీ ప్రేమ మరియు రుణము తెలియ చేయుటకు మీ హృదయములో నుండి పొర్లుతాయి. ఆయనను స్తుతించుటకు ఒక కచ్చితమైన పద్ధతి లేక కొన్ని కచ్చితమైన మాటలు ఏమిలేవు. స్తుతి మరియు కృతజ్ఞత ఆయన పిల్లలుగా చాలవిభిన్నముగా ఉన్నది మరియు ఆయన తన యెడల మీ ప్రేమ మరియు మీ కృతజ్ఞత మీ నుండి యివ్వటానికి మరియు కనిపెట్టి ఉండుటకు చాల ఇష్టపడుతాడు.

బైబిలు చెబుతుంది **''కాబట్టి మనము ఆయన ద్వారా దేవునికి ఎల్లపుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామము ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదము''.**

బైబిలు చెబుతుంది **''అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము, ఏర్పించబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధజనము, దేవుని స్వాత్రమున ప్రజలునై యున్నారు''.**

బైబిలు చెబుతుంది **''ప్రతి విషయమందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తు నందు మీ విషయములో దేవుని చిత్తము''.**

ఇప్పటికీ మీకు దేవుని స్తుతించటానికి మరియు వందనములు చెల్లించటానికి చాలా ఉంది. స్తుతి మరియు కృతజ్ఞతా మీ స్వబావము అయ్యి



ఉండులాగున చేసుకొనుడి. రుణపడిన స్వభావము కలిగి వుండిడి. తద్వారా మీరు దేవునికి ఆయన పాత్రుడైన మహిమ చెల్లిచుటయేకాదు, మీ మనసులో మరియు ఆత్మలో సంతోషము పొంగుట మీరు కనుగొంటారు. ఆయనకు నీవు స్తుతి మరియు వందనములు చెల్లిస్తు వుంటె ఆయన నీ జీవితములో గొప్పకార్యములు చేస్తారు.

ఉదాహరణకు, యేసుక్రీస్తు ప్రతి వ్యక్తి యొక్క పాపము నిమిత్తము వెల చెల్లించుటకు చనిపోయెను, కాని ప్రతి ఒక్కరు రక్షింపబడలేదు. ఎందుకంటే, వారు ప్రభువు నామములో విశ్వాసముతో నీవు ప్రభువును అడిగినట్లు, వాళ్ళు రక్షించమని దేవునిని అడుగలేదు కాబట్టి. నిత్యజీవము ఒక ఉచితమైన బహుమానమైనప్పటికి, దేవుడు దీని కొరకు వెలచెల్లించినప్పటికిని, ప్రతి ఒక్కరు దాన్ని విశ్వాసములో స్వీకరించాలి, కాని చాలామంది చెయ్యరు.

అదే విధంగా, యేసుక్రీస్తు సమస్త మానవాళి యొక్క రోగములు, వ్యాదులు, బాధలను తన శరీరముపైన మోసికొని శ్రమ అనుభవించినప్పటికిని చాలా మంది స్వస్థత పొందరు ఎందుకంటే వారు యేసుని స్వస్థపరిచేవానిగా ఎవరు ప్రార్థన చేయ్యరు మరియు విశ్వాసముతో వారికి విడుదల రావాలని కొరుకోరు కాబట్టి. మనము ఇది వరకే మన పరలోకపు తండ్రి అయిన దేవుడు, మనలను ఆశీర్వాదించాలని, మనలను క్షమించాలని, స్వస్థపరచాలని, మన అవసరతలు తీర్చాలని మరియు మనలను విడిపించాలని మరియు మన జీవితములు నిర్దేశించాలని కోరుకుంటున్నడని మనము చర్చించాము, కాని ఇది అంతయు యదా విధిగా జరుగదు. ఇక్కడే దేవునిని ప్రార్థనలో అడుగుట చిత్రములోనికి వస్తుంది. దేవుడు మనకు వాగ్దానము చేసిన వాటిని పొందుట అనేది ప్రార్థనలో విశ్వాసముతో అడుగుటయే.

బైబిలు చెబుతుంది **''ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారంగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించుననుదియే. మనము ఏమి అడిగినను మన మనవి ఆలకించునని మనము ఎరిగిన యెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదము''.**

దేవుని చిత్తానుసారంగా అడుగుట అంటే ఆయా వాక్యానుసారంగా అడుగుటయే. ఇంకా ఎక్కువ కచ్చితముగా, అంటే, ఆయన వాగ్దానములు అనుశారంగా అడగుటయే.

దేవుని యొక్క చిత్తనుసారంగా మనము అడిగినప్పుడు, అంటే దేవుని వాక్యమునకు అనుకూలంగా. అప్పుడు దేవుడు తన వాక్యశారంగా జవాబు ఇస్తారు అన్న నిశ్చయము మనకు వుంటుంది. అందుకే మనకు తెలుసు మన ప్రార్థనలకు జవాబు వస్తుంది అని మరియు మనము ఎమి అడిగామో అది పొందుతమని తెలుసు. దేవుడు తన బిడ్డల ప్రార్థనలు జవాబు ఇవ్వటానికి ఇష్టపడుతాడు.

యేసు చెప్పెను **''అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును. ఆడుగు ప్రతి వాడును పొందును, వెదకువానికి దొరకును, ఆట్టు వానికి తీయబడును. మీలో ఏ మనుష్యుడైనను తన కుమారుడు తన్ను రొట్టెను అడిగిన యెడల వానికి రాతిని ఇచ్చునా? చేపను అడిగిన యెడల పాపుమును ఇయునా? మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచి యీవుల నియ్య నెరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగు వారికి అంతకంటే ఎంతో నిశ్చయముగా మంచి యివుల నిచ్చును''.**

ఆయన బిడ్డగా నీవు పరలోకపు తండ్రి యొద్దకు నిశ్చయముతో సమీపించవచ్చు మరియు నిశ్చయంతో సమీపించాలి. ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు ఏది మంచిదో అదే మీకు కావాలని కోరుతున్నాడు. ఆయన, తన కుమారుడు, యేసుక్రీస్తుని నీ స్థానములో చనిపోవుటకు దానిద్వారా నీతో ఆయన సంబంధము కలుగునట్లు చేసెనని గుర్తుంచుకో. మరియు దేవుని యొద్ద నీకు కావలసినదంతయు యున్నది. మరియు ప్రతి విధము అయ్యినటవి ఆయన యొద్ద లెక్కలేనన్ని వున్నవి అని నీవు తెలుసుకొనుట చాలా ముఖ్యము. దేవుని కేదియు కష్టసాద్యము కాదు. ఆయనను విశ్వసించు మరియు ప్రార్థనలో ఆయనకు దగ్గరగా చేర్చబడు.

ఒక సందర్భములో, సంవత్సరముల క్రితం, యేసుక్రీస్తు శిష్యులు ఆయనను ప్రార్థన చేయుట నేర్పమని కొరిరి. ఆయన ఈ విధంగా చెప్పాడు **''పరలోకమందున్న మా తండ్రి, నీ నామము పరిశుద్ధపరచబడుగాక, నీ**



**రాజ్యము ఎచ్చునుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేర్చుబడునట్లు భూమియందును నెరవేరునుగాక, మా అనుదిన ఆహారము నెడు మాకు దయచేయుము మా ఋణ స్థులను మేము క్షమించిన ప్రకారము మా ఋణములు క్షమించుము, మమ్మును శోధనలోకి తేక దుష్టుని నుండి మమ్మును తప్పింపుము, రాజ్యము, బలము, మహిమయు నావైయున్నావు. ఆమేన్!**

మనము యేసు నుండి దేవునికి మనకు ఏమి అవరమైయున్నదో తెలుసునని నేర్చుకున్నాము. మరియు మనము ఆయనను అడుగకముందే అందుకే మనము ఆయనను పరలోకమందున్న మా తండ్రి అని సంబోదిస్తాము. ఆయన మన తండ్రి మరియు స్నేహితుడు అయినప్పటికిని మరియు మనలను ప్రేమిస్తున్నపటికిని మనము ఇంకా ఆయనకు ఘనత, గౌరవము మరియు బయభక్తులు చూపించాలి ఎందుకంటే, అందుకు ఆయన పాత్రుడు.

మరియు మనము ఆయన రాజ్యము కొరకు మరియు ఆయన చిత్తము పరలోకమందు నెరవేర్చబడుచున్నట్లు భూమి మీద నెరవేరాలని ప్రార్థన చెయాలని యేసుద్వారా నేర్చుకున్నాము. మన జీవితములో ఆయన శాసనము, ఆయన ఎలుబడి, మరియు ఆయన ప్రభువైన యుండుటయే ఆయన రాజ్యము వేరొక మాటలలో భూమియందు మన జీవితములో పరలోకపు తండ్రి యొక్క శాసనము, ఎలుబడి మరియు ప్రభువైయుండుట పరలోకములో ఎ విధంగా జరుగుచున్నదో అలాగ జరగాలని మనము ప్రార్థన చేయుటయే. పరలోకములో మన కొరకు ఏమైతే జరుగుచున్నదో అదే మనకు భూమి మీద జరగాలని మనము ప్రార్తన చేయుటయే.

దేవుని చిత్తానుసారంగా ప్రార్థన చేయుటకు మరియు ఆయన మంచి ప్రీతికరమైన చిత్తమును తెలిసికొనుటకు ఇది ఒక గొప్ప సత్యమైయున్నది. భూమి మీద ఇక్కడ మన ప్రతి పరిస్థితిలో దేవుని యొక్క శాసనము మరియు ఏలుబడి కొరకు ఆయన ఇప్పుడు పరలోకములో చేస్తున్న విధంగానే గాక ఆయన చిత్తము పరలోకములో ఎ విధంగా జరుగుతుందో అలాగ భూమి మీద జరగాలని మనము ప్రార్థన చేస్తున్నాము.

ఉదాహరణకు, మీరు ఈ రోజు దిగులు లేక నిరాశతో ఉంటే, నీవు నీ పరలోకపు తండ్రికి ఆనందము మరియు ప్రోత్సహము కొరకు ప్రార్థన

చేయాలని మరియు అది నీ కొరకు ఆయన చిత్తమైయున్నదని తెలుసుకో ఎందుకంటే ఇదే నీ కొరకు పరలోకములో ఉంటుంది గనుక దిగులు మరియు నిరాశ పరలోకములో ఉండవు.

మరియు నీవు రోగములో లేక బాధలో ఉన్నావు. నీవు ఇక్కడ మరియు ఇప్పుడు బాగా ఉండాలని మరియు బాధ నుండి విడిపించబడాలని అది దేవుని చిత్తమని నీవు తెలుసుకుంటావు ఎందుకంటె రోగము మరియు బాధ పరలోకములో లేవు. కాబట్టి దేవుడు నిన్ను నీ బాధ నుండి మరియు రోగము నుండి స్వస్థపరచాలని నీవు నిశ్చయముతో ప్రార్థించగలవు.

యేసు మన ప్రతి అవసరతలు రోజు తీర్చగలడని నేర్పుతున్నాడు. మరియు దేవుడు తన ఐశ్వర్యములో మహిమలో యేసుక్రీస్తు ద్వారా ప్రతి అవసరత తీర్చగలడని నమ్మెచు ప్రార్థన చేయాలని కోరుచున్నాడు. మన అవసరత ఎమి అయినప్పటికిని, మనము ప్రార్థన చేసి దేవుడు మన ప్రతి ఒక్కరికి ప్రతిరోజు ఇస్తాడని నమ్మవచ్చు. గుర్తుంచుకోండి. **''యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు''.**

యేసు మనకు నేర్పాడు, మనము పాపము చేసినప్పుడు, మనము క్షమాపణ కొరకు ప్రార్థన చెయ్యాలి. ఎలా **''మన పాపములు మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడను నీతిమంతుడను గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును''** అని ఎరిగి మనము విమోచింపబడి మరియు దేవుని బిడ్డలమైనప్పటికిని మనము కొన్నిసార్లు పాపము చేస్తున్నాము.

మన పక్షమున పాపము చేసిన వారిని క్షమించాలని మరియు వారి కొరకు ప్రార్థన చెయలని నేర్చుకున్నాము. మనము అలాగు చెయ్యాలి, ఎందుకంటే వాళ్ళ యెడల మనము చేసిన పాపములను దేవుడు క్షమించాడు కాబట్టి.

మమ్ములను శోధనలోనికి తేక దుష్టుని నుండి తప్పించుము అని ప్రార్థన చెయ్యాలని యేసు నేర్పాడు. మనము పాపము వైపు శోదింపబడుతాము. సాతానుడు శోధించెవాడు మరియు మనము కొన్ని సార్లు మన హృదయపు కొరికలను బట్టి శోధింపబడుతాము. కాని శోధన పాపము కాదు. మనము శోధన వచ్చినప్పుడు పాపాన్ని ఎదిరించాలి మరియు దుష్టుని నుండి విడుదల కొరకు ప్రార్థన చెయ్యవచ్చు.



యేసు ఆయన శిష్యులకు చెప్పాడు **''మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలుకువగా ఉండి ప్రార్థన చేయుడి''.**

యేసుని గూర్చి ఇలా వ్రాయబడియున్నది **''మన ప్రధానయాజకుడు మన బలహీనతల యందు మనతో సహానుభావములేని వాడుకాడుగాని, సమస్త విషయములలోను మనవలనే శోధింపబడినను, ఆయన పాపము లెనివాడుగా ఉండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరెదను''.**

కాబట్టి మనము పాపము వైపునకు శోధింపబడినను, మనలను మనము శోధన మరియు శోధకుడవైన విజయుడైన యేసుక్రీస్తుతో పోల్చుకుంటాము మరియు నిశ్చయముతో మనము కృపాసానాన్ని సమీపిస్తాము ఎందుకంటె మన పరలోకపు తండ్రి మనకు కృప మరియు దయ ఆసమము అనుగ్రహించుటకు వేచియున్నాడు కాబట్టి

మనము మన పరలోకపు తండ్రి యొక్క రాజ్యమును మరియు శక్తి మరియు మహిమ ఎల్లప్పుడు ఉంటుందన్న సత్యమును మనము విశ్వాసిస్తున్నామని చెబుతు, ఆ ప్రార్థన మీద పాటమును ముగిస్తున్నాడు. మన ప్రార్థనలకు జవాబు దయచేయటానికి దేవుని యొక్క శాసనము ఎలుబడి, శక్తి మరియు మహిమ ఎల్లప్పుడు ఉన్నాయి. దేవుడు ఆయన బిడ్డలకు చేస్తానని వాగ్దానము చేసిన వాటిని నమ్ముచు ఆయన మన అవసరతలు తీర్చడనికి ఉంచిన పరలోకపు నిధులను విశ్వాసముతో ప్రార్థన ద్వారా పొందగలము.

యేసు చెప్పెను. **''అందుచేత ప్రార్థన చెయ్యునప్పుడు మీరు అడుగు చున్న వారునెల్లను పొందుచున్న మని నమ్ముడి''.**

ఇవి అర్థము చేసుకుని మరియు ఆచరణలో ఉంచుట చాలా ముఖ్యము. నీవు ప్రార్థన చేసినప్పుడు, అప్పుడే నీవు అడిగిన వాటిని పొందావని నీవు నమ్మలి. నీవు అడిగిన వాటిని చూచువరకు నిరీక్షించుచు, ఉండక విశ్వాసముతో నీ జవాబుని అంగీకరించు, దేవుడు జవాబు ఇచ్చాడని తెలుసుకో, అప్పుడు నీవు దానిని చూస్తావు.

చూచుట నమ్మిట కాదుగాని నమ్ముటయే చూచుట! యేసు తన శిష్యుడైన తోమతో చెప్పెను. **''నీవు నన్ను చూచినమ్మితివి, చూడక నమ్మిన వారు దన్యులని అతనితో చెప్పెను''** గుర్తుంచుకో **''విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్న వనుటకు రుజువునై యున్నది''** పరలోకపు తండ్రి మాటపై మనకు నిశ్చయముంది కాబట్టి, మనము నమ్మటానికి ఎమి చూడ నవసరము లేదు. ఇదే దేవునికి ఇష్టమైన విశ్వాసము **''విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టులైయుండుట అసాధ్యము''.**

గుర్తుంచుకోండి, దేవునితో మన సంబంధము ఆయన అధికారము మరియు ఆయన వాక్యము యొక్క సత్యత్వమును నమ్ముట పై ఆధారపడి ఉన్నది. దేవుడు కొన్ని సార్లు తన వాక్యము నుండి కొన్ని చెపుతాడు మరియు కొన్ని బయలుపరుస్తాడు. పరిస్థితులు ఎమైనప్పటికిని మనము ఎమి చూచినను, ఆలోచించినను మనము నమ్మితాము మరియు నడుచుకుంటాము. ఆయన వాక్యమును బట్టి దేవునిని అంగీకరిస్తాము, ఆయన వాగ్ధానము చేసిన దానిని పొందాలని, ముఖ్యముగా ప్రార్థన చేసినప్పుడు నమ్మతాము.

ప్రార్థన గురించి యేసు నుండి ఎచ్చిన మాటలు ఇక్కడ ఉన్నవి.

**''భూమి మీద మీరు ఎమి భందింతురో, అవి పరలోకమందు బందింపబడును. భూమి మీద మీరు వేటిని విప్పుదురో, అవి పరలోకమందును విప్పబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మరియు మీలో ఇద్దరు తాము వెడుకొను దేనిని గూర్చియైనను భూమి మీద ఎకిబవించిన యెడల అవి పరలోమందున్న నా తండ్రి వలన వారికి దొరకునని మీతో చెప్పుచున్నాను. ఏలయనగా ఇద్దరు ముగ్గురు నానామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యను ఉందునని చెప్పెను''.**

**''నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును, వాటికంటె మరి గొప్పవి అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నా నామమున దేనినడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమ పరచబడుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమీ అడిగినను దానిని చేతును''.**



**''నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల మీ కేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును''.**

**''మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీ కనుగ్రహించునట్లు మీరు వెళ్ళి ఫలించుటకును, మీ ఫలము నిలచియుండుటకును నేను మిమ్మును ఎర్పచుకొని నియమించితిని''.**

**''ఆ దినమున మీరు నన్ను దేని గూర్చియు అడుగరు, మీరు తండ్రిని నా పేరిట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఇది వరకు మీరు ఎమియు నా పెరిట అడుగలేదు, మీ సంతోషము పరిపూర్ణమగునట్లు, అడుగుడి మీకు దొరకును''.**

మన పరలోకపు తండ్రితో మనము సంబంధము కలిగి వున్నమంటె యేసుని బట్టే, మరియు దేవుడు మన ప్రార్థనలకు జవాబు యేసుని బట్టి ఇస్తున్నాడు. యేసే మనకు సమస్తమై యున్నాడు. ఆయన లేకుండా మనము శూన్యము. అందుకే మనము మన పరలోకపు తండ్రి యొద్దకు ప్రార్థన ద్వారా యేసుక్రీస్తు నామములో దగ్గరికి వస్తున్నాము. మనము యేసుక్రీస్తు నామములో అడిగినప్పుడు, అది యేసే తన తండ్రిని అడిగినట్లుగా ఉన్నది.

యేసు పైన తెల్పిన మాటలను బట్టి, మనమాయన పరలోకపు తండ్రియొదకు యేసు క్రీస్తు నామములో పూర్తి నాయకలలో సమీపించవచ్చు మరియు దేవుడు మన ప్రార్థనలకు జవాబు ఇస్తాడు. యేసుక్రీస్తు నామములో నీవు అడిగినప్పుడు వాటిని పొందినట్లు ఇంకా ఎక్కువ పొందినుట్ల ఎదురుచూడు. నీవు చూస్తున్న సమ్మస్త విశ్వమును శూన్యములో నుండి సృష్టించిన సృష్టికర్తను నీవు సహాయము చేయుటన కోరుచున్నావని నీవు గుర్తుంచుకో. ఆయన పలికెను మరియు అవి కలిగెను.

ఇలా వ్రాయబడియున్నది **''మనలో కర్యసాదకమైన తన శక్తి చొప్పున మనము అడుగు వాటికంటెను ఉహించిన వాటికంటెను ఆత్మదికముగా చేయ శక్తిగల దేవునికి, క్రీస్తు యేసు మూలముగా సంఘముతో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక''.**

నీవు ఇంక ఏ మాత్రము చింతించుటకు మరియు దేని విషయము గాభర పడనవసరము లేదు. ఇల వ్రాయబడియున్నది **''దేని గుర్చియు**

**చింతిపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపగముల చేత కృతజ్ఞతాపూర్వకముగ మీ విన్నపము దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసు క్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును''.** దేవుని యొక్క శంతి నీకు కొరువైయున్నప్పుడు, ప్రార్థించు మరియు నీ బారములన్నియు ప్రభువుపైన మోపు. విన్నపములు చెసెటప్పుడు వందనములు చెల్లించు. అప్పుడు శాంతి మీది అవుతుంది.

మీ క్రైస్తవ జీవితములో కొన్ని సమయములలో నీవు ఏమి చెయ్యలో నీకు తెలియదు, అప్పుడు దేవుని యొద్ద నుండి నీకు జ్ఞానము అవసరము. ఇలా వ్రాయబడియున్నది **''మీలో ఎవనికైనను జ్ఞానము కొదవుగా ఉన్న యెడల అతడు దేవుని అడుగవలెను అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక దరాళముగా దయచేయువాడు. అయితే అతడు ఏ మాత్రమును సందేహింపక విశ్వాసములో అడుగవలెను, సందేహించువాడు గాలి చేత రేపబడి యెగిరి పడు సముద్ర తరంగమును పోలియున్నాడును. అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై, తన సమస్త మార్గములయందు అస్థిరుడు గనుక ప్రభువు వలన తనకేమైనను దొరకునని తలంచుకొనరాదు''.** నీవు ఎప్పుడు జ్ఞానము కొరకు దేవునిని అడగవచ్చు, కాని ఆయన నీకు అవసరమైన జ్ఞానముతో నీకు జవాబు ఇస్తాడని నీవు ఎదురుచూడాలి.

ప్రార్థన దేవునితో మీ జీవపు తీగ. బైబిలు చెబుతుంది **''ప్రార్థన యందు నిలకడగా ఉండి కృతజ్ఞతగలవారై దాని యందు మెలకువగా ఉండుడి''. ''ప్రభువుకన్నులు నీతిమంతులమీదను, ఆయన చెవులు వారి ప్రార్థనలవైపును ఉన్నవి''.** రోజు ప్రార్థన చేయుట అలవాటు చేసుకొండి, రాజులో అనేకసార్లు ప్రార్థన చేయలాగున చూచుకొనండి. దేవునితో ప్రతి రోజు సమయము గడపటానికి ఒక నిర్బద్ధమైన స్థలము కనుగొనండి.

ఈ క్రింది ఇవ్వబడిన వచనములు యేసు యొక్క ప్రార్థన సమయము గురించి చెబుతాయి:

**''ఆయన ఆ జనసమూహములను పంపివేసి, ప్రార్థనచేయుటకు ఏకాంతముగా కొండ యెక్కిపొయి, సాయంకాలమైనప్పుడు ఒంటరిగా ఉండెను''.**



**''ఆయన పెందలకడనే లేచి ఇంకను చాల చీకటి యుండగానే బయలుదేరి, అరణ్య ప్రదేశమునకు వెళ్ళి, అక్కడ ప్రార్థన చేయుచుండెను''.**

**''ఆ దినముల యందు ఆయన ప్రార్థన చేయుటకు కొండ ఎక్కి, దేవుని ప్రార్థించుట యందు రాత్రి గడిపెను''.**

**''ఆయన ప్రార్తన చేయుటకు అరణ్యములోనికి వెళ్ళుచుండెను''.**

యేసుక్రీస్తు దేవునితో ప్రార్థనలో ఏకాంతముగా గడుపుటకు చాలా ప్రాముఖ్యత ఇచ్చాడు, మరియు మన మందరము కూడా దేవునితో సంబంధము కాపాడుకోటానికి ఇదే చెయ్యాలి.

ఇప్పుడే ప్రార్తనలో వందనములు చెబుదాము:

ప్రియమైన పరలోకపు తండ్రి,

మీరు ఏమై ఉన్నరో అందుకు మిమ్ములను స్తూతించాలని మరియు వందనములు తెలపాలని అనుకుంటున్నాను. నీవు ఎంతో గొప్ప వాడవు మరియు ఆశ్చర్యకరుడవు. నీ మంచితనము మరియు మహిమ కొరకు నిన్ను స్లాగించికొనుచున్నాను. యేసుక్రీస్తు నామమును బట్టి ప్రార్థనలో నేను నీ దగ్గరకు రావటానికి మీరు అనుమతించినందుకు మీకు కృతజ్ఞునుడను. నీ బిడ్డగా, నీకు మీ ప్రేమను బయలుపరచినందుకు మీకు స్తుతి చెల్లిస్తున్నాను.

మీ వాక్యము ద్వారా నన్ను మీ కృపాసానమునకు ఆహ్వానించినందుకు, తద్వారా నేను నా అవసరతలో మీ యొద్ద నుండి దయకనుగొనులగున చేసినందుకు మీకు వందనములు. నా ప్రార్థన వినుటకు మరియు జవాబు ఇవ్వటానికి మీరు సిద్దముగా ఉన్నందుకు వందనములు. యేసుక్రీస్తు నామమును బట్టి నేను నిశ్చయముతో మీ దగ్గరకు రాగలుగుతున్నందుకు వందనములు.

మీ బిడ్డలకు మంచి ఈవులను ఇవ్వలని మీరు ఇష్టపడుతున్నందుకు, మరియు నాకు ఏమి కావలో నేను అడుగకముందే మీకు తెలిసి యున్నందుకు స్తొత్రము. మీ వాక్యము ద్వారా మి చిత్తాని నాకు బయలుపరచి నందుకు దానిని బట్టి నేను ఎల్లప్పుడు మి చిత్తానుసారంగా ప్రార్థన చేయులాగున మరియు మీ యొద్ద నుండి జవాబు వస్తుంది అనే నిశ్చయము ఇచ్చినందుకు మీకు వందనములు.

పరలోకము ఎలాగో అలాగే భూమియందు నా యెడల మీ చిత్తము ఉన్నందుకు వందనములు. పరలోకపు తండ్రి ఇప్పుడే మీ రాజ్యము నాలోనికి వచ్చిన జీవితములో పరిపాలించుని నేను అడుగుతున్నను. నా పాపములు క్షమించినందుకు వందనములు మరియు నా యెడల పాపము చేసిన వారిని నేను క్షమించాలని కోరుచున్నాను.

యేసుక్రీస్తు ద్వారా మీ మహిమలో ఈ రోజు నా అవసరతలు అన్ని మీరే తర్చాలని నేను అడుగుచున్నాను. మీ వాక్యమును బట్టి నేను వర్ధిలుచున్నను. ఇంకా దైవికమైన ఆరోగ్యములో నేను వర్ధిల్లాలి అని అడుగుచున్నను. నాకు ప్రతి దినము మీరు సమృద్ధిగా దయచేసినందుకు మరియు నాకు చాలినంత వాడనైయున్నందుకు మరియు నేను దాని గురించి చింతించ నవసరము లేకుండా చేసినందుకు మీకు వందనములు.

ఈ రోజు యేసుక్రీస్తులో నా హృదయమును నా మనసును కాపాడుచు మరియు నా ఆలోచనలనన్నిటికిని మించిన మీ శాంతి కొరకు వందనములు. నా ప్రభువు, నా రక్షకుడు, నన్ను స్వస్థపరచువాడైన యేసుక్రీస్తు ద్వారా నేడు నేను జయించెవాడినిగా మరియు పాపమునకు మరియు రోగమునకు నా మీద అధికారము లేకుండా చేసినందుకు మీకు వందనములు.

మీ ఘనత కొరకు, మీ మహిమ కొరకు, మీ ప్రేమ కొరకు మరియు విశ్వాసము గలిగిన జీవితము జీవించటానికి గల జ్ఞానము మీరు నాకు ఇప్పుడే ఇవ్వాలని అడుగుచున్నాను. నన్ను సర్వ సత్యములోనికి నడిపించుచున్న పరిశుద్ధాత్మ కొరకు మీకు వందనములు. మీ చిత్తాన్ని జరిగించువాడిగా మరియు మీకు ప్రీతికరమైన జీవితము నేను జీవించులాగున మరియు నేను ఉండాలని మీరు కోరుకునే విధంగా ఉండుటకు నాకు బోధించు. నా ప్రార్థనలు విన్నందుకు మీకు వందనములు.

యేసు నామములో నేను ప్రార్థిస్తున్నాను.

ఆమేన్.

# నిజమైన సంతోషము ఆత్మలో జీవించుట

## అధ్యాయము ఆరు



నిజమైన సంతోషము ఆత్మలో జీవించుట! యేసుక్రీస్తుని మీ స్వంత రక్షకునిగా అంగీకరించినప్పుడే పరిశుద్ధాత్మ మీ జీవితముపై ప్రభావము కలిగి ఉంటాడు.

దేవుని యొక్క ఆత్మ చేత వెలిగింపబడిన నీవు పరిశుద్ధాత్మ వలన తిరిగి జన్మింపబడినావు. ఆయన నీలో నివశిస్తున్నడు మరియు నీ జీవితమును నడిపించాల మరియు నిర్ధిశించాలని కోరుచున్నాడు.

ప్రకృతిపరమైన గ్రహింపు మరియు ఆలోచనకు మించి నీవు ఎదగగలావు ఎందుకంటే పరిశుద్ధాత్మ ఇప్పుడు నీలో నివసిస్తున్నడు కాబట్టి. క్రీస్తులో నీవు తోందర పెట్టబడి మరియు సజీవముగా చేయబడినావు మరియు ఇప్పుడు అవకాశములకు అంతము లేదు.

నీవు ఊహించిన విధముగా నీ జీవితములో పరిశుద్ధాత్మ నిన్ను నడిపిస్తాడు మరియు నిర్దేశిస్తాడు నీ ఆత్మతో దేవుని ఆత్మ ఆయన బిడ్డవని

సాక్ష్యము పలికాడు మరియు ఇప్పుడు ఆయన ఆత్మచే నీవు ఆయనకు సహకారము అందించిన కొలది మరియు ఆయన నాయకత్వమును వెంబడించిన కొలది నిన్ను నడిపిస్తాడు.

**నిజమైన సంతోషము ఆత్మలో జీవించుట......**

యేసుక్రీస్తు, ఆయన సర్వమానావాళి కొరకు తన ప్రాణమును పెట్టి తిరిగి తండ్రి యొద్దకు పరలోకము చేర్చాబడతాడని తెలిసికొని, ఆయన నమ్మిన వారు మరియు ఆయనతో ఉన్న వారికి ఈ విధంగా చెప్పెను.

**‘‘నేను తండ్రిని వెడుకొందును, మీ యొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆధరణ కర్తను, అనగా సత్యస్వరూపి అగు ఆత్మను మీకు గనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు, మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడా నివసించి మీలో ఉండును. మిమ్మును అనాధలనుగా విడువను, మీ యొద్దకు వత్తును. కొంత కాలమైన తరువాత లోకము మరి నన్ను ఎన్నడును చూడదు’’.**

**‘‘నేను మీ యొద్ద ఉండగానే యి మాటలు మీతో చెప్పితిని. ఆదరణకర్త అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును. శాంతి మీకు కనుగ్రహించి వెళ్ళుచున్నాను, నా శాంతినే మీకు కనుగ్రహించుచున్నాను, లోకము ఇచ్చునట్లుగా నేను మీకు అనుగ్రహించుటలేదు, మీ హృదయమును కలవరపడనయమిడి, వెరవనియ్యకుడి’’.**

**‘‘తండ్రి యొద్ద నుండి మీ యొద్దకు నేను పంపబోవు ఆదరణకర్త అనగా తండ్రి యొద్ద నుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును. మీరు మోదట నుండి నా యొద్ద ఉన్నవారు గనుక మీరును సాక్ష్యమిత్తురు’’. ‘‘మీరు అభ్యంతరపడకుండవలెనని ఈ మాటలు మీతో చెప్పుచున్నాను’’.**

**‘‘అయితే నేను మీతో సత్యమును చెప్పుచున్నను, నేను వెళ్లిపోవుట వలన మీకు ప్రయోజనకరము, నేను వెళ్ళని యెడల ఆదరణకర్త మీ యొద్దకు**



**రాడు, నేను వెళ్ళిన యెడల ఆయనను మీ యొద్దకు పంపుదును’’. ‘‘అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును, ఆయన తనుతనుతాను ఏమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవించు బోవుసంగతులను మీకు తెలియజేయును’’.**

**‘‘ఆయన నా వాటిలోనివి తెలుసుకుని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపరచును. తండ్రికి కలిగిన వన్నియు నావి, అందుచేత ఆయన నా వాటిలోనివి తీసుకుని మీకు తెలియజేయునని నేను చెప్పితిని’’.**

యేసుక్రీస్తు ఆయన భూలోక శరీరములో తన శిష్యులతో కూడా మూడు సంవత్సరములు ఉండెను. మీరు ఆయన యొద్ద నుండి నేరుగా నేర్చుకున్నారు మరియు ఆయన వారి ప్రతి అవసరత తీర్చాడు. కావున, ఆయన వారిని ఆదరించాలని ప్రోత్సహించాలని మరియు ఆయన పరలోకములో తన తండ్రి యొద్దకు చేర్చబడినడని, మరియు దేవుడు వాళ్ళతో కూడా ఆయన ఉన్నట్టు ఇంకా ఉంటాడని వళ్ళకు నిశ్చయము కలిగించాలని కోరుచున్నాడు.

ఒక సత్య దేవుడు ఉన్నాడని, ముగ్గురు వ్యక్తులుగా కనపరచుకున్నరని వారే తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ అయ్యి ఉన్నారని, దేవుని వాక్యము, బైబిలు బోదిస్తుంది. వాక్యము బోధిస్తున్నట్లు తిత్వములో ఉన్న ప్రతి వ్యక్తిలో కూడా సరియైన సంబందము మనము పెంపొందించుకోవటం మరియు వాళ్ళను గుర్తించటం చాలా ముఖ్యము.

నీ సృష్టికర్తతో నీకు సంబంధము వుండటంలో గల అవసరతను నీకు చూపించి బడుతున్నపుడే అదే పరిశుద్ధాత్మతో నీ మోదటి కాలయిక. ఆత్మీయమైన వాటి వైపు నీ కన్నులు ఆయన తెరిచాడు. నీ పాపములో నీవు చినిపోయి ఉన్నపుడు నిన్ను తోందరపెట్టనివాడె ఆయనే. దేవుని యొద్దకు తిరిగి రావటానికి గల ఏకైక మార్గమైన యేసుక్రీస్తును ఆయన నీకు బయలుపరిచాడు.

నీవు యేసుక్రీస్తుని నీ సొంత రక్షకునిగా అంగీకరిస్తు ప్రార్థించినపుడు, నీవు తిరిగి జన్మించావు లేక ఆత్మాలో జన్మించావు. దేవుని యొక్క

ఆత్మీయమైన లేక దైవికమైన స్వభావమును నీవు స్వతంత్రించుకున్నవు మరియు ఆయనతో సంబంధాన్ని మొదలు పెట్టగలిగావు. ఆత్మీయమైన సత్మము వైపు ఇప్పుడు నీ జీవితపు మరియు నూతనమైన జీవితపు గమనములు కలిగియున్నవు.

ఈ కానరాని నూతన రాజ్యము ఆత్మీయ మరియు పరలోక సంబంధమైనది, సహజమైనది మరియు భూలోక సంబంధమైనది కాదు, మరియు పరిశుద్ధాత్మ ద్వారా దేవుని యొక్క ఆత్మచే తిరిగి జన్మించిన వారికి బయలుపరబడి యున్నది. ఒక సందర్భములో యేసు మతపరమైన వ్యక్తితో మాట్లాడుతున్నప్పుడు, ఆయన ఈలాగున చెప్పెను:

''అందుకు యేసు అతనితో - **ఒకడు కొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నానను. అందుకు నీకోదెము – ముసలివాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు? రెండవ మారు తల్లి గర్భమునందు ప్రవేశించి జన్మింపగలడా అని ఆయనను అడుగగా? యేసు ఇట్లనెను – ఒకడు నీటి మూలముగాను ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. శరీరమూలముగా జన్మించినది శరీరమును ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయునైయున్నది. మీరు కొత్తగా జన్మించవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశచర్యపడవద్దు. గాలి తన కిష్టమైనచోటను విసరును నీవు దానిశబ్దము విందువే గాని ఎక్కడ నుండి వచ్చెనో ఎక్కడికి పోవునో నీకు తెలియదు ఆత్మమూలముగా జన్మించిన ప్రతివాడును అలాగే యున్నడనెను''.**

ఈ రోజు కూడా, ఆత్మియమైన సత్యములను అర్ధము చేసికోలెని మతపరమైన వ్యక్తులతో ఈ లోకము నింపబడియున్నది. వారు గ్రహింపలేరు లేదా దేవుని యొక్క రాజ్యములోనికి ప్రవేశింపలేరు. వాళ్ళ మతపరమైన కార్యములు, ఆచారములు, మరియు మంచి కార్యములు వృదామ్. వారు యేసుక్రీస్తుని తమ స్వంత రక్షకునిగా అంగీకరించి తిరిగి దేవుని యొక్క ఆత్మతో జన్మించాలి.

ఎల్లప్పుడు యేసు తన గురించి చెప్పిన దానిని గుర్తుంచుకో.



**''నేనే మార్గమును, సత్యమును, జీవమునైయున్నను నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు''** యేసుక్రీస్తు ఒక్కడే దేవుని యొద్దకు మార్గము.

మతపరమైన ప్రజలకు నిన్ను అర్ధము చేసుకోవటానికి మరియు నీ క్రొత్త జీవితపు అలవాట్లు మరియు కొత్త జీవితాన్ని అర్ధము చేసుకోవటానికి చాల కష్టపడతారు మరియు నీవు వేరే ఎది కూడా ఎదురుచూడకూడదు.

బైబిలు చెబుతుంది: **''ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నది, అది ఆత్మానుభవముచేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింపజాలడు. ఆత్మ సంబంధియైన వాడు అన్నిటిని వివేచించునుగాని అతడెవడిచేతనైనను విమోచింపబడడు. ప్రభువు మనస్సును ఎరిగి భోదింపగవిడెవడు? మనమైతే క్రీస్తు మనస్సు కలిగినవారము''.**

ఎవరైతే యేసుక్రీస్తుని జీవితములో స్వంత రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించకుండా దేవుని యొక్క ఆత్మ లేకుండా తిరిగి జన్మించకుండా ఉంటారో, వారు నీవు ఆలోచించులాగ ఆలోచించాలని లేక నీవు మాట్లడునట్లుగా మాట్లాడాలని లేక నీకు కలిగిన దన్యతలు కలిగి వుండాలని ఎప్పుడు ఎదురుచూడవద్దు. నీ పూర్తి జీవితము మరియు ఆలోచన వారికి వెఱ్ఱితముగా కనపడవచ్చు.

మరియు నీవు వారి ఆలోచన పద్ధతికి, లేక వారి జీవితపు అలవాట్లులాగా లేక వస్తువులపై వారి తీర్పునకు నిన్ను నీవు సమర్పించుకోవద్దు. ఇప్పుడు నీవు యేసు యొక్క మనసు కలిగి వున్నవు మరియు పరిశుద్ధాత్మ నీవు దేవుని యొక్క రాజ్యపు షరతులు ప్రకారము తెలిసికొని జీవించుటకు నీకు సహాయపడుతాడు మరియు భోదిస్తాడు.

యేసు చెప్పిన ప్రకారము **''అయితే ఆయన, అనగా సత్య స్వరుపియగు ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును, ఆయన తనంట తానే యేమి బోదింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవించబోవు సంగతులను మీకు తెలియజేయును''** ఇలా వ్రాయబడియున్నది **''ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న**

**మనుష్యాత్మలకే గాని మనుష్యులలో ఎవనికి తెలియును? అలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు. దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్ద నుండి వచ్చు ఆత్మను పొందియున్నము''.**

విశ్వాసులు దేవుని యొక్క వాక్యములో పరిశుద్ధత్మపై సత్యమును వారికి బోధించబడులాగున ఆధారపడాలని నిర్దేశించబడినారు. ప్రజలపై కాదు. **''మిమ్మును మోసపరచువారిని బట్టి యిసంగతులు మీకు వ్రాసియున్నాను. అయితే ఆయన వలన మీరు పొందిన అభిషేకము మీలో నిలుచుచున్నది గనుక ఎవడును మీకు భోదింపనక్కరలేదు, ఆయన ఇచ్చిన అభిషేకము సత్యమే గాని అసత్యముకాదు, అది అన్నిటిని గూర్చి మీకు బోదించుచున్న ప్రకారముగాను, ఆయన మీకు భోదించిన ప్రకారముగాను ఆయనలో మీరు నిలుచుచున్నారు''.**

పరిశుద్ధాత్మ మీకు ఎల్లప్పుడు సత్యమును బోదిస్తాడు, సత్యమును మరియు మీ శత్రువు సాతాను యొక్క అబద్ధములను ఎలగు వేరుపరచాలో నెర్పిస్తాడు. నీవు ఎల్లప్పుడు దేవుని యొక్క ఆత్మపై నమ్మకముంచాలి నీ సొంత ఆలోచనలు లేక దేవుని యొక్క ఆత్మ లేని ఇతరులపై కాదు.

దేవుని యొక్క వాక్యము, బైబిలును వ్రాయుటలో పరిశుద్ధాత్మయే నిర్దిశించినాడు మరియు ఆయనకు దేవుని యొక్క ఆలోచనలు తెలుసు. ఆయన మన మనసులను సత్యమువైపు ఆయనను మనము అంగీకరించుకొలది మరియు ఆయనను పూర్తిగా విశ్వసించిన కొలది, ఆయన మన జీవితములోని ప్రతి సమయములో ఆయన నడిపింపునకు మరియు నిర్దెశనకు మనలను మనము ఎలాగు యేసుక్రీస్తుయందు మన నిత్యపు గమ్యములో విశ్వసించామో అలాగే విశ్వసించిన కొలది మనలను నడిపస్తాడు.

మనము పరిశుద్ధాత్మతో కూడా మన సంబంధమును అను దినము పెంపొందించుకొనులగున ప్రయత్నము చేయాలి, మన జ్ఞానముతో లేక బావావేశమువలన లేక భుద్ధితోకాదుగాని, మన ఆత్మ దేవుని ఆత్మతో ఆయన వాక్యమును చదువుతున్నప్పుడు, లేక ధ్యానము చేస్తున్నప్పుడు సంభాషించుట ద్వారానే, పరిశుద్ధాత్మతో సంబంధములో దేవుని వాక్యము ప్రాముఖ్యమైన మరియు గొప్ప భాగము పోషించాలి.



గుర్తుంచుకొండి. మీ శత్రువు సాతాను, ఒక మోసగాడు మరియు అతడు ప్రతిసారి నీకు వతిరేకముగా పనులు చేస్తుఉంటాడు. వాడు తన అబద్దములు నిజములాగా కనపడులాగా చేస్తాడు మరియు వాడి అబద్దములు గుర్తించుట సత్యమును ఎరుగుట ద్వారానే. పరిశుద్ధాత్మ మనలో ప్రేరేపించు సత్యము, దేవుని వాక్యమును మనము ఎరిగివుంటె, దుష్టుని నుండి వచ్చు అబద్ధములను మనము సత్యముతో దానిని పోల్చినప్పుడు వాటినీ విశర్జించవచ్చు.

కాబట్టి దేవుడు తన ఆత్మతో మనతో మాట్లాడుతున్నప్పుడు తన వాక్యమును ఎరిగి ఉండుట ఎంతో ముఖ్యము. పరిశుద్ధత్మ క్రీస్తుది ఎమై ఉన్నదో అది మనకు తెలియపరుస్తాడు మరియు తండ్రి దంతయు యేసుకి చెందుతుంది. కాబట్టి పరిశుద్ధాత్మ మన ఆత్మతో మాట్లాడుతున్నప్పుడు, ఆయన దేవుని యొక్క మనసు కలిగి మాట్లాడుతాడు అది దేవుని యొక్క వాక్యము, బైబిలుతో కచ్చితముగా సరిపోల్చబడియున్నది. ఆయన పలికిన మరియు ఆయన గురించి వ్రాయబడిన మాటలు ఒకేలాగున ఉన్నాయి.

పరిశుద్ధాత్మ దేవుడు మనలను ఒక వేళ వ్రాయబడిన వాక్యమునకు వెతిరేకముగా నడిపిస్తున్నాడు అని మనము ఒకవేళ అనుకుంటే, మనకు తెలుసు అది దేవుడు కాదు. మనలను దారితిప్పించడానికి పయత్నిస్తున్న అపవాది అయివుండవచ్చు, లేక మన భౌతికమైన జ్ఞానము, మన బావములు, లేక మన సహజమైన కొరికలు తమ మార్గము నేరవెర్చుకోవటానికి అయ్యివుండవచ్చు.

ఇలా వ్రాయబడియున్నది **''ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలము గలదై రెండంచులగల యెటువంటి ఖడగము కంటెను వాడిగా ఉండి, ప్రానాత్మలను కీళ్ళను ములుగును విభజించుమట్టుకు దూరబు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది''.**

ప్రతి పరిస్థితులలో, దేవుని యొక్క వాక్యము మన రక్షణయ్యై ఉన్నది **''నీ వాక్మయునా వాదములకు దీపమును నా త్రోవకు వెలుగైయున్నది''.**

దేవుని వాక్యము మనకు ఆయన మనసు, ఆయన మంచితనము, కచ్చితమైన చిత్తమును బయలుపరుస్తుంది మరియు నిర్దేరిస్తుంది. ఆయన

వాక్యము మన మనసులో, హృదయములో, బావములో మరియు కోరికలో ఆత్మీయమైనన వాటిని బౌతికమైన వాటి నుండి వేరుపర్చుతుంది.

అయినప్పటికిని, దేవుని యొక్క నడిపింపు పరిశుద్ధత్మా యొక్క నిర్దేశము మన అనుదిన జీవితములో పొందుటకు మన చిత్తన్ని ఆయన చిత్తముతో సంపూర్ణంగా లోబరుచుకోవాలి. దేవుడు మన జీవితములో కావలి అనుకునేదె మనము కావాలి అనుకోవాలి. దేవుడు మన జీవితములో ఎది కొరుకుంటున్నాడో అదే కోరుకోవాలి మరియు ఎ కారణంగా ఆయన అదికోరుతున్నడో అదే కారణము మనము కోరుకోవాలి. గడియ గడియకు పరిశుద్ధాత్మ నడిపింపును నీవు వెంబడిస్తున్న కొలది, దేవుని యొక్క సన్నిధిని మరియు ఆయన శాంతిని నువ్వు చూడవచ్చు, మరియు ఆయన తండ్రి తనాన్ని కూడా నీవు అనుభవించగలవు.

ఇలా వ్రాయబడియున్నది **''శరీరానుసారులు శరీర విషయముల మీద మనస్సు నుంతురు, శరీరానుసారమైన మనస్సు మరణము, ఆత్మానుసారమైన మనస్సు జయమును సమాధానమునై యున్నది''** మరియు **''దేవుని ఆత్మచేత ఎందురు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు''.**

ఆత్మ మన నుండి ఎమి కోరుతున్నదో దానిపై మన మనస్సు నిలిపి మరియు మన మనసులను పరిశుద్ధాత్మ మన మనసులను అదుపుచేయుటకు మరియు ఆదీన పరచుటకు మనము అనుమతించాలి. మన జీవితముల కొరకు దేవుని యొక్క చిత్తమును మనము శాళించలేము. మన ముందు ఆలోచనలు మరియు ప్రణాళికలను మనము దూరపరచి మన చిత్తమును ఆయన చిత్తమునకు తోచరచుకోవాలి.

తరువాత, మనము విధేయత చూపుటకు సిద్ధముగా ఉండాలి. దేవుడు మనకు దిశ మరియు వెలుగును వాటిని అనుసరిస్తాము అని అనుకోకపోతే ఇవ్వడు. అలా చేయుట వలన మన అవిదేయతకు మరొకటి చేర్చుకొనుటయే. మనము తన చిత్తమునకు విదేయత చూపుట కొరకు, ఆయన చిత్తము ఎమైనప్పటికిని నిజముగా దానిని కోరుకోవాలి.

మనము ఆయన బయలుపరచిన చిత్తమునకు విదేయత చూపుటలో ఎన్నికగలిగి వుంటే, ఆయన స్వరమును వినుటకు ఆటంకము



కలిగించుచున్నాము లేక అడ్డుకుంటున్నము మరియు పరిశుద్ధత్మ యొక్క నడిపింపును గ్రహింపలేకున్నాము. మన మంచి కొరకు మరియు దేవుని మహిమ కొరకు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు మరియు నిర్దేశన కొరకు ఎ పరిస్థితియైన మరియు అన్ని పరిస్థితులలో మనము సిద్ధముగా ఉండాలి. ఆ విధంగా చేయుట ద్వారా మనము మన పరలోకపు తండ్రిని ఏ ప్రశ్నలేకుండా నమ్ముచున్నమని చెబుతున్నము.

దీనికి అధనంగా, మనము పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును నమ్మలి. ఆయన మనతో ఉన్నడని మరియు నడిపిస్తున్నడని మనము నమ్మలి. మన పూర్తి హృదయములతో ఆయన పై ఆధారపడి మరియు ఉద్దేశపూర్వకంగా ఆయన ముఖము వైపు చూచుచు ఆయన మనకు సత్యమై ఉన్నాడని ఎదురుచూడాలి.

**''నీ స్వబుద్ధిని ఆదారము చేసికొనక నీ పూర్ణ హృదయముతో యెహోవయందు నమ్మిక యుంచుము నీ ప్రవర్తన అంతట యందు ఆయన ఆధికారమునకు ఒప్పుకొనుము అప్పుడు ఆయన నీత్రోవలను సరళము చేయును''**. ఇలా వ్రాయబడియున్నది. **''యెహోవాను నమ్ముకొనువాడు ధన్యుడు, యెహోవా వానికి ఆశ్రయముగా ఉండును. వాడు జలముల యొద్ద నాటబడిన చెట్టువలె నుండును; అది కాలువల ఓరను దాని వేల్లు తన్నును, వెట్ట కలిగినను దానికి బయపడదు, దాని ఆకు పచ్చగా నుండును, వర్షములేని సంవత్సరమున చింత నొందదు కాపుమానదు''.**

పరిశుద్ధాత్మ మనలను మనకు మంచిది కాని దిశలో మనలను నడిపిస్తున్నడని ఎప్పుడూ కూడా జాగ్రత్త కలిగి వుండ నవసరములేదు. ఆయన మనసులో శ్రేష్టమైన ఆలోచనలే ఆయన కలిగి వున్నాడు. ఆయనకు దేవుని యొక్క మనసు తెలుసు మరియు ఆది నుండి అంతము వరకు తెలుసు, మరియు ఆయన ఎప్పుడు పొరపాటు చెయ్యడు. ఆయనను పూర్తిగా నమ్మటము నేర్చుకో. ఈ నమ్మకము మరియు ఆధారపడుట ఒక్క పాటున పొందేది కాదు. అది మనము మళ్ళి మళ్ళి చేయుట ద్వారా నేర్చుకుంటాము. దేవుడు అవి అర్ధము చేసుకుంటాడు మరియు మనతో ఒర్పు కలిగి వున్నాడు.

అప్పుడప్పుడు దేవునితో మన నడకలో తొట్రిల్లుతాము, కాని ఆయన మనలను పడనీయడు, ముఖ్యముగా ఆయన మనము తన చిత్తము మరియు

ఆయన మార్గాములను తెలుసుకోవాలని కోరుకుంటున్నామని ఆయన ఎరిగినప్పుడు మరియు ఆయనను వెంబడించాలని కోరుతున్నప్పుడు మరియు ఆయన నామమునకు మహిమ తెస్తున్నప్పుడు దేవుడు మన తప్పిదములు ద్వారా మనము నేర్చుకోవాటానికి సహాయపడుతాడు తద్వారా మనము ఆయన స్వరమును మరియు మన భవిష్యత్ పరిస్థితులలో ఆయన నడిపింపును గుర్తించగలము.

మన బౌతికపరమైన జీవితములో మనము చిన్న పిల్లలగా మొదలు పెట్టినట్లు, ఆత్మీయ జీవితములో కూడా అలాగే చేస్తాము. దొగాడుటకు, తరువాత నిలువబడుటకు, తరువాత నడువుటకు నేర్చుకొనుటకు కొంత సమయము తీసుకుంటుంది. అదే విధముగా, ఆత్మలో నడవటానికి నేర్చుకొనుటకు మరియు క్రమ పద్ధతిలో చేయుటకు కొంత సమయము పడుతుంది.

ఆత్మలో నడువుట అంటె మనము దేవుని యెడల ఎ విధంగా ప్రీతికరమైన జీవితము కలిగి జీవిస్తామో అదే. ఆయన బిడ్డలముగా మనము ఏ విధంగా జీవిస్తే పరలోకపు తండ్రికి మహిమ తెగలుగుతామో మరియు ఇతరులకు యేసుక్రీస్తు యొక్క జీవితాన్ని బయలుపరచగలమో ఆ జీవితాన్నే జీవిస్తాము. ఇది ఆత్మలో గడియ గడియకు నడుచుట ద్వారానే నిరవేర్చబడుతుంది.

బైబిలు ఈ విధంగా చెబుతుంది **''ఆత్యానుసారంగా నడుచుకొనుట, అప్పుడు మీరు శరీరెచ్చను నెరవేర్చరు.'' ''కావున మీరు ప్రియులైన పిల్లలవలె దేవుని పొలినడుచుకొనుడి. క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరమళవాసనగా ఉండుటకు మనకొరకు తన్ను తాను దేవునికి అర్పణముగాను బలిగాను అర్పించుకొనెను, అలాగుననే మీరు కూడా ప్రేమ కలిగి నడుచుకొనుడి''.**

మనము ఇంక ఎ మాత్రమును పాపము యొక్క మరియు అపవాది యొక్క బంధకములలో ఉన్నప్పుడు జీవించిన ప్రకారము జీవించము. ఇలా వ్రాయబడియున్నది **''ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి, మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమును కాడిక్రింద చిక్కుకొనకుడి''.**

మనము పాపమునకు దాసులమై యుంటిమి, కాని ఇప్పుడు దేవుడు మనము జీవించాలనుకున్న జీవితన్ని జీవించుటకు విముక్తులమై



యున్నాము. యేసు జీవించిన లాగున మనము ఇప్పుడు జీవించగలము మరియు పరిశుద్ధాత్మ ఆయన జీవించిన విధన్నాని తెలుసుకొనుటకు సహాయపడుతాడు మరియు యేసులాగా జీవించుటకు మనకు శక్తి ఇస్తాడు.

బైబిలు ఇలాగు చెబుతుంది, **''క్రీస్తు యేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశతోను సిలువవేసియున్నారు. మనము ఆత్మ ననుసరించి జీవించువరమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందుము''.** మనము ఇంక ఏ మాత్రము మన పాపపు స్వభావము యొక్క ఇచ్ఛిలను బట్టి జయించము. ఆయనతో పాటు నడుస్తున్నప్పుడు పరిశుద్ధాత్మ యేసు యొక్క జీవితము గురించి మనకు బయలు పరుస్తాడు.

ఆత్మలో నడువుట మరియు ఆత్మతో కలిసినడువుట రెండు మనము గడియ గడియకు మనము అనుదినము చేసే నిర్ణయాలు పరిశుద్ధాత్మ ఎల్లప్పుడు మన జీవితము ద్వారా యేసు యొక్క జీవితాన్ని జయించాలని ప్రయత్నిస్తున్నాడు. యేసు యొక్క జీవితము అది ప్రేమ జీవితము. దేవుడు ప్రేమయై యున్నాడు మరియు యేసుక్రీస్తు యొక్క జీవితాన్ని వివరించటానికి ప్రేమ అనే పదము కంటే మంచి పదము లేదు.

**''అలాగే మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా క్రమ ధనముగా తన ప్రాణము నిచ్చుటకు వచ్చెను''** అదే విధముగా మనము దేవుని యొక్క ప్రేమ గలిగిన జీవితమును పరిశుద్ధాత్మ నడిపించి మరియు బయలుపరచుకొలది జీవించాలి.

దేవుని యొక్క ధర్మశాస్త్రము యేసుక్రీస్తు యొక్క మాటలలో ఇలా కూర్చబడినది **''నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణ బలముతోను, నీ పూర్ణవివేకముతోను, నీ పూర్ణ ఆత్మతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ. రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననునది రెండవ ఆజ్ఞా''** మరియు **''మనుష్యులు మీకేలాగు చెయవలెనని మీకు కొరుదురో అలాగు మీరును వారికి చేయుడి''.**

**''అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వీకము,**

అశానిగ్రహము. ఇట్టి వాటికి విరోధమైన నియమేదియు లేదు'' పరిశుద్ధాత్మ దేవుడు నీ జీవితములో కూడా ఆయనకు విధేయత మరియు నిన్ను నీవు అర్పించుకొనుట ద్వారా ఆత్మ ఫలాలు ఫలించులాగున చేస్తాడు.

**''బీదల పోషణ కొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమ లేని వాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు. ప్రేమ దీర్ఘకాలము సహించును, దయచూపించును. ప్రేమ మత్సరపడదు, ప్రేమ డంబముగా ప్రవర్తింపదు, అది ఉప్పొంగదు, అమర్యాదగా నడువదు, స్వప్రయోజనము విచారించుకొనదు, త్వరగా కోపపడదు, అపకారమును మనస్సులో ఉంచుకోనదు. దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికీ తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నీరిక్షించును. అన్నిటిని ఓర్చును. ప్రేమ శాశ్వతముండును''.**

**''ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది''.** కావున ఇప్పుడు మనము దేవునిని మరియు ఇతరులను మనలను మనము ప్రేమించిన లాగున ప్రేమిస్తాము. వేరేమాటలలో, ఆ పరిస్థితిలో యేసు ఏమి చేసివుంటడో అని తలంచి, పరిశుద్ధాత్మకు ప్రతి దానిలో విదేయత చూపుతు మరియు మన శరీరము మరియు భావములు ఏమైనప్పటికిని మనము అదే విధంగా చేస్తాము.

ఇతరులు ఆ పరిస్థితిలో నీకు ఏమి చెయ్యాలని నీవు కొరుకుంటావో అదే నీవు ఇతరుల వియములో చెయ్యాలి. నిన్ను నీవు ఏ విధంగా ఆదరించుకుంటావో అదే విధంగా ఇతరులను ఆధరించాలి.

ప్రతి దాంట్లో నిన్ను నీవు ముందు వుంచుకోనవసరములేదు ఎందుకంటే యేసు నీ జీవితములో వున్న శూన్యమును నింపాడు కాబట్టి. ఇప్పుడు నీవు అన్ని విషయములో దేవునిని మొదటిగా వుంచు మరియు ఇతరులను నీకు ముందుగా వుంచుకో. దేవుని వాక్యములో ఈ క్రింది ఇవ్వబడిన భాగమును చదువు, ధ్యానించు మరియు విధేయత చూపించు:

**''కావున క్రీస్తునందు ఏ హెచ్చరికయైనను, ప్రేమ వలన ఆధరణ యైనను, ఆత్మయందు ఏ సహవాసమైనను, ఏ దయరసమైనను,**



**వాత్సల్యమైనను, ఉన్న యెడల మీరు ఏక మనస్కులగునట్లుగా ఏకప్రేమకలిగి, యేక భావముగలవారుగా ఉండి, ఒక్క దాని యందే మనస్సుంచుచు నా సంతోషమును సంపూర్ణము చేయుడి.''** కక్షచేతనైనను వృధతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకని నొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు మీలో ప్రతివాడును తన సొంత కార్యములను మాత్రమేగాక యిరతుల కార్యములను కూడా చుడవలెను. క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను.

మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతనే పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్నవారిలోగాని, భూమిక్రింద ఉన్న వారిలోగాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువుని ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను''.

క్రింది ఇవ్వబడిన యేసుని మాటలు చదువు మరియు విధేయత చూపించు, నీవు ఆశీర్వదింపబడుతావు.

**''వినుచున్న మీతో నేను చెప్పునదేమనగా – మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును ద్వేషించువారికి మేలుచేయుడి, యిమ్మును శపించు వారిని దీవించుడి, మిమ్మును బాధించు వారి కొరకు ప్రార్థన చేయుడి. నిన్ను ఒక చెంప మీద కొట్టువాని వైపునకు రెండవ చెంపకూడా త్రిప్పుము. నీ పై బట్ట ఎత్తుకొని పోవానిని, నీ అంగీని కూడా ఎత్తికొని పోకుండా అడ్డగింపకుము.**

**నిన్ను అడుగు ప్రతి వానికిని ఇమ్ము: నీ సొత్తు ఎత్తుకొని పోవువాని వద్ద దాని మరల అడుగవద్దు. మనుష్యులు మీకేలాగు చేయవలెనని మీరు**

కోరుదురో ఆలాగు మీరును వారికి చేయుడి. మిమ్మును ప్రేమించువారినే మీరు ప్రేమించిన యెడల మీకేమి మెప్పుకలుగును? పాపులును తమ్మును ప్రేమించువారిని ప్రేమింతురు గదా. మీకు మేలు చేయువారికే మేలు చేసిన యెడల మీకేమి మెప్పుకలుగును? పాపులును అలాగే చేతురు గదా.

మీరు ఎవరియొద్ద మరల పుచ్చుకొనవలెనని నిరీక్షింతురో వారికే అప్పు ఇచ్చిన యెడల మీకేమి మెప్పుకలుగును? పాపులును తామిచ్చినంత మరల పుచ్చుకొనవలెనని పాపులకు అప్పు ఇచ్చెదరు గదా. మీరైతే ఎట్టి వారిని గుర్చియైనను నిరాశచేసికొనక మీ శత్రువులను ప్రేమించుడి, మేలు చేయుడి, అప్ప ఇయ్యుడి, అప్పుడు మీ ఫలము గొప్పదైయుండును, మీరు సర్వోన్నతుని కుమారులైయుందురు. ఆయన, కృతజ్ఞతలేనివారి యెడలను దుష్టుల యెడలను ఉపకారియైయున్నాడు.

కాబట్టి మీ తండ్రి కనికరముగలవాడై యున్నట్టు మీరును కనికరము గలవారై యుండుడి. తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు, నేరము మోపకుడి, అప్పుడు మీరు క్షమింపబడదురు. ఇయ్యుడి, అప్పుడు మికియ్యబడును, అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలుతురో ఆ కొలతలోనే మీకు మరల కొలువబడునని చెప్పెను''.

మన అనుదిన జీవితములో యేసును అనుకరించడానికి మరియు ఆయన భోధలను వెంబడించడానికి పరిశుద్ధత్మ దేవుడు మనలను నడపించును. పరిశుద్ధత్మకు విదేయత చూపించు, మరియు నీ జీవితములో ఆయన సన్నిది మరియు నిర్దేశకత ఇంకా ఎక్కువగా చుడగలవు తద్వారా నీవు పరలోకపు తండ్రి, యేసు మరియు పరిశుద్ధత్మ దేవునితో నిజమైన సన్నిహిత సంబంధం పెంపొందించుకోవచ్చు.

పరిశుద్ధాత్మ ఒక దైవికమైన వ్యక్తి, నీ కనులతో చూడలేని వ్యక్తి, కాని ఆయన చుడగలిగిన వారికంటె ఎక్కువ వాస్తవమైనవాడని గుర్తుంచుకో. ఆయనను. ఆయన నీ మీద బలవంతముగా మోపడు. ఆయన నీవు జీవితములో తన సన్నధిని యెడల నీవు ఉన్నతముగా ఉండాలి మరియు యేసుని నీకు తెలియపరచుటలో ఆయనను అనుమతించాలి.



దేవుని యెడల నీవు ఎలా జీవిస్తున్నవో చాలా ముఖ్యము. దేవుని వాక్యములోనుండి క్రింద ఇవ్వబడిన ఈ వాక్యము నీకు కొంత నడిపింపు మరియు పరిశుద్ధాత్మను దుఃఖపరచకుండులాగున సహాయము చేస్తుంది.

''వినువారికి మేలు కలుగునట్లు అవసరమును బట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భషయేదైనను మీ నోట రానియ్యకుడి. దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి, విమోచన దినమునకు ఆయన యందు మీరు ముద్రింపబడియున్నారు.

సమస్తమైన ద్వేషము, కోపము, కోధము, అల్లరి, దూషణ, సకలమైన దుష్టత్వము మీరు విసర్జించుడి. ఒకని యెడల ఒకడు దయకలిగి కరుణాహృదయులై క్రీస్తు అగు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరినొకరు క్షమించుడి''.

''కావున మీరు ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకొనుడి క్రీస్తు మిమ్మును ప్రేమించి, పరిమళవాశనగా ఉండుటకు మనకొరకు తన్నుతాను దేవునికి అర్పణముగాను బలిగాను అప్పగించుకొనెను; అలాగుననే మీరును ప్రేమ కలిగి నడుచుకొనుడి. మీలో జరత్వమే గాని. యే విధమైన అపవిత్రతయే గాని, లోభత్వమేగాని, వీటి పెరైనను ఎత్తకూడదు, ఇదే పరిశుద్ధులకు తగినది.

కృతజ్ఞతా వచనమే మీరు చ్చరింపవలెను గాని బూతులైనను, పోకిరిమాటలైనను, సరసోక్తులైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడై యున్న లోభియైనను క్రీస్తు యొక్కయు దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును. వ్యర్థమైన మాటల వలన ఎవడును మిమ్మును మోసపరచనియ్యకుడి; ఇట్టి క్రియల వలన దేవుని ఉగ్రత అవిదేయులైన వారి మీదికి వచ్చును గనుక మీరు అట్టివారిలో పాలివారై యుండకుడి.

మీరు పూర్వమందు చీకటియై యుంటిరి, ఇప్పుడైతే ప్రభువునందు ఏలుగై యున్నారు. వెలుగు ఫలము సమస్త విధములైన మంతనము, నీతి, సత్యమును వాటిలో కనబడుచున్నది. గనుక ప్రభువుకేది ప్రీతికరమైనదో దానిని పరిక్షించుచు, వెలుగు సబంధులవలె నడుచుకొనుడి. నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారై యుండక వాటిని ఖండించుడి''.

ఈ అధ్యాయములో పరిశుద్ధత్త ఎవరు మరియు ఆయనతో సన్నిహిత సంబంధము ఎ విధంగా పెంపొంధించుకోవాలి తద్వారా నిజమైన సంతోషము అనుభవించడం గురించి నేర్చుకొనుట ప్రారంభించాము. తరువాతి అధ్యాయములో, నీ జీవితములో పరిశుద్ధత్మ యొక్క ఇతర పరిచర్యల గురించి నేర్చుకుంటావు. ప్రార్థించె ముందు క్రింద ఇవ్వబడిన యేసుక్రీస్తు మాటలను చదవండి.

**''అటువలె మీరును అడుగుడి, మీ కియ్యబడును, వెదకుడి, మీకు దొరకును, తట్టుడీ, మీకు తీయబడును. అడుగు ప్రతి వానికియ్యబడును. వెదకువానికి దొరకును, తట్టు వానికి తీయబడునని మీతో చెప్పుచున్నను. మీలో తండ్రియైన వాడు తన కుమారుడు చేపనడిగితే చేపకు ప్రతిగా పాము నిచ్చునా? గుడ్డు నడిగితే తేలునిచ్చునా? కాబట్టి మీరు చెడ్డ వారైయుండియు, మీ పిల్లలకు మంచి యివులనియ్య ఎరిగియుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగు వారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను''.**

ఈ క్రింది ప్రార్తన మీరు పరిశుద్ధాత్మతో సంబంధములో పెరుగుటకు సహాయపడుతుంది.

ప్రియ పరలోకపు తండ్రి,

నన్ను మీ యొద్దకు పరిశుద్ధాత్మ ద్వారా చేర్చుకున్నందుకు మరియు నూతన జన్మ ద్వారా నిత్య జీవము అనే బహుమానము ఇచ్చినందుకు వందనములు. ఎవరు అడిగినను పరిశుద్ధాత్మను ఇస్తాను అని మీరు చేసిన వాగ్దానమునకు వందనములు. కాబట్టి ఇప్పుడే పరిశుద్ధాత్మ నా జీవితములోనికి వచ్చి నన్ను నడిపించాలని, నింపాలని మరియు నా జీవితపు ప్రతి స్థలములో ఆధీనపరచాలని, యేసుని నాకు బయలుపరచాలని మరియు మీ కొరకు ఎ విధంగా జీవించాలో చూపమని అడుగుతున్నాను.

మీ వాగ్దానమును మీరు నెరవేర్చిన దాన్ని బట్టి మరియు నా జీవితములో పరిశుద్ధాత్మ ఇప్పుడు ఉన్నందుకు మరియు యేసు నాకు ఇంకా ఎక్కువ వాస్తావమైనందుకు వందనములు. పరిశుద్ధాత్మ యెడల నేను సున్నితముగా ఉండుటకు మరియు ఆయనను దుఃఖపరచనీయకుండా



ఉండుటకు సహాయము చెయ్యండి. నా జీవితములో యేసు ఉన్నడని నేను అంగీకరిస్తున్నాను. నా జీవితములో ప్రతిదినము పరిశుద్ధాత్మ నన్ను సర్వసత్యములోనికి నడిపిస్తాడని మరియు యేసుని నాకు బయలుపర్సుతాడని నేను నమ్ముచున్నాను.

సత్యము యొక్క ఆత్మ మరియు క్రీస్తు యొక్క మనసు నాకు ఇప్పుడే ఉన్నందుకు మీకు వందనములు మరియు దానిని బట్టి నేను సత్యము మరియు అబద్ధము మధ్య తేడా గుర్తించి తీర్పుతీర్చగలుగుతున్నను. దేవా, ఆత్మను నేను ఎల్లప్పుడు మీ వాక్యమును బట్టి పరిక్షించి మీరు నడిపిస్తున్నరా లేక వేరే ఆత్మ నన్ను తప్పుదోవ పట్టిస్తున్నదా అని తెలిసికొనగలిగినందుకు వందనములు. నేను ఎల్లప్పుడు మీ చిత్తమును ఎరిగి దానిని చెయ్యాలి అనుకుంటున్నాను.

పరిశుద్ధాత్మ ద్వారా నా హృదయమంతట మీ ప్రేమ క్రుమ్మరింపబడి యునది మరియు దానిని బట్టి నేను మీ యెడల ప్రేమ కలిగిన జీవితము మరియు ఇతరుల యెడల జీవించగలుగుతున్నందుకు మీకు వందనములు తండ్రి, నాకు తెలుసు నేను యేసులో పూర్ణుడనని, కాబట్టి నేను మిమ్మును ముందర మరియు ఇతరులను నా ముందర ఉంచగలుగుతున్నాను.

నన్ను నేను పరిశుద్ధాత్మకు సమర్పించుకొని మరియు నా జీవితములో ఆత్మఫలములను ఫలింపబడుట ద్వారా నేను మీకు మహిమ నా ద్వారా తేవాలని మరియు నా జీవితమును బట్టి ఇతరులు లాభము పొందాలని ఆశపడుతున్నాను.

నా జీవితము మీ కొరకు ఉపయోగపడాలని కొరుతున్నాను ప్రభువా, మరియు మీ కొరకు ఉపయోగపడుటకు నన్ను మీరు ఏ విధంగా మలచుకోవడానికైనా నేను సిద్ధముగా ఉన్నాను మరియు నన్ను బలపరుస్తారని విశ్వసిస్తున్నాను.

యేసు నామములో ప్రార్థిస్తున్నాను,

ఆమేన్!

# నిజమైన సంతోషము దేవునితో భాగస్వాంయము

## అధ్యాయము ఏడు



నిజమైన సంతోషము దేవునితో భాగస్వాంయము! జీవిత అనుభవములలో మన సృష్టికర్తతో భాగస్వాంయములో జీవించుట. ఇదే దేవుని బిడ్డలముగా మన ఉన్నతమైన సంకల్పము మరియు సంపూర్ణ సాధ్యత.

జీవితములోని ఏ అనుభవము కూడా దేవునితో భాగస్వాంయములో జీవించుటతో పోల్చలేము. దేవుని ప్రణాళికలను నెరవేర్చుటకు మరియు మన జీవితము యొక్క ఉద్దేశములు మరియు ఇతరుల జీవితములతో మన అనుదిన పాత్ర కేవలము, మనకు ఆలోతైన ఆనందము మరియు నిజమైన సంతోషము తేవాలని.

దేవుని యొక్క సంబంధము మరియు భాగస్వాంయమునకు దూరముగా జీవించుట బట్టి జీవితము అర్ధము లేనిదియు మరియు శూన్యముగా ఉండినది కాని ఎప్పుడైతే యేసుని స్వీకరించి తిరిగి



జన్మించారో, మీరు దేవునితో భాగస్తులయ్యారు. ఆయనతో కూడా ఇప్పుడు ఆయన చేతిలో చెయ్యివేసి ప్రకృతిభాహ్యమైన జీవితము జీవించటానికి నీవు సిద్ధముగా ఉన్నావు.

శిష్యులు బయటకు వెళ్ళి ప్రతిచోట బోధించారు, మరియు ప్రభువు వారితో కూడా పనిచేసాడు మరియు ఆయన వాక్యమును సూచనలు ద్వారా స్థిరపరచి నెరవేర్చెను, మరియు ఆయన ఇప్పుడు నీతో పని చెయ్యాలని కోరుతున్నాడు.

**నిజమైన సంతోషము దేవునితో భాగస్వాంయము......**

ముందర అధ్యాయములో, నీ జీవితములో పరిశుద్ధాత్మ యొక్క కొన్ని పరిచర్యలు గురించి ముచ్చటించాము, ముఖ్యముగా అవి వ్యక్తిగత జీవితములో లోకముపైన, శరీరముపైన, మరియు దుష్టునిపైన విజయము కలిగి జీవించుట మరియు నీ జీవితములో ఆయన గడియగడియ నడిపింపు గురించి. క్రైస్తవ జీవితములో ముఖ్యమున భాగము పరిశుద్ధాత్మ యొక్క శక్తిని బట్టి బాగస్వాంయము కలిగి జీవించుట గురించి తెలుసుకొనులాగున ఇప్పుడు మనము చూద్దాము.

దేవునికి మరియు మానవునికి మధ్య జీవితము ఇలాగే వుండాలని కొరబడినవి. ఆయన ఉద్దేశములు భూమి మీద నెరవేర్చుటకు ప్రజలతో దేవుడు పనిచేయుట. గుర్తుంచుకొండి. అధ్యాయము ఒకటిలో

''ఆధాము మరియు హవ్వలు తమ సృష్టికర్తలో కాలసి ఎలినపుడు అద్భుతంగా ఆశీర్వదింపబడిన జీవితములు కలిగి వుండెను. సమస్త సృష్టి మీద వారికి దేవుడు అధికారము ఇచ్చి మరియు వారిని ఫలించమని, విస్తరించమని, భూమిని నింపమని మరియు యేలమని చెప్పెను. దేవుడు వారికి ప్రదానంగా సమస్తము మీద జవాబు దారి ఇచ్చాడు, జంతువులకు పేర్లు పెట్టుట వరకు కూడా''.

దేవుని బిడ్డలముగా మనకు ఇప్పుడు ఇంకా ఉన్నత పిలుపు మరియు ఉద్దేశము జరిగించుటకు ఇవ్వబడినది. యేసు మన స్థలములో చనిపోయి, విమోచించి మరియు తన ప్రశస్తమైన రక్తము ద్వారా మనలను తిరిగి తీసుకుని వచ్చాడు, ఇప్పుడు మనము ఇంక ఎంత మాత్రమును మన సొంతము కాదు కాని ఒక ఉన్నతమైన పరిశుద్ధమైన ఉద్దేశమును బట్టి

ఇతరులకు యేసుని గురించి తెలియజేయుటకే. ఇవి మనము మన జీవితములలో యేసు ఈ లోకములో ఉన్నప్పుడు ఎలాగు ఆయన జీవితాన్ని జీవించాడో దానినే మనము అనుమతించుటద్వారా. మానవాళి దేవునిని మెరుగులాగున చేయుట ప్రకృతి బాహ్యమైన కార్యము. అది పరిశుద్ధత్మా ద్వారా నెరవెర్చబడెను. యేసుక్రీస్తు ద్వారా పని చేసిన పరిశుద్ధత ఇప్పుడు మీ ద్వారా దేవునిని ప్రజలకు బయలుపరచాలని కోరుచున్నాడు.

యేసు పరలోకములో ఉన్న తన తండ్రి యొద్దకు తిరిగి వెళ్ళినప్పుడు, ఆయన తన శిష్యులకు ఒక ఆజ్ఞా ఇచ్చాడు, నేడు మనము కూడా దీనిలో ఉన్నము, అది సమస్త లోకమునకు వెళ్ళి ఆయన గూర్చి సువార్తను సమస్త ప్రజలకు ప్రతి చోట చెప్పాలి దాని ద్వారా విరు మనలాగా విశ్వసించి ఆయనను అంగీకరించి, రక్షింపబడునట్లుగా బైబిలు చెబుతుంది. ''ఎందుకనగా - **ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడేవడో వాడు రక్షింపబడును. వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వివిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండా వారెట్లు విందురు?''.**

దేవుని ప్రణాళికను బట్టి ఇతరులకు ఆయనను తెలియజేయుటలో నీవు ముఖ్యడవు. నీ భాగస్వాంయము ద్వారా దేవుడు యేసుక్రీస్తు గురించి సువార్త నీ చుట్టు వున్న ఇతరులకు తెలియజేయాలని కోరుచున్నాడు. ఇప్పుడు నీవు రక్షింపబడి యేసుని గురించి ఎరిగావు కాబట్టి, నీ జీవితము యొక్క ఉద్దేశము యేసు క్రీస్తు గురించి ఇతరులకు చెప్పి వారు తనను ఎరుగులగున చేయటమే.

దేవుని యొద్ద నుండి నీవు ఈ ఆశీర్వాదరములు అన్ని పొంది వాటిని నీవు ఎలగు పొందావో వాటిని ఇతరులకు పంచుకోక పోవటము నీ పక్షమున సరియైనదికాదు. యేసుక్రీస్తు ప్రతి ఒక్కరి పాపముల కొరకు చనిపొయాడు. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ సువార్తను తెలుసుకోవాలి. నీవు పొందిన ఈ అవకాశమును ఎవరికి తెలియజేయక వారు పాపములో చనిపొయి నిత్యము వరకు నరకములోనికి వెళ్ళడానికి వారిని అనుమతించకూడదు.

ఒక మనిషి ఇంకొకరి యెడల చుపించగలిగిన గొప్ప ప్రేమ, కార్యము ఎమిటంయే యేసుక్రీస్తు గురించిన సువార్తను వారికి చెప్పుట, దానిని బట్టి వారు కూడానమ్మి, అంగీకరించి దేవుని యొక్క నామమును బట్టి



రక్షింపబడునట్లు ప్రార్తన చేస్తారు. ఒకవేళ వాళ్ళు యేసు వాళ్ళపాపముల కొరకు వాళ్ళ స్థానములో చనిపొయాడని వారు వినక పోతేవారు ఆయనకు ప్రార్తన చేయలేరు మరియు ఆయన సృష్టికర్తయైన దేవుని యొద్దడు తిరిగిరావటానికి మార్గమని వాళ్ళకు తెలియదు.

నిన్ను ఇక్కడ ఈ భూలోకములో వదలి స్వర్గమునకు ఇంకా తీసుకుని వెళ్ళకపోవటానికి గల ముఖ్య కారణము నీవు ఇతరులకు యేసుని గురించి తెలియజేయాలని. దేవుడు ఇతరుల ద్వారా నీకు సువార్త తెచ్చారు మరియు ఆయన నీ విప్పుడు ఇతరుల యొద్దకు నీ ద్వారా సువార్తను తీసుకుని వెళ్ళలని కోరుతున్నాడు.

నీ ద్వారా ఇతరులకు సువార్త చేర్చబడుటలో దేవుని యొక్క ఉద్దేశము బయలుపరచబడునట్లు ఈ క్రింది ఇవ్వబడిన దేవుని వాక్యములోని బాగమును చదువు:

**''కాగా యెవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవిగతించెను, ఇదో క్రొత్త వయెను; సమస్తమును దేవుని వలననైనవి; ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచుకొని, ఆయన సమాధాన పరచు పరిచర్యను మీకు అనుగ్రహించెను. అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారి మీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను. కావున దేవుడు మీ ద్వారా వేడుకొనినట్లు మేము క్రీస్తుకు రాయభారులమై దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొను చున్నాము. ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను''.**

యేసుక్రీస్తు నీవు నూతన సృష్టి అని గుర్తు చేస్తు ఈ మాటలు మోదలు అయ్యాయి. నీ పాత జీవితము గతించెను. నీకు ఇప్పుడు నూతన జీవితము ఉంది, మరియు అది దేవుని యొద్ద నుండి ఇవ్వబడెను. ఆయన తనతో నిన్ను సమాధనపరచుకున్నడు. దేవుడు నిన్ను తిరిగి తేవటమేకాదు, ఆయన నిన్ను మార్చాడు తద్వారా నీవు ఆయనతో సహవాసము మరియు బాగస్వాంయము కలిగి వుంటావు.

దేవుడు నిన్ను సమాధానపరచుటేకాదు, మిగిలిన విశ్వాసులు అయిన మాతో కూడా సమాధాన పరచు పరిచర్య ఇచ్చాడు. ఇవి నువ్వు ఇతరుల పట్ల

జరిగించగలిగిన సేవ, వాళ్ళ మంచి కొరకు, యేసుక్రీస్తు పక్షమున ఆయన మహిమ కొరకు.

ఇప్పుడు నీవు యేసు యొక్క రాయభారివి, దేవుని యొక్క ప్రతినిధివి. ఇది దేవుడు నీకు ఇచ్చిన గొప్ప దన్యత మరియు దేవుడు నీమీద ఉంచిన శక్తి. ఎక్కడికి వెళ్ళినను, నశించుచున్న ఆత్మలకు మరియు తప్పిపొయిన వారికి నిరీక్షణ, సమాధానము మరియు జీవము యొక్క దూతవు. క్రీస్తు యొక్క రాయభారిగా, నీవు నెరవెర్చ వలసిన సమాధానపు పరిచర్యకు నీకు అన్నివున్నాయి. నువ్వు యేసు యొక్క నామములో వెళుతు, నీద్వారా దేవుడు ప్రకృతి బాహ్యమైన పని చెయ్యలని నువ్వు ఎదురుచూడవచ్చు. ఆయన అధికారము ఇప్పుడు నీది.

ఆయన నీకు సమాధానపరచు పరిచర్యయే కాదు, దేవుడు సమాధానపరుచు సందేశము కూడా నీకు ఇచ్చాడు. **''అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను''** ఇది నీవు ఇతరులకు చెప్పె సందేశమైయున్న దానిని బట్టి వారు దేవుని యొక్క మంచితనము గురించి తెలుసుకుంటారు. ఇది, కేవలము వారు సువార్త గురించి వినిన తరువాత వాళ్ళు తమ సృష్టికర్తతో కూడా సమాధానపడగలరు.

చాలా మంది ప్రజలకువారి పాపముల గురించి తెలుసు, అందుకే వాళ్ళు దేవుని యొద్ద నుండి పరిగెడుతున్నారు. కాని వాళ్ళు, దేవుడు క్రీస్తు ద్వారా వాళ్ళతో సమాధానపడెనెడని మరియు ఆయన వారి పాపములను వాళ్ళకు వెతిరేకముగా ఎన్నిక చేయడని వినలేదు. ప్రజలు ఈ అద్భుతమైన వార్తవినగానే వాళ్ళు దేవుని యొద్దకు తిరిగి రావాలని మరియు దేవుని బిడ్డలగా వాళ్ళ సరియైన స్థానము తీసుకువాలని కోరుతారు.

దేవుడు నిన్ను వాళ్ళకు చెప్పడానికి ఎర్పర్చుకున్నడని, మరియు క్రీస్తు వాళ్ళ స్థానములో వారి కొరకు సిలువలో చనిపోయడని మరియు వాళ్ళ శిక్షను అనుభవించాడని వాళ్ళు ఇంక ఎ మాత్రము వేదన అనుభవించ నవసరము లేదని వాళ్ళు తప్పక వినాలి. వాళ్ళ పాపము నిమిత్తము మరియు పాపము యొక్క దాస్యపు అంగడిలో నుండి నిన్ను కొనుటకు ఆయన చిందించిన ప్రశస్తమైన రక్తము గురించి వాళ్ళు వినాలి. వాళ్ళు ఎవరో వినని వ్యక్తి గురించి నమ్మకూడదు.



వాళ్ళు నా యొద్ద నుండి **''అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారి మీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధాన పరచుకొనుచు, ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను''** అని వినాలి.

వాళ్ళు నీ యొద్ద నుండి **''ఎందుకనగా మన మాన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను''** అని వినాలి.

వాళ్ళు నీ యొద్ద నుండి **''దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు''** అని వినాలి.

వాళ్ళు నీ యొద్ద నుండి **''ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్య జీవము''** అని వినాలి.

వాళ్ళు నీ యొద్ద నుండి **''మీరు విశ్వసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు: ఇది మీ వలన కలిగినది కాదు దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడవీలులేదు''** అని వినాలి.

వాళ్ళు నీ యొద్ద నుండి **''దేవుని కుమారుని అంగీకరించువాడు జీవము గలవాడు, దేవుని కుమారుని అంగీకరింపని వాడు జీవములేనివాడే''** అని వినాలి.,

వాళ్ళు నీ యొద్ద నుండి **''అదేమనగా – యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపినని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు''** అని వినాలి.

వాళ్ళు నీ యొద్ద నుండి **''యెహోవా సెలవిచ్చినట్లు సీయోను కొండమీదను యెరూషలేములోను తప్పించుకొనిన వారందురు, శేషించిన వారిలో యెహోవా పిలుచువారు కనబడుదురు. ఆ దినమున యెహోవా నామము బట్టి ప్రార్థన చేయు వారందరు రక్షింపబడుదురు''** అని వినాలి.

వాళ్ళు నీ యొద్ద నుండి **''తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టిన వారేగాని, రక్తము వలననైనను శరీరేచ్ఛవలననైనను మనుష్‌చ్ఛవలనైనను పుట్టిన వారుకారు''** అని వినాలి.

గుర్తుంచుకో, **''కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును''** కాబట్టి, దేవుని వాక్యము యొక్క సత్యము గురించి నీవు అనుదినము కలిసె ప్రతి వారికి వెళ్ళడపరచాలి. వాళ్ళ యేసు ఏ రీతిగా ఉన్నడో అని మరియు ఆయన వాళ్ళకొరకు ఎమి చేసాడో విన్నప్పుడు, వాళ్ళు దేవుని యొద్దకు పరిగెడుతారు మరియు ఆయన యొద్ద నుండి తమ పాపము నిమిత్తము దుష్టుని మోసమును బట్టి పరిగెత్తుటకు బదులు ఆయన ఇచ్చు నిత్య జీవము అను బహుమానమును హత్తుకుంటారు.

**''దేవుడు పక్షపాతికాడని నిజముగా గ్రహించి యున్నాము''** ఆయన నీకు ఏమి చేసాడో, నీ ద్వారా ఇతరులకు చెయ్యాలని కోరుతున్నడు. ఆయన నిన్ను ఈ భూమి మీద ఆయన వదలి పెట్టుడానికి గల ప్రధాన కారణము, నిన్ను రక్షించిన తరువాత, నీ ద్వారా ఆయన యేసుక్రీస్తు యొక్క సువార్తను ఇతరులతో పంచుకోవటానికి అనుమతించాలి. **''రోగులను స్వస్థపరచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్టురోగులను శుద్ధులను చేయుడి, దయ్యములను వెళ్ళగొట్టుడి, ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి''**.

ఇలా వ్రాయబడియున్నది: **''కనికరము చూపు తండ్రి, సమస్తమైన ఆదరణను అనుగ్రహించు దేవుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియునైన దేవుడు స్తుతింపబడునుగాక. దేవుడు మిమ్మును ఏ ఆదరణతో ఆదరించాడో, ఆ ఆదరణతో ఎట్టి శ్రమలలో ఉన్నవరినైనను, ఆధరించుటకు శక్తి గలవారయగునట్లు ఆయన మీ శ్రమ అంతటిలో మిమ్మును ఆదరించుచున్నారు''**.

దేవుని యొద్ద నుండి నీవు పొందిన దయ, కరుణ, శాంతి, ఆదరణ మరియు క్షమ ఇతరులకు నీద్వారా వెళ్ళాలి. ఇదే నీ జీవితములో దేవుని యొక్క ఉద్దేశము మరియు ప్రణాళిక, దేవుడు నీకు అనుగ్రహించిన



దంతయు నీ ద్వారా ఇతరులకు వెళ్ళళని, నీ జీవితములో నిజమైన సంతోషము ఇతరులకు నువ్వు నిజమైన సంతోషము ఇచ్చు సాధనముగా ఉన్నప్పుడు సాక్షాదారంగా ఉంటుంది.

ఆదియందు **''దేవుడు – మీరు ఫలించి అభివృద్ధి పొంది సముద్ర జలములలో నిండి యుండుడనియు, పక్షులు భూమి మీద విస్తరించు గాకనియు, వాటిని ఆశీర్వదించెను''** మరియు యేసు చెప్పాడు **''మీరు నన్ను ఎర్పరుచుకొనలేదు, మీరు నా పేరిట తండ్రిని యేమి అడుగుదురో అది మీకు ఆయన అనుగ్రహించునట్లు మీరు వెళ్ళి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని''**.

దేవుని ప్రణాళిక ఆయన బిడ్డలగా ఆయన ఆశీర్వాదములు పొంది, ఇతరులకు నీ ద్వారా వెళ్ళాలని అన్నదే. ఆయన యేసుక్రీస్తు జీవితము ద్వారా ఎమి జరిగించాడో, అదే నీ జీవితము ద్వారా జరిగించాలని కోరుతున్నాడు. నీవు విశ్వసించు సువార్తను గురించి ఇతరులకు ప్రకటించినప్పుడు, అప్పుడు వాళ్ళకూడా యేసుక్రీస్తుని నమ్మి తమ స్వంత రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరిస్తారు.

యేసుక్రీస్తు చెప్పెను **''నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నను గనుక నేను చేయు క్రియలు నా యందు విశ్వాసముంచువాడును చేయును. వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నానామమున దేని నడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమ పరచబడుటకై దానిని చేతును. నానామమున నన్నేమి అడిగినను నేను చేతును''**.

యేసు ఇది కూడా చెప్పెను **''నా యందు నిలిచియుండుడి,, మీ యందు నేనును నిలిచియుందును. తీగెద్రాక్షావల్లిలో నిలిచి యుంటే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో, ఆలాగే నా యందు నిలిచియుంటేగాని మీరును ఫలింపరు. ద్రాక్షావల్లిని నేను – తీగెలు మీరు. ఎవడు నా యందు నిలిచియుండునో నేను యెవని యందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును, నాకు వేరుగాయుండి మీరు ఏమి చేయలేరు''**.

మనకు కావలసిన శక్తి, ప్రేమ మరియ ధైర్యము అంత పరిశుద్ధాత్మ నుండి వస్తుంది, యేసులో మనము నిలిచి ఉన్నప్పుడు మరియు పరిశుద్ధాత్మ

మనలను బలపరచలని మరియు యేసుక్రీస్తు వారి జీవితము మన జీవితము ద్వారా జీవించాలని కోరుతున్నప్పుడు మన బలము మరియు శక్తి చేత యేసు క్రీస్తు కార్యములు మనము చెయ్యలేము. **''దాసుడు తన యజమానుడు చేయు దానిన ఇఎరుగడు గనుక ఇక మిమ్మును దాసులని పిలువక స్నేహితులని పిలుచుచున్నాను''** మనము ఆయన యందు నిలిచి యుండాలి.

యేసుక్రీస్తు తమ శిష్యుల కిచ్చిన చివరి ఆజ్ఞానలలో:

**''మరియు – మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధింపబడును. నమ్మిన వారి వలన ఈ సూచక క్రియలు కనబడును, ఎదనగా, నానామమున దయ్యములను వెళ్ళగొట్టుటకు, క్రొత్త భాషలు మాటలాడుదురు, పాములను ఎత్తి పట్టుకొందురు. మరణకరమైన దేదిత్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.**

**ఈలాగు ప్రభువైన యేసు వారితో మాటలాడిన తరువాత పరలోకమునకు చేర్చుకొనబడి, దేవుని కుడి పార్శ్వమున ఆసీనుడయ్యెను. వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహాకారుడైయుండి, వెనువెంట జరుగురుచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచుచుండెను. ఆమేన్''.**

యేసు వారిని ప్రతిఒక్కరికి ప్రతిచోట మరియు ఆయన పరలోకము నుండి ఆయన వాక్యమును స్థిరపరచిన విధానమంతయు చదువుటకు చాలా ఉత్సుకతో కూడుకుని యున్నది. క్రింద ఇవ్వబడిన వాక్యములో పరిశుద్ధాత్మ యొక్క పాత్ర మరియు క్రీస్తు యొక్క రాయబారులముగా ఆయన యొక్క అవసరత ఎంత వున్నదో తెలియజేస్తుంది.

**''అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరుషలేములోను, యుదయ సమరవు దేశములయందంటను భుదిగంతముల వరకును, నాకు శిష్యులై యుందురని వారితో చెప్పెను. ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను, అప్పుడు వారి కన్నులకు కనబడకుండా ఒక మేఘము ఆయనను కొనిపోయెను''.**



యేసుక్రీస్తు యొక్క మొదటి శిష్యులు ఆయన ఏమి చెయ్యమని చెప్పాడో కచ్చితముగా అదే చేశారు. వారు కనిపెట్టుచూ ప్రార్థన చేసిరి, మరియు దేవుడు ఆయన వాగ్దానము చేసినది కచ్చితముగా చేశాడు. దేవుని వాక్యములో నమోదు చేయబడినట్లు ఎలా జరిగిందో ఇక్కడ ఇవ్వబడియున్నది:

**''పెంతకొస్తను పండుగ దినము వచ్చినప్పుడు ఒక చోట కూడి యుండిరి. అప్పుడు వేగముగా వచ్చు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశమునుండి అకస్మాతుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను మరియు అగ్నిజ్వాలల వంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కనిక్కొని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండిన తరువాత ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించిన కొలది అన్యాభాషలతో మాటలాడసాగిరి. ఆకాలమున ఆకాశము క్రింద నుండు ప్రతి జనములో నుండి వచ్చిన భక్తిగల యూదులు యేరుషలేములో కాపురముండిరి.**

**ఈ శబ్దము కలుగగా జనులు గుంపులుగా కూడివచ్చి, ప్రతి మనుష్యుడు తన తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి. అంతట అందరు విభ్రాంతిలో ఆశ్చర్యపడి – ఇదిగో మాటలాడుచున్న వారందరు గలతీయులుకారా? మనలో ప్రతివాడు తాను పుట్టిన దేశ భాషతో వీరు మాటలాడుట మానము వినుచున్నమే ఇదేమి? పార్తీయులు మాదీయులు ఏలా మీయులు, యెసొ పొతీమియ మాడయ కప్ప దొకిమ, పొంతు ఆసియ ఫ్రుగియ సంపులయ ఐగుప్తు అను దేశములయందలివారు, కురేనే దగ్గర లిబయ ప్రాంతముల యందు కాపురమున్నవారు, రోమా నుండి పరవాసులుగా వచ్చినవారు, యూదులు, యుదమత ప్రవిష్టులు, క్రేతీయులు అరబీయులు మొదలైన మన మందరమును, వీరు మన బాషలతోదేవుని గొప్ప కార్యములు వివరించుట వినుచున్నమని చెప్పుకొనిరి''.**

యేసుక్రీస్తు గురించిన సువార్త సామాన్యమైన ప్రజలు పరిశుద్ధాత్మచే శక్తి పొంది సమస్త ప్రపంచమునకు ప్రకటించారు. వారు దేవుని యొక్క వాక్యమును మరియు యేసుక్రీస్తు గురించి ప్రకటించి మరియు సాక్ష్యమిచ్చినప్పుడు ఏమి జరిగిందో క్రింద ఇవ్వబడియున్నది:

**''ఇశ్రాయేలువారులారా, యీ మాటలు వినుడి. దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్యములను**

సూచకక్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తన వలన మెప్పు పొందిన వానిగా మీకు కనబరిచెను; ఇది మీరే ఎరుగుదురు. దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యద్ జ్ఞానమును అనుసరించి అప్పగింపబడిన యియనను మీరు దుష్టులచేత సిలువ వేయుంచి చంపితిరి. మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము గనుక. దేవుడు మరణ వేదనలు తోలగించి ఆయనను లేపెను''.

''ఈ యేసును దేవుడు లేపెను, దీనికి మే మందరము సాక్ష్యులము. కాగా ఆయన దేవుని కూడి పార్శ్వమునకు హెచ్చింపబడి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రివలన పొంది, మీరు చూచుచు వినుచున్న దీనిని కుమ్మరించి యున్నాడు''. ''మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇవి ఇశ్రాయలు వంశము తము గ్రుడిగా తెలిసికొనవలెనని చెప్పెను. వారు ఈ మాట విని హృదయములో నెంచ్చుకొని – సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా పేతురు మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నానమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు''.

''ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను. ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి – మీరు మూర్ఖులగు ఈతరము వారికి వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను. కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమున ఇంచుమించు మూడు వేలమంది చెర్చబడిరి. వీరు అపొస్తలుల బోధలమందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్ధన చేయుట యందును ఎడతెగక యుండిరి.

అప్పుడు ప్రతి వానికిని భయము కలిగెను మరియు అనేక మహత్కార్యములను సూచకక్రియలను అపొస్తలుల ద్వారా జరిగెను. విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగిన దంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియు గాక వారు తమ చరస్థిరస్తులను అమ్మి, అందరికిని వారి వారి అక్కంతకొలది పంచి పెట్టిరి. మరియు వారేకమనస్కులై ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంట్టిట రొట్టె విరుచుచు,



దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయపొందినవారై ఆనందముతోను నిష్కపటమైన హృదయములోను అహరము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను''.

ఇక్కడ మనము క్రైస్తవత్వము యొక్క మోదలు గురించి బైబిలు యొక్క వివరణ చదువుతున్నాము. వేలమందు యేసునందు విశ్వాసముంచి, బాప్తిస్మము పొంది, సంఘములో చెర్చబడినారు. ఈ ప్రజల జీవితములు ఎల్లప్పటికి మార్చబడినవి. సూచనలు, అద్భుతములు, మరియు సూచక్రియలు యేసు నామమున జరిగినవి మరియు ప్రతి ఒక్కరు విశ్వాసములో నింపబడిరి. పరిశుద్ధాత్మ ఇప్పుడు విశ్వాసుల ద్వారా పనిచెయుచుండెను, అదే ఆయన యేసు ద్వారా ఈ భూమిపైన జరిగించినాడు మరియు అది కొనసాగుతుంది.

''పగలు మూడు గంటలకు ప్రార్థన కాలమున పేతురును యోహాను దేవాలయమునకు ఎక్కి వెళ్ళుచుండగా, పుట్టినవి మోదలుకొని కుంటివాడైన యొక మనుష్యుడు మోసికొని పొబడుచుండును. వాడు దేవాలయములోనికి వెళ్ళువారిని బిక్షమడగుటకు కొందరు ప్రతి దినము వానిని శృంగారమను దేవాలయపు ద్వారమునొద్ద ఉంచుచు వచ్చిరి. పేతురును యోహానునుదేవాలయములో ప్రవేశింపబోవునప్పుడు వాడు చూచి భిక్షకుడుగాగా పేతురును యోహానును వానిని తేరి చూచి మాతట్టు చూడమనిరి. వాడు వారి యొద్ద ఏమైన దొరకునని కానిపెట్టుచు వారి యందు లక్ష్యముంచెను.

అంతట పేతురు – వెండి బంగారములు నా యొద్ద లేవుగాని నాకు కలిగినదే నికిచ్చుచున్నాను, నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుమని చెప్పి వాని కూడి చెయ్యి పట్టుకొని లేవనెత్తెను, వెంటనే వాని పాదములును చీలమండలును బలము పొందెను. వాడు దిగ్గున లేచి నిలిచి నడిచెను, నడుచుచు గంతులు వేయుచు దేవుని స్తుతించుచు వారితో కూడా దేవాలయములోనికి వెళ్ళెను. వాడు నడుచుచు దేవుని స్తుతించుట ప్రజలందరు చూచి శృంగారమను దేవాలయపు ద్వారమునొద్ద బిక్షము కొరకు కూర్చొండిన వాడు వీడే అని గుర్తెరిగి, వానికి జరిగిన దానిని చూచి విశ్మయముతో నిండి పరవశులైరి.

వాడు పేతురును యోహాను పట్టుకొని యుండగా, ప్రజలందరు విస్మయమొంది సొలొమోనువను మంటపములో ఉన్న వారి యొద్దకు గుంపుగా పరుగెత్తి వచ్చిరి. పేతురు వీనిని చూచి ప్రజలతో ఇట్లనేను - ఇశ్రాయేలీయులారా, మీరు వీని విషయమై యెందుకు ఆశ్చర్యపడుచున్నారు? మా సొంత శక్తి చేతనైనను భక్తి చేతనైనను నడవను వీనికి బలవిచ్చినట్టుగా మిరెందుకు మాతట్టు తేరిచూచుచున్నారు? అబ్రాహాము ఇస్సాకు యాకొబు అనువారి దేవుడు, అనగా మనపితరుల దేవుడు తన సేవకుడైన యేసును మహిమపరచియున్నాడు; మీరా యనను అప్పగించితిరి, పిలాతు ఆయనను విడుదల చేయుటకు నిశ్చయించినప్పుడు, మీరు అతని యెదుట ఆయనను నిరాకరించితిరి. మీరు పరిశుద్ధుడను నీతిమంతుడునైన వానిని నిరాకరించి, నరహంతకుడైన మనుష్యుని మీకు అనుగ్రహింపమని అడిగితిరి. మీరు జీవధిపతిని చంపితిరిగాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను అందుకు మేము సాక్షులము.

ఆయన నామమందలి విశ్వాసము మూలముగా ఆయన నామమే మీరు చూచి యెరిగియున్న వీనిని బలపరచెను, ఆయన వలన కలగిన విశ్వసమే మీ అందరియెదుట వీనికి ఈ పూర్ణస్వస్థత కలుగజెసెను. సహోదరులారా, మీరును మీ అధికారులను తెలియక చేసితితరని నాకు తెలియును. అయితే దేవుడు తన క్రీస్తు శ్రమపడునని సమస్త ప్రవక్తల నోట ముందుగా ప్రచారపరచిన విషయములను ఈలాగు నేరవెర్చెను. ప్రభువు నా ముఖము నుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును మీ కొరకు నియమించిన క్రీస్తు యేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సు నొంది తిరుగుడి.

అప్పుడు పేతురును మరియు యోహానును మత పెద్దలచేత ఆ రోజు బంధింపబడిరి. ''వాక్యము వినిన వారిలో అనేకులు నమ్మిరి. వారిలో పురుషుల సంఖ్య యించుమించు అయిదు వేలు ఆయెను''. విశ్వాసుల సంఖ్య హింస మరియు వేతిరేకత ఉన్నప్పటికిని పెరుగుతు ఉండినది.

''వారు పేతురును యోహానును మధ్యను నిలువబెట్టి - మీ ఏ బలముచేత ఏ నామమును బట్టి దీనిని చేసి తిరని అడుగగా పేతురు పరిశుద్ధాత్మతో నిండినవాడై యిట్లనెను - ప్రజల అధికారులారా, పెద్దలారా, ఆ దుర్బలునికి చేయబడిన ఉపకారముని గూర్చి వాడు దీనివలన స్వస్థత



పొందెనని నేడు మిమ్మును విమర్శించుచున్నాడు గనుక మీరందరును ఇశ్రాయేలు ప్రజలందరును తెలిసికొనవలసిన దేమనగా, మీరు సిలువవేసినట్టియు, మృతులతో నిండి దేవుడు లేపినట్టియు నజరేయుడైన యేసుక్రీస్తు నామమునే వాడు స్వస్థత పొంది మీ యెదుట నిలుచుచున్నాడు''.

''మరి ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ నామమునే మనము రక్షణ పొందవలెననుగాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనేను. వారు పేతురు యోహానుల ధైర్యమును చూచినప్పుడు వారు విద్యలేని పామరులని గ్రహించి ఆశ్చర్యపడి, వారు యేసుతో కూడా ఉండిన వారిని గుర్తెరిగిరి. స్వస్థత పొందిన ఆ మనుష్యుడు వారితో కూడా నిలిచియుండుట చూచి యేమియు ఎదురు చెప్పలేక పోయిరి''.

అధికారులు మరియు పాలకులు చివరకు విశ్వాసులను విడిచిపెట్టినారు, యేసుక్రీస్తు యొక్క నామములో ఇంకా ఎంత మాత్రము మాట్లడకూడదని ఆజ్ఞాపిస్తు, కాని పేతురు మరియు యోహానును ఇతర విశ్వాసుల యొద్దకు ఎచ్చి ప్రార్థన చేసిరి.

''ప్రభువా ఈ సమయమునందు వారి బెదిరింపులు చూచి రోగులను స్వస్థపరచుటకును, నా పరిశుద్ధ సేవకుడైన యేసు నామము ద్వారా సూచకక్రియలను మహత్కార్యములను చేయుటకును నా చెయ్యి చాచియుండగా, నీ దాసులు బహు ధైర్యముగా నా పక్షమున బొదించునట్లు అనుగ్రహించుము. వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్న చోట కంపించెను; అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యముని ధైర్యముగా బోధించిరి. విశ్వసించిన వారందరును ఏక హృదయమును ఏకాత్మయు గలవారై యుండిరి. ఎవడును తనకు కలిగిన వాటిలో ఏదియు తనదనిఅనుకొనలేదు, వారికి కలిగినదంతయు వారికి సమిష్టిగా వుండెను. ఇదియుగాక అపొస్తలులు బహు బలముగా ప్రభువైన యేసు పనమర్ధానమును గూర్చి సాక్షమిచ్చిరి. దైవ కృప అందరి యందు అధికముగా ఉండెను. భూములైనను ఇండ్లయినను కలిగిన వారందరు వాటిని అమ్మి, అమ్మిన వాటిని తెచ్చి అపొస్తలుల పాదముల యొద్ద పెట్టుచు వచ్చిరి. వారు ప్రతి వానికి వాని వాని అక్కర కొలది పంచిపెట్టిరి గనుక వారిలో ఎవనికిని కొదువలేకపొయెను''.

దేవునిని మరియు ఆయన మహాశక్తిని లోకమునకు యేసు ద్వారా బయలు పరచిన పరిశుద్ధాత్మయే ఇప్పుడు కూడా భూమి మీదా అదే పనులు యేసు పరలోకమునకు వెళ్ళిన తరువాత తన విశ్వాసుల జీవితముల ద్వారా జరిగించుచున్నాడు.

ఇలా వ్రాయబడియున్నది **''యేసుక్రీస్తు నిన్నా, నేడు, ఒకటె రీతిగా ఉన్నాడు''** మరియు **''మృతులలో నుండి యేసుని లేపిన ఆత్మమీలో నివసించిన యెడల చావు నీకులోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపజేయును''** అదే పరిశుద్ధ దేవుడు, నీలో ఇప్పుడు నివసిస్తున్నాడు, నేడు యేసు క్రీస్తు జీవితమును నీ ద్వారా చూపించాలని కోరుచున్నాడు.

క్రైస్తవత్వము యొక్క తొలి రోజులలో విశ్వాసుల ధైర్యము, ప్రేమ మరియు శక్తి పరిశుద్ధాత్మ ద్వారా ఇవ్వబడినది మరియు ఇది ఇప్పుడు కూడా నీకు ఈ రోజు అందుబాటులో ఉన్నది. తద్వారా మనము మన తరానికి దేవుని సాక్షులుగా మన కుటుంబముల మధ్య, మన స్నేహితులు మరియు మనకు రోజు తరసపడే వారికి సాక్షులుగా ఉండాలని కోరుతున్నాడు.

''నిజమైన సంతోషము దేవునితో భాగస్వాంయము'' మనము ఇతరులకు యేసుక్రీస్తు గురించి సువార్త ప్రకటించినప్పుడు పరిశుద్ధాత్మను మనద్వారా పని చేయటానికి మనము అనుమతించినప్పుడు మనము ఆయనతో బాగస్థులమౌతాము ఆయన మనతో భాగస్థుడౌతాడు. అప్పుడు ఆయన మనతో కలిసి పనిచేస్తాడు, మరియు సూచనలు ద్వారా తన వాక్యమును స్థిరపరుస్తాడు.

మనము మన జీవితకాలమంతయు ఆయన ఉద్దేశములు నెరవేర్చుటకు అనుమతిస్తె, నీవు చెప్పనశక్యము కాని ఆనందముతో నింపబడుతావు మరియు అది నీవు ఎప్పుడు ఊహించలేనంత నిజమైన సంతోషము నీకు కలుగజేస్తుంది. ఈ నిజమైన సంతోషముతో నీవు పరలోకమునకు యేసుతో కూడా వచ్చినప్పుడు ఆయన మహిమతో పాల్చుటానికి అనుమతించవు, మరియు నీవు ఆయనను ముఖముఖిగా చూస్తావు. అప్పుడు ఆయన నీతో ఈ విధంగా అంటాడు:

**''బళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైన వాటి మీద నియమించెదను. నీ యజమానుని సంతోషములో పాలు పొందుమని అతనితో చెప్పెను''.**



నీవు ఈ పుస్తకమును నీ హృదయములోని కాళి నింపడానికి చదువుతు వుండవచ్చు, కాని ఇప్పుడు నీ జీవితము నీవు కలిగిన దానికంటె ఇంకా ఎక్కువని, అది అంతయు యేసు వలన అని నీవు తెలుసుకోగలిగావు. ఈ అవకాశమును నీవు జారవిడుచుకొవద్దు మరియు సాతానుడు నిన్ను ఇంక ఎంత మాత్రము మోసపుచ్చనీయకుండా చూచుకో.

దేవుడు నిన్ను ఎందు కొరకు పట్టుకున్నడో దానినే నీవు పట్టుకో, దేవుడు నీకు చేసినదంతయను నీవు స్వతంత్రించుకో. నిత్య జీవము సంపూర్తిగా జీవించు. **''దేవుని యొద్దకు రండి, అప్పుడాయన మీ యొద్దకు వచ్చును''.**

ఉపొంగము చదివిన తరువాత, దేవుని వాక్యమును ఉచితముగా పొందుటకు మీకు అధికారము కలుగుతుంది. అది ఏమి చెబుతుందో వెళ్ళి అది చెయ్యండి. ఈ పుస్తకమును మళ్ళి మళ్ళి చదివి ఇతరులతో దీనిని పంచుకొండి. గుర్తుంచుకొండి. **''రోగులను స్వస్థపరచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్ట రోగులను శుద్ధులనుగా చెయ్యండి, దయ్యములను వెళ్ళగొట్టుడి. ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి''.**

దేవునికి మిమ్ములను మీరు ఆయనతో భాగస్వాంయము కలిగి సేవకొరకు ప్రతిష్టించుకొవడానికి మీకు సహాయపడుటకు ఇక్కడ ప్రార్థన ఇవ్వబడి యున్నది:

ప్రియమైన పరలోకపు తండ్రి,

నా స్థానములో మీ కుమారుడైన యేసుక్రీస్తుని చనిపావటానికి ఛ్చినందుకు తద్వారా నేను మీ యొద్దకు తిరిగి రావటానికి మరియు మీ బిడ్డ నగులాగున చేసినందుకు మీకు వందనములు. నా జీవితములో మీ ప్రేమ కొరకు మరియు మీరు దయచేసిన దాని అంతటి కొరకు నేను మీకు ఋణపడివుంటాను. నన్ను మీరు కాపాడిన విధానము మరియు నా అవసరతలు అన్ని సమృద్ధిగా తీర్చినందుకు మీకు వందనములు.

కాని ఇప్పుడు, ప్రభువా, నన్ను నా కొరకు మీరు రక్షించలేదని, కాని మీరు నాలో మీ పరిశుద్ధాత్మ ద్వారా జీవించి నాకు అనుగ్రహించినవి ఇతరులకు కూడా కలిగి వుండాలని మీ కొరక అయ్యివున్నది అని నేను అర్థము చేసుకోగలిగాను.

నాకు తెలుసు క్రీస్తు కొరకు రాయబారిగా ఉండుట యెంతో గొప్ప ఆదిఖ్యత అని, మరియు ఈ పిలుపును నేను బహు తగ్గింపుతో, ఈ బాధ్యతను నేను మీ శక్తి ద్వారానే నెరవేర్చుగలనని ఎరిగి నేడు స్వీకరిస్తున్నాను.

కాబట్టి, నన్ను మీరు పరిశుద్ధాత్మతో నింపి మీరు పిలిచిన పిలుపుకై నేను ఉండవలసిన రీతిలో ఉండునట్లును మీ దగ్గర నుండి కావలసిన దంతయు అనుగ్రహించమని అడుగుతన్నాను. పరిశుద్ధాత్మ దేవా నేను నా జీవితమును మీ కొరకు ఇప్పుడే తెరిచి వుంచి నా జీవితములోనికి వచ్చినన్ను నింపమని ఆహ్వానిస్తున్నను మరియు నా జీవితమును ఆదినపరచుకొనండి, మరియు నన్ను బలపరచండి దానిని బట్టి యేసుక్రీస్తు నామము నా జీవితము ద్వారా నేను ఆయనను ఇతరులకు ప్రకటించినప్పుడు మహిమపరచుబడును గాక.

అయ్యా మీరు చేస్తానని వాగ్దానము చేసిన ప్రకారము నన్ను పరిశుద్ధాత్మలో బాప్తిస్మము ఇచ్చినందుకు వందనములు. మీ వాక్యములో చెప్పిన ప్రకారము నేను పరిశుద్ధాత్మను విశ్వాసముతో స్వీకరిస్తున్నాను, మరియు నేను ఇతరులకు యేసుక్రీస్తు నామములో సేవ చేయుటకు నన్ను ఆయన బలపరచాడని నమ్ముతున్నాను. మరియు నేను ఇతరులకు యేసుక్రీస్తు సువార్తను చెప్పునప్పుడు మరియు రోగుల మీద చేతులు ఉంచినప్పుడు మరియు యేసు నామములో దెయ్యములను వెళ్ళగొట్టినప్పుడు మీరు నాతో కూడా మీ వాక్యములో చెప్పిన ప్రకారము సూచక్రియలు జరిగించి బలపరుస్తారని నమ్ముచున్నాను.

నేను ఆత్మలో నడచి మరియు సన్నిహితముగా ఉండుట వలన నా జీవితములో మరియు ద్వారా ఆత్మ ఫలములు ఇతరులకు బయలు పరచబడుతాయని నమ్ముచున్నాను. నన్ను నేను దేవునికి అప్పగించుకొనిన ప్రకారము ఇతరులను కూడా ఆయన సర్వాదికారము క్రిందికి అప్పగించుచున్నాను.

పరిశుద్ధాత్మ దేవా నా జీవితమును ఏ విధముగానైనను, ఎప్పుడైనను మరియు ఎక్కడైనను మీరు కొరినట్లు ఉపయోగించుకొనండి. దేవుడు నన్ను పిలచిన పిలుపు ప్రకారము ఉండుటకు నేను మీ వైపునకు తిరిగి వెంబడించుచుండగా మీ బహుమానాలు మరియు క్రీస్తు జీవితమునకు బయలుపరచండి.

యేసు నామములో, **ఆమేన్!**



# ఉపాంగము

ఈ ఉపాంగములో, వేరే కొన్ని విషయముల మీరు ఫలవంతమైన క్రైస్తవునిగా మరియు యేసుని సరిగా ప్రతిపాదించు ఒక రాయభారిగా ఉండుటకు మీకు సహాయపడుటకు ఇక్కడ సంబోధించబడినవి.

మేము సంబోధించబోవు మొదటి విషయము బాప్తిస్మము బైబిలు ప్రకారంగా, ప్రజలు బాప్తిస్మము పొందెటప్పుడు వారు నీటిలో కొంత సమయము వరకు మించబడుతారు తరువాత వారిని నీటిలో నుండి పైకి లేపుతారు. ఇది క్రీస్తు తన శిష్యులకు ఇచ్చిన ఆజ్ఞకు విదెయతచూపుట కొరకు జరిగించబడుతుంది.

యేసు వారితో చెప్పెను **''మరియు మీరు సర్వలోకముకు వెళ్ళి సర్వసృష్టి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధింపబడును''.**

**''యేసు వారి యొద్దకు వచ్చి – పరలోకమందును భూమిమీదను నాకు సర్వాదికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరువెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములో వారికి బాప్తిస్మము మిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగోనెను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్ననని వారితో చెప్పెను''.**

బాప్తిస్మము అను కార్యము యేసుక్రీస్తుని తమ స్వంత రక్షకునిగా మరియు ప్రభువుగా అంగీకరించుటకు అతడు లేక ఆమె బాహటంగా నిర్ధారించే నూతనమైన క్రైస్తవ మార్గము. ఈ బౌతిక బాహాటమైన క్రియ నూతనమైన విశ్వాసముతో ఆత్మీయంగా మరియు లోపల జరిగిన దానికి సూచనగా చేయుటయే.

ప్రజలు విశ్వసించిన తరువాత బాప్తిస్మము ఇవ్వటం అనేది సామాన్యమైన అలవాటుగా క్రింద ఇవ్వబడిన ఈ బాగములు బైబిలులో చెప్పబడినవి.

**''పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు**

**పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మికును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచినవారికందరికిని చెందుతుందని వారితో చెప్పెను. ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి – మీరు మూర్ఖులగు ఈ తరము వారికి వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను. కాబట్టి అతని వాక్యము అంగీకరించువారు బాప్తిస్మము పొందిరి, ఆ దినమందు ఇంచుమించు మూడు వేల మంది చేర్చబడిరి''.**

**''అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి, పురుషులను స్త్రీలును బాప్తిస్మము పొందిరి''.**

**''అందుకు ఫిలిప్పు నోరు తెరచి ఆ లేఖనమును అనుసరించి అతనికి యేసు గూర్చిన సువార్త ప్రకటించెను. వారు తోవలో వెళ్ళుచుండగా నీళ్లున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు. ఇదిగో నీళ్లు, నీకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమిటని అడిగి రథము నిలుపమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపంసకుడు ఇద్దరును నీళ్ళలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మము ఇచ్చెను''.**

**''అందుకు పేతురు – మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్లకు ఆటంకము చేయగలడా అని చెప్పి యేసుక్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను''.**

**''ఆ సమాజ మందిరపు అధికారియైన కిస్ప తన యింటి వారందరితో కూడా ప్రభువునందు విశ్వాసముంచెను. మరియు కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి''.**

విశ్వాసి యొక్క బాప్తిస్మము యేసుక్రీస్తు యొక్క మరణము, భూస్థాపన మరియు పునర్థానముతో గుర్తించుటయే.

**''క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందతమని మీరెరుగారా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి మేలాగులేపబడెనో, అలగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి''.**



కాబట్టి, నీవు దేవుని ఆజ్ఞకులోబడి బాప్తిస్మము పొందాలని కోరుచున్నాము. నీవు ఇతరులతో క్రీస్తుతో నీ నూతన జీవితము గూర్చి చెప్పుటకు ఇది అద్భుతమైన మార్గము. నిన్ను దేవుడు నీ సహ విశ్వాసి యొద్దకు ఎవరైతే నీకు బాప్తిస్మము ఇవ్వాలని ఇష్టపడుతున్నడో లేక నీకు ఈ పుస్తకము ఇచ్చిన అతని దగ్గరకు నిన్ను నడిపించాలని ప్రార్థన చెయ్యి.

నీవు యేసుక్రీస్తుని వెంబడించె ఇతర విశ్వాసులను ఒక క్రమ పద్ధతిలో సందర్శించుట చాలా ముఖ్యము. యేసుని మరియు ఆయన వాక్యమును ప్రేమించే ఇతర క్రైస్తవులతో నీవు సహవాసము కలిగి వుండటం వలన నీవు బలపడుతావు వారు బలపడుతారు. యేసులో దేవుడు నీకు జరిగించినవి ఇతరులకు ఒక గొప్ప పొత్సాహము అవుతుంది, మరియు ఇతరులకు దేవుడు ఎమి చేసాడో అది నీకు ఒక గొప్ప ప్రొత్సాహము మరియు ఆశీర్వాదము అవుతుంది.

అధ్యాయము ఏడులో మీరు చదివినట్లు నూతన విశ్వాసులు రొజు సహోవాసము, ప్రార్థన, కలిసి భోజనము చేయుటకు, వినుటకు, దేవుని వాక్యము నేర్చుకొనుటకు, దేవునికి స్తుతులు పాడుటకు, ఇతరుల బౌతిక మరియు ఆత్మీయమైన అవసరతలు తీర్చుకొనుటకు మరియు ఇతరులతో యేసుక్రీస్తు యొక్క సువార్తను పంచుకొనుట కొరకు కలుసుకొనెవారు.

**''ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనిచుంటిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చెర్చుచుండెను''.**

**''పేతురు చెరసాలలో ఉంచబడెను, సంఘమయితే అతని కొరకు అత్యాశక్తితో దేవునికి ప్రార్థన చేయుచుండెను''.**

విశ్వాసులు వివిధ సమయములతో వివిధ స్థలములలో కలిసేవారు. వారు ఎక్కడ కలుసుకొనేవారో ఆ స్థలము ముఖ్యము కాదు, గాని వారు అది సక్రమముగా జరిగించెవారు, ఎందుకంటే ఎవరైతే విశ్వాసములో బలముగా ఉన్నరో వారు బలహీనులకు సహాయపడు నిమిత్తము. దేవుని యొక్క వనరులతో ఉన్నవారు కావలసిన వారికి పంచుకొనులగున చేయుటకు కలిసేవారు.

ఈ రోజులలో విశ్వాసులు కలిసె స్థలమును సంఘము అంటున్నారు, కాని యేసుక్రీస్తులో ఉన్న విశ్వాసులే సంఘమని బైబిలు బోదిస్తుంది. సంఘము అనేది ప్రజలు, కట్టడోలేక కలుసుకునే గృహమో కాదు.

**''జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువైనందున హస్తకృతములైన ఆలయములలో నివసింపడు''.**

యేసు చెప్పెను **''ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామము ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్య ఉందునని చెప్పెను''.** యేసు నామములో మీరు ఆరాధించుటకు మరియు ఒకరి నొకరు కట్టుకొనుటకు మరియు యేసుతో నడిచె నడకను ఒకరినొకరు పొత్సహించడానికి కలసి వచ్చినప్పుడు దేవుని యొక్క ఆత్మ ప్రత్యేకమైన రీతిలో మీ మధ్యలో ఉంటాడు.

నీవు పరిశుద్ధాత్మ యొక్క ఆలయమై ఉన్నవని గుర్తుంచుకొనుట చాలా ముఖ్యము. దేవుడు నీలో మరియు నీతో ఆయన ఆత్మ ద్వారా నివసిస్తున్నాడు. ఆయన యెంతో వ్యక్తిగతమైన మరియు ప్రేమగలిగిన దేవుడు. నీవు ఒంటరిగా ఉన్నప్పుడు మరియు ఇతర విశ్వాసులతో ఉన్నప్పుడు దేవుని ఆత్మ యెడల సున్నతముగా ఉండు. నీ శరీరముతో దేవుని ఘనపరచు.

**''మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై ఉన్నదని మీరెరుగరా? మీరు మిసొత్తుకారు, విలువ పెట్టి కొనబడిన వారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి''.**

మీరు అధ్యాయము ఏడులో దేవుని యొక్క ఆది విశ్వాసుల ద్వారా ఆయనను ఇతరులకు పంచుకొనుటలో దేవుని యొక్క పరిశుద్ధాత్మ ఏ విధంగా పనిచేసిందో చదివారు. అది రోజు జరిగింది. వారు కలసి ఒకరినొకరి అవసరతలు తీర్చుటలో, ఒకరినొకరు పొత్సహించుకొవుటంలో దేవుని యొక్క సువార్తను ప్రకటించుటలో సహవాసము కలిగి వుండెను.

ఇప్పుడు నీ జీవితము ఇలాగే వుండాలి. యేసుని ఇతరులకు నీ మాటలు మరియు పనుల ద్వారా తెలియజేయుట. ఆయనతో జీవించుటకే కాదు, నీ జీవితము ద్వారా ఆయనను బయలు పరచుటకు నీవు దేవునిచే ఎన్నుకోబడిన పాత్రవు. నీలో నివసిస్తున్న యేసె రోజు నీవు కలిసి ఇతరులకు నిరీక్షణయై ఉన్నాడు. నీ ద్వారా ఆయన భూలోకమునకు తన ప్రణాళికను తెలియజేయాలని కోరుచున్నాడు మరియు నీవు ఆయనకు ప్రత్యేకమైన వాడవు.



దేవుని కొరకు జీవించుటకు నిన్ను నీవు పూర్తిగా అర్పించుకో. అది ఎప్పుడు సులువైనది కాదుగాని అది విలువైనది. నీవు ఇతర అనేక క్రైస్తవునిగా హింసించబడవచ్చుకాని దాని తరువాత నీ ద్వారా బయలుపరచబడే ఘనత నువ్వు ఎర్దుకొనే మరియు అనుభవించే బాధలను అణచి వేస్తుంది. నమోదు చేయబడిన ఒక దేవుని గొప్ప సేవకుడు పలికిన మాటలు చదవండి.

**''అంధకారములో నుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసు క్రీస్తునందు వెల్లడి పరచుటకు మీ హృదయములలో ప్రకాశించెను. గనుక మేము మీమ్మును గూర్చి ప్రకటించుకొనుట లేదుగాని, క్రీస్తు యేసును గూర్చి ఆయన ప్రభువనియు, మమునుగూర్చి, యేసు నిమిత్తము మేము మీ పరిచారకులమనియు ప్రకటించుచున్నాము.**

**అయినను ఆ బలాధిక్యము మామూలమైనదికాక దేవునిదై యుండునట్లువంటి ఘటములో ఈ ఐశ్వర్యము మాకు కలదు. ఏటుబోయినను శ్రమపడుచున్నను ఇరికింపబడినవారము కాము, అపాయములో ఉన్నను కేవలము ఉపాయము లేనివారముకాము; తరుమబడుచున్నను దిక్కులేనివారము కాము, పడదొయబడినను నశించువారము కాము. యేసు యొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచబడుటకై యేసు యొక్క మరణానుబయమును మా శరీరమందు ఎల్లప్పుడును వహించుకొని పొవుచున్నాము.**

**ఏలయనగా, యేసు యొక్క జీవము కూడా మీ మర్త్య శారీరమునందు ప్రత్యక్ష పరచబడినట్లు, సజీవులమైన మేము ఎల్లప్పుడు యేసు నిమిత్తము మరణమునకు అప్పగింపబడుచున్నాము. కావున మాలో మరణమును మీలో జీవమును కార్యసాధకమగుచున్నవి. కృప యెక్కువ మంది ద్వారా ప్రబలి దేవుని మహిమ నిమిత్తము కృతజ్ఞతాస్తుతులు విస్తరింపజేయులాగున సమస్తమైనవి మీ కొరకైయున్నవి. కాగా విశ్వసించితిని గనుక మాటలాడితిని అని వ్రాయబడిన ప్రకారము అట్టి విశ్వాసముతో కూడిన ఆత్మగలవారమై, ప్రభువైన యేసును లేపినవాడు యేసుతో మమ్మునుకూడా లేపి, మీతో కూడా తన యదుట నిలువబెట్టునని యెరిగి, మేమును విశ్వసించుచున్నాము గనుక మాటలాడుచున్నాము.**

**కావున మేము అధైర్యపడము, మా బాహ్య పురుషుడు కృశించుచున్నాను, అంతర్యపురుషుడు దినదినము నూతన**

**పరచబడుచున్నాడు. మేము దృశ్యమైనవాటిని చూడక అదృశ్యమైనవాటినే నిదానించిచుచున్నాము గనుక క్షణ మాత్రముండు మా చులకని శ్రమ మా కొరకు అంతకంతకు ఎక్కువగా నిత్యమైన మహిమ భారమును కలుగుజేయుచున్నది. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు, అదృశ్యమైనవి నిత్యములు''.**

మనము కష్టములు, బాధలు మరియు శోధనలు ఎదుకొన్నప్పుడు

**''విశ్వాసమునకు కర్తము దానిని కొనసాగించు వాడనైన యేసు వైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఒపికతో పరుగెత్తుదము''.**

**''నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరిక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయము లోనైనను కోదువలేని వారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి''.**

మన క్రైస్తవ అనుభవములో ఓర్పు చాలా ముఖ్యమైనది. ఈ అలవాటును మనము వృద్ధి పరచుకోవాలి. ఎందుకంటే ఓర్పు లేకపొతే మన విశ్వాసము శుద్ధి చేయబడిన దాని వలె ఉండదు మరియు కచ్చితముగా ఉండదు.

**''మనము మేలు చేయుట యందు విసుకయుందుము. మనము అలయక మేలు చేనితిమేని తగినకాలమందు పంట కోతుము''.**

**''కాబట్టి మీ ధైర్యమును విడిచి పెట్టకుడి, దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానము పొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది''.**

యేసుక్రీస్తుతో మన అనుదిన నడకలో అడుగు గీత **''వ్యర్థమైన మాటలు వలన ఎవడును మిమ్మును మోసపరచ నియ్యకుడి''.** పరిస్థితులు ఎంత కష్టమైన వాటిగా కనపడినను, నీవు దేవుని యొక్క వాక్యమును నమ్మటు మానవద్దు మరియు ప్రేమ గలిగిన జీవితము జీవించుట మానకూడదు. నీవు దేవుని యొక్క ఈ వాగ్దానములకు దూరముగా నెట్టబడకూడదు.



దేవుని వాక్యములో నీ విశ్వాసము కొన్నిసార్లు పనిచెయుటము లేదు అని నీకు అనిపించవచ్చు. కాని అదే ఓర్పు కలిగి వుండవలసిన సమయము విడిచి వెళ్ళుటకు కాదు. ఒక వేళ ఇతరులు నిన్ను అవమానపరచినప్పుడు నీవు వాళ్ళను ప్రేమించుట మానవద్దు. మరియు **''కీడువలన జయింపబడక, మేలు చేత కీడును జయించుము''.**

**''తుదకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయన యందు బలవంతులైయుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదురించుటకు శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగా కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పొరాడునది శరీరులతోకాదు, గాని ప్రదానులతోను, అధికారులతోను, ప్రస్తుత అందకార సంబంధులమగు లోక నాధులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహముతోను పొరాడుచున్నాము. అందుచేతను మీరు ఆపద్దినమందు వారిని ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చినవారై నిలువబడుటకును శక్తిమంతులగునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరంచుకొనుడి.**

**ఏలయనగా మీ నడుమునకు సత్యమును దట్టి కట్టుకొని నీతియను మైమరుపు తొడుగుకొని పాదములకు సమాధాన సూవార్తవలనైన సిద్ధమనస్సును జోడుతొడుగుకొని నిలువబడుడి. ఇవన్నియుగాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి, దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును. దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి. ఆత్మ వలన ప్రతి సమయమునందును ప్రతి విధమునైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలకువగా ఉండుడి .**

గుర్తుంచుకో:

**''నీవు ఇప్పుడు నశించిపొవుచున్న తప్పిపొయిన ఈ లోకమునకు క్రీస్తు యొక్క రాయభారివి. దేవుని సైన్యాములో నీవు ఇప్పుడు ఒక సైనికుడవు. విశ్వాస సంబంధమైన మంచి పొరాటము పొరాడుము దేవుడు నీకు ఉన్నయెడల నీకు వెతిరేకముగా ఎవరు నిలువగలరు. మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటె గొప్పవాడు అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. దేని నిమిత్తము క్రీస్తు యేసు చేత పట్టబడితివో దానిని పట్టుకొనవలెనని పరుగెత్తు**

**మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి.**

ఇచ్చువాడిగా వుండు. దేవుడు నీకు ఎమైతే ఇచ్చాడో, నికన్న తక్కువ బాగ్యవంతులతో పంచుకో. **''ఉచితముగా పొందితిరి, ఉచితముగా యియ్యుడి''. ''పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము''.** ఎవరైన అవసరతలో ఉన్నరని నీవు చూచినప్పుడు, వెనుకకు తగ్గవద్దు, యేసు నామములో వాళ్ళా అవసరత తీర్చు.

**''యేసు త్వరాగా వచ్చు చున్నాడు''.** ఆయన ఈ భూమిమీద ఉన్నప్పుడు, తన శిష్యులకు, ఇలాగున చెప్పెను **''నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును, మీకు స్థలము సిద్ధపరచినయెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్దనుండుటకు మిమ్మును తీసుకుని పొవుదును''.**

**''మీరు క్రీస్తుతో కూడా లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్న వాటిమీదనే గాని, భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకొనకుడి, ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడా దేవుని యందు దాచబడియున్నది. మనకు జీవమైయున్న క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీరును ఆయనతో కూడా మహిమయందు ప్రత్యక్షపరచబడుదురు''.**



# దేవుని వాక్యము



దేవుని వాక్యము, బైబిలు ఈ పూర్తి పుస్తకమునకు మూలము మరియు పునాదియైయున్నది. ఈ పుస్తకములో వ్రాయబడినదంతయు దేవుని వాక్యములో నమోదుచేయబడిన సత్యము మీద ఆధారపడియున్నది. బైబిలు దేవుని యొక్క లిఖించబడిన మరియు నమోదు చేయబడిన సత్యము, పట్టిక మరియు మానవాళికి తనను గురించి ప్రత్యక్షత.

ఈ పుస్తకములో ఆయన వాక్యము నుండి ఉపయోగింపబడిన అనేక భాగములు ఉన్నాయి. అవి ఈ పుస్తకమంతటిలో పెద్ద అక్షరములతో కనబడాతయి. మీరు చదివేటప్పుడు ఆ బైబిలు వాక్యములకు ప్రత్యేక స్రద్ధ చూపండి. ఇక్కడ క్రింద బైబిలు గురించి చెప్పె మాటలు ఉన్నాయి:

**''ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మోదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్చునుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడిన వారై దేవుని మూలముగా పలికిరి''.**

**''క్రీస్తు యేసు నందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యామునుండి నీ వెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢీయని తెలిసికొన్నవి యెవరి వలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని, వాటి యందు నిలకడగా ఉండుము''.**

దేవుని వాక్యమును వ్రాయుటకు మరియు పలుకుటకు దేవుడు ఎర్పర్చ్చాకున్న వ్యక్తులు, వారు పరిశుద్ధాత్మచే నింపబడినవారు మరియు ఆయన తన మాటలు వారికిలోనికి ఊదెను. బైబిలు దేవుని యొక్క వాక్కు. మనుష్యుల మాటలు కావు. తన వాక్యమును నమోదుచేయుటకు తన సాధనములుగా దేవుడు మానవులను ఉపయోగించుకున్నప్పటికిని అది ఎప్పటికిని మాయము కాదు. అది నిత్యము, దేవునిలాగా నిత్యము.

**''యెహోవా, నీ వాక్యము ఆకాశమందు నిత్యము నిలకడగానున్నది''.**

**''ఆకాశమును భూమియు గతించునుగాని నా మాటలు ఏ మాత్రము గతింపవు''.**

**''గడ్డి యెండి పోవును దాని పువ్వువాడిపోవును మన దేవుని వాక్యము నిత్యము నిలుచును''.**

**''దేవుని మాటలన్నియు పుటము పెట్టబడినవే ఆయనను ఆశ్రయించు వారికి ఆయన కేడెము''.**

**''ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగాల యొటువాటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగును విభజించునంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది''.**

**''ఏలయనగా ఓర్పువలనను, లేఖనముల వలని ఆదరణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడిన వన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి''.**

నీవు ఎప్పటికి చదవగలిగిన ముఖ్యమైన విషయము దేవుని యొక్క వాక్యమే. నీవు ఈ పుస్తకమును మళ్ళీ మళ్ళీ చదువుచున్నప్పుడు, నీవు వాక్యములోని సత్యములో నీ పునాదులు వేసుకుంటావు. ఆ సత్యములు ఈ



పుస్తకము అంతటంలో పెద్ద అక్షరములతో వ్రాయబడియున్నది, కాని మీరు ఉచితముగా కొత్త నిబంధన పొందాలని మేము కోరుచున్నాము. అది యేసు క్రీస్తు పుట్టుక నుండి మోదలు అవుతుంది అది దేవుని వాక్యములో ఒక భాగము.

ఈ పుస్తకము **''నిజమైన సంతోషము మీది కావచ్చు''** దేవుని మాటలు వున్నపిటికిన ఇది దేవుని యొక్క వాక్యము కాదు. మీరు ఈ ఉచితమైన నూతన నిబంధన గ్రంథము పొందాలని మేము ఏంతో బలముగా ప్రోత్సహిస్తున్నము. అది మేము మీకు ఉచితముగా పంపిస్తాము.

తరువాత పేజీలో ఈ ఉత్తరువు నమునా మీరు కనుగొనగలరు. అది మీరు పూర్తి చేసి మాకు పంపండి మేము మీకు ఉచితముగా క్రొత్త నిబంధన పంపిస్తాము, అది మిమ్మును ఇంకా యేసులో ఎక్కువగా బపరచుటకు సహాయపడుతుంది మరియు ఆయనను సన్నిహితముగా ఇంకా ఎక్కువ తెలిసికొగలుగుతారు.

మరియు ఆ ఉత్తరువు నమునాలో, ఈ పుస్తకము మరిన్ని సంఖ్యలో పొందుటకు స్థలమువుంది. అవి మీరు ఉచితముగా, కుటుంబములకు ఇవ్వటానికి, స్నేహితులకు మరియు మీరు కలిసే ప్రతివారికి ఇవ్వటానికి ఈ పుస్తకము మీకు సహాయపడివుంటె, అది ఇతరులకు కూడా సహాయపడుతుంది. ఇది ఇతరులకు యేసుని గురించి తెలియజేయటానికి మీకు సహాయపడే పని ముట్టు.

చివరి రెండు పేజీలో దేవుని యొక్క రక్షణ గురించి కుదించబడిన సందేశము వుంది. అది మీరు ఇతరులకు క్రీస్తుని గురించి పంచుకోవటానికి మీకు సహాయపడులాగున వుంచబడినది. మీ క్రైస్తవ జీవితములో అర్థవంతమైన సమయము ఎప్పుడంటే మీరు ఇతరులకు తమ సృష్టికర్తతో యేసుక్రీస్తు ద్వారా సంబంధము కలిగి వుండులాగున చేసినప్పుడే. మీరు పొందిన ఈ నిజమైన సంతోషము ఇతరులు కూడా పొందులాగున మీరు సహాయపడుతున్నప్పుడు దేవుడు మిమ్మును ఆశీర్వాదించును గాక.

# రక్షణ కొరకు దేవుని ప్రణాళిక



విశ్వము యొక్క సృష్టికర్త, దేవుడు, నీవు ఆయనతో సన్నిహిత సంబంధము కలిగి వుండుట ద్వారా సంపూర్తియైన నిజమైన సంతోషము కలిగి వుంటావాని నిన్ను సృష్టించాడు. అయినప్పటికిని, నీవు మరియు సమస్త మానవాళి, సొంత మార్గములలో వెళ్ళి, దేవునితో నమ్మకమును బంధాన్ని పగులగొట్టి సృష్టికర్తకు దూరంగా జీవించాలని కోరుకున్నారు.

దుష్టుడు, సాతానుడు, దేవుని యొక్క వ్యక్తిత్వము గురించి అబద్ధమాడి, మానవాళిని శోధించాడు, మరియు మానవునికి దేవుని యెడల అపనమ్మకము కలిగించాడు మరియు ఆయనకు వెతిరేకముగా పాపము చేయులాగున చేసెను. పాపము, అపనమ్మకము మరియు అవిధేయత మానవాళి నుండి ఆనందము, శాంతి మరియు దేవుడు ప్రతి వ్యక్తి కొరకు ఉద్దేశించిన నిజమైన ఆనందమును దొంగలించి వేశాయి.

పాపము వలన మానవుడికి మరియు దేవునికి మధ్య కలిగిన ఎడబాటు ప్రజలలో వట్టి తనము, అసంపూర్ణత మరియు దేవుడు మాత్రము నింపుగలిగిన కాళిని వదిలి పెట్టాయి. శతాబ్దముల నుండి ప్రజలు ఆకాళిని



ఈ లోకము ఇచ్చు ప్రతి దానితో, మంచి పనులు మరియు చెడ్డ పనులు, మతములో నింపాలని ప్రయత్నిస్తున్నారు కాని వారికి వట్టితనము, బయము, ఎకాకితనము, భారము మరియు వారు అయోమయములోనే మిగిలి పోయారు.

తన స్వంత పోలికలో సృష్టించుకున్న మానవాళిని దేవుడు ప్రేమించుట మానలేదు, కాని అందుకు బదులు ఆయన సమస్త మానవాళి తన యొద్దకు తిరిగి రావాలని మరియు వారికొరకు తన అసలైన ప్రణాళికలోనికి వారు రవాలని తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా ఒక మార్గము ఎర్పాటుచేసెను. **''దేవుడు లోకమును ఏంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడయనను లోకమునకు పంపలేదు''.**

**''యేసు – నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు''.**

**''ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకొసము పాపముగా చేసెను''.**

**''అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు, ఆత్మ విషయములో బ్రదికింపబడి, పాపముల విషయములలో ఒక్కసారె శ్రమపడెను''. ''నాకియ్యబడిన ఉపదేశమును మోదట మీకు అప్పగించితిని, అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను, సమాది చెయబడెను, లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను''.**

నీవు నీ పాపము నుండి క్షమింపబడలని, దేవునితో సరియైన సంబంధము కలిగి వుండలని, మన సృష్టికర్తతో మరియు నీవు నిజమైన సంతోషము అనుభవించాలని ఇప్పుడు మరియు ఎల్లప్పుడు యేసుక్రీస్తు ద్వారా పొందాలని ఆయన (యేసుక్రీస్తు) నీ కొరకు చనిపోయాడు.

**''గొఱ్ఱెలకు జీవమును కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకు నేను వచ్చి తినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నారు''.**

**''ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను,**

**దీనమనస్సు కలవాడను గనుక నా మీద మీకాడి ఎత్తికొనినా యొద్ద నేర్చుకొనుడి, అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును''.**

**''నాయందు విశ్వాసముంచు ప్రతివాడు చీకటిలో నిలిచియుండుకుండునట్లు నేను ఈ లోకమునకు వెలుగుగా వచ్చియున్నను''.**

**''ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన యేసుక్రీస్తునందు నిత్యజీవము''.**

**''తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను''.**

**''యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వాసించిన యెడల, నీవు రక్షింపబడుదువు''.**

**''ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును''.**

నీవు ఇప్పుడు ప్రభువు నామములో ప్రార్థన చేయవచ్చు మరియు యేసుక్రీస్తుని నీ స్వంత రక్షకునిగా ఈ ప్రార్థన ద్వారా అంగీకరించవచ్చు.

ప్రియమైన దేవా,

నా పాపముల కొరకు యేసు చనిపొయాడని మరియ మీరు ఆయనను మృతులలోనుండి లేపారని నమ్ముచున్నాను. మీ కుమారుని నా కొరకు ఇచ్చినందుకు మీకు వందనములు. ఇప్పుడే, నేను యేసుక్రీస్తు నామములో ప్రార్థనచేసి నా హృదయములోనికి ఆయనను నా స్వంత రక్షకునిగా మరియు ప్రభువుగా స్వీకరిస్తున్నాను.

దేవా, నా పాపములనుండి నన్ను రక్షించి మరియు నాకు మీతో సరియైన సంబందాన్ని మీరునాకు తిరిగి ఇచ్చినందుకు మీకు వందనములు. ప్రతిరోజు నేను మిమ్ము ను ఇంక ఎక్కువగా తెలిసికొనుటకు మరియు ప్రతి రీతిలో మీకు ఇష్టమైన జీవితము జీవించడానికి సహాయము చేయండి. నా జీవితపు ప్రతి కోణములో నేను మిమ్మును నమ్మి విదేయత చూపించాలని కోరుతున్నాను. నేను మిమ్మును ప్రేమిస్తున్నాను.

యేసు నామములో, ఆమేన్!



## ఉత్తరువు నమునా

దయచేసి నాకు ఒక ఉచిత క్రొత్త నిబంధన పంపండి మరియు ఈ పుస్తకము **(నిజమైన సంతోషము మీది కావచ్చు)** .................. ఉచిత కాపీలు పంపించండి. ( మీకు ఎన్ని కాపీలు కావలో అన్ని కోరండి. మేము అవి పంపించడానికి శాయశక్తులా చేస్తాము).

పేరు : ______________________

చిరునామా : ______________________

పట్టనము : ______________________

రాష్ట్రము : ______________________

పిన్‌కోడ్ : ______________________

దేశము : ______________________

వయస్సు : ______________________

ఈ చుక్కల గీత ప్రకారము కత్తిరించి ఈ ఉత్తరువు నామునా ఈ చిరునామాకు పంపించండి.

**SOUTH ASIA CO-ORDINATOR**
DenSu Ministries
P.O. Box No. : 969, Perambur Barracks,
Chennai - 600 012.
E-Mail : southasia@densu.com
http://www.densu.com

ఈ ఉత్తరువు నమునా యొక్క వేరే ప్రక్క ఈ పుస్తకమును ఎలాగు పొందరో మరియు ఈ పుస్తకము మీకు ఎ విధంగా సహయపడిందో వ్రాయండి. మరియు క్రీస్తు గురించి ఇతరులకు తెలుసుకొనుటకు మీరు ఈ ఉచిత పుస్తకములను ఏ విధంగా మరియు ఎవరికి పంచాలని ఆశపడుతున్నరో మీరు వ్రాయండి.